నవతెలంగాణ

వరంగల్, హనుమకొండ, జనగామ
మహబూబాబాద్, ములుగు, భూపాలపల్లి

శుక్రవారం 04 ఆగస్టు 2023 | 1

నాసిరకం పనులు భారీగా బిల్లులు..

దోచుకుంటున్న కాంట్రాక్టర్లు
కాసుల కక్కుర్తిలో అధికారులు
గడువు ముగిసిన మొదలుగాని పనులు

నవతెలంగాణ-ఆత్మకూర్

అభివద్ధి పేరుతో కోట్లాది రూపాయలతో నానరకం పనులు చేస్తూ భారీగా బిల్లులు స్వాహా చేస్తున్నారని ఆరోపణలు వినివస్తున్నాయి.అందుకు నిదర్శమే ఆత్మకూరు మండలంలోని నాగయ్యపల్లి గ్రామం నుంచి మనుగొండ వరకు 2016లో రూ. కోటి 47లక్షల 50 వేలతో మంజూ రయ్యాయి. కేపిఆర్(కొత్త ప్రభాకర్ రెడ్డి) కాంట్రాక్ట పనులను దక్కించుకోగా ఉప కాంట్రాక్టర్ గా గతంలో అధికార పార్టీ నుండి సంగెం మండలం జడ్పిటిసి గా చేసిన గుగులోతు వీరమ్మ దగ్గరుండి మరి నాసిరకం పనులు చేసి భారీగా బిల్లులు తీసుకున్నారని ఇరు గ్రామాల ప్రజలు మండిపడు తున్నారు. పనులు చేసిన కొద్ది రోజులకే వర్షంకు రోడ్డు 800 మీటర్ల మేర కోట్టుకపోయింది.రోడ్డు పక్కన సైడ్ కల్వర్టులు బావిలో కూలిపోతున్నాయి.మరుసటి సంవత్సరమే అధికా రం ఉపయోగించుకొని మరమ్మతులకు నిధులు మంజూరు చేయించుకొని పనులు చేశారు.అయిన వర్షకాలంలో కురిసిన వర్షాలకు రోడ్డు కోట్టుపోవడంతో ప్రజలు రోడ్డు పై నడువలేక నరకయాత పడుతున్నారు.మనుగొండ, నాగయ్య పల్లి గ్రామాల ప్రజలు పలు మార్లు అధికారులకు ఫిర్యాదు చేయడంతో కొత్తగా మళ్లీ టెండరు పిలిచినారు. 2022



జూన్ లో చల్లా ఇన్రా ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీ రూ.50 లక్షలకు టెండరు దక్కించుకున్నారు. 2023 మళ్లీ జూన్ దాటి రెండు నెలలు గడిచిన కూడా నేటి వరకు పనులు చేయకుండా కాలయాపన చేయడంతో నాగయ్యపల్లి, మనుగొండ గ్రామాల ప్రజలు కొట్టుకపోయిన రోడ్డు దాటేందుకు సర్కస్ ఫీటు చేస్తున్నారు. సంవత్సరం దాటిన కూడా ఎందుకు పనులు పూర్తి చేయలేదని ప్రజలు ప్రశ్ని స్తున్నారు. అడిగే వారు లేరని తన ఇష్టరాజ్యంగా మళ్లీ వర్షా కాలంలో నాసిరకం పనులు చేసి భారీగా బిల్లులు స్వాహా చేసేందుకు ప్రయత్నం చేస్తున్నారని రెండు గ్రామాల ప్రజలు అంటున్నారు. పంచాయితీ రాజ్ ఇంజనీరింగ్ అధికారుల నిర్లక్ష్యం మూలంగా నేటి వరకు పనులు ప్రారంభం కాలేదు. ఈ రహదారి పై నిత్యం వందలాది వాహనాలు,రైతులు న ర్సంపేట, గీసుగొండ, సంగెం నుండి ఏనుమాముల మార్కెట్‌కు వెళ్లే ప్రధాన రహదారి కావడంతో నిత్యం పంట



లను మార్కెట్‌కు తరలిస్తుంటారు.అద్వానంగా ఉన్న రోడ్డు పై వాహనాలు నడువక రైతులు అవస్థలు పడుతున్నారు.పంచాయితీ రాజ్ ఇంజనీరింగ్ అధికారుల నిర్లక్ష్యం మూలంగా నేటి వరకు పనులు ప్రారంభం కాలేదు ఈ రహదారి పై నిత్యం వందలాది వాహనాలు, రైతులు ఏను మాముల మార్కెట్ కు వెళ్లే ప్రధాన రహదారి కావడంతో నిత్యం కూరగాయలు మార్కెట్ కు తరలిస్తుంటారు. అద్వానంగా ఉన్న రోడ్డు పై వాహనాలు నడుపుతు రైతులు అవస్థలు పడు తున్నారు. దీంతో నిత్యం ఇతర ప్రాంతాలకు పోయే ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు.

బ్రిడ్జి నిర్మాణం సరిగా చేపట్టలేదు



: మాజీ సర్పంచ్ గుందాల రమ వీరన్న

రోడ్డు వేసిన సమయంలో మేము సర్పంచ్ గా ఉన్నాం. కాలువ దగ్గర రోడ్డు ఎత్తుగా పోసి..ఎక్కువ మొత్తంలో మోరీలు వెడల్పుగా వేయమని చెప్పినా కూడా అధికారులు,కాంట్రాక్టర్ పట్టించుకోలేదు.అందుకే రోడ్డు వేసిన కొద్దిపాటి కాలానికే చిన్నపాటి వరదకే రోడ్డు 800 మీటర్ల మేర రోడ్డు సగభాగం కొట్టుకపోవడం జరిగింది.ప్రయాణికులకు ఇబ్బంది అవుతుందని అధికారులకు ఎన్నిసార్లు చెప్పినా వినిపించుకోవడం లేదు. జిల్లా అధికారులు వెంటనే స్పందించి మరమ్మత్తులు చేసి రైతులకు, ప్రయాణికులకు ఇబ్బంది కలగకుండా చూడాలని వేడుకుంటున్నాం.

మోరీలు వేయనీయడం లేదు

: పిఆర్ డీఈ లింగారెడ్డి

వర్షాల వలన రోడ్డు రెండు సంవత్సరాల క్రితం కొట్టుకుపోవడం జరిగింది.గత సంవత్సరం జూన్ లోనే చల్లా ఇన్రా ప్రైవేట్ కంపెనీ టెండర్ దక్కించుకున్నారు.మోరీలు వేస్తుంటే పొలాల దగ్గర రైతులు ఒప్పుకోవడం లేదు. వర్షాలు,వరదలు తగ్గగానే రైతులతో మాట్లాడి మోరీలు వేసి రోడ్డు మరమ్మతులు చేపడుతాం.



లాటరీ ద్వారా వైన్ షాపుల

రిజర్వేషన్ కేటాయింపు ఖరారు

జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా

నవతెలంగాణ-భూపాలపల్లి

జిల్లాలో వైన్ షాపు రిజర్వేషన్లను లాటరీ పద్ధతి ద్వారా కేటాయింపు ఖరారు చేసామని జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా తెలిపారు. ప్రభుత్వం జారీ చేసిన ఉత్తర్వుల మేరకు వైన్ షాపుల రిజర్వేషన్ ఖరారు చేసే ప్రక్రియను గురువారం కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించారు. జయశంకర్ భూపాలపల్లి, ములుగు జిల్లాలో ఉన్న 60 ఏ4 వైన్ షాపుల్లో ప్రభుత్వం జారీ చేసిన ఉత్తర్వులు, కమిషనర్ అబ్కారీ శాఖ ఆదేశాల మేరకు గౌడ కులస్థులకు 9 షాపులు, ఎస్సీలకు 7 షాపులు రిజర్వ్ చేసి సదరు షాపులను లాటరీ ద్వారా ములుగు జిల్లాలో ఎస్టీలకు 11 షాపులు కేటాయిస్తున్నామని కలెక్టర్ తెలిపారు. పారదర్శకంగా రిజర్వ్ వైన్ షాపులు కేటాయించే విధంగా మొత్తం ప్రక్రియను వీడియోగ్రాఫీ చేయడం జరిగిందని కలెక్టర్ తెలిపారు. ములుగు జిల్లా ఏజెన్సీ ప్రాంతం కావున ఎస్టీలకు 11షాపులు(50నుండి60), గౌడ కులస్థులకు 9 షాపులు(11,13,14,16,18,21,26,37,49,), ఎస్సీలకు 7షాపులు (19,23,29,32,35,46,47) లాటరీ ద్వారా పారదర్శకంగా కేటాయించామని తెలిపారు. జిల్లాలో మిగిలిన 33 షాపులకు అన్ని వర్గాల వారు దరఖాస్తు చేసుకోవచ్చుని తెలిపారు. 2023 డిసెంబర్ 1 నుంచి 30 నవంబర్ 2025 వరకు ప్రస్తుతం కేటాయించే షాపుల లైసెన్స్ ఉంటుందని తెలిపారు. ప్రతి షాపుకు రూ.2 లక్షల నాన్ రిఫండబుల్ దరఖాస్తు రుసుంతో దరఖాస్తు చేసుకోవాల్సి ఉంటుందని తెలిపారు. వైన్ షాపు కేటాయింపు ప్రక్రియ నోటిఫికేషన్ విడుదల, దరఖాస్తుల స్వీకరణ మొదలైన అంశాల షెడ్యూల్ ను అబ్కారీశాఖ కమిషనర్/సంచాలకులు ప్రకటిస్తారని తెలిపారు. జిల్లా అబ్కారీ శాఖ సూపరిండెంట్ శ్రీనివాస్, బీసీ సంక్షేమ అధికారి శైలజ, ఎస్సీ సంక్షేమ శాఖ అధికారి సునీత సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.



63 మద్యం దుకాణాల కేటాయింపు

వరంగల్ జిల్లా కలెక్టర్ పీ ప్రావీణ్య

నవతెలంగాణ-వరంగల్

మద్యం దుకాణాల కేటాయించడం జరిగిందని వరంగల్ జిల్లా కలెక్టర్ పీ ప్రావీణ్య అన్నారు. జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో గురువారం తెలంగాణ రాష్ట్ర ఎక్సైజ్ శాఖ కమిషనర్ ఆదే శాల మేరకు జిల్లాలో మద్యం షాపుల నిర్వహ ణకు రిజర్వేషన్ల కేటాయింపు లో బాగంగా ఏ 4 మద్యం దుకాణాల కేటాయింపులో ఎస్సీ, ఎస్టీ,గౌడ కులస్తులకు జిల్లా కలెక్టర్ ప్రావీణ్య 22 మద్యం దుకాణాలకు డ్రా తీశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో మద్యం పాలసీ 2023-2025కు సంబంధించి ఏ4 మద్యం దుకాణాల కేటాయింపులో భాగంగా, కమిటీ సభ్యుల సమక్షంలో డ్రా తియ్యడం జరిగిందని అన్నారు.ఈ డ్రాలో మద్యం దుకాణాలు గౌడ్/ ఎస్సీ/ఎస్టీ వారికీ కేటాయించడం జరిగినదని అన్నారు .మొత్తం (22) మద్యం దుకాణాలు గౌడ్/ ఎస్సీ/ఎస్టీ వారికీ కేటాయించగా, మిగిలిన (41) మద్యం దుకాణాలు జనరల్ విభాగంలో అందరికి కేటా యించినట్టు తెలిపారు. జిల్లా కమిటీ సభ్యులు డీపీఈఓ లక్ష్మ నాయక్, డీటీడీఓ ప్రేమకల, డీబీసీడబ్ల్యు ఓ పుష్పలత రెడ్డి, డీఎస్ సీడీఓ భాగ్యలక్ష్మి, వరంగల్ జిల్లా డిప్యూటీ కమిషనర్ జీ అంజన్‌రావు, తదితరులు పాల్గొన్నారు.



ప్రజలకు న్యాయం చేకూరేలా పని చేయండి

జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పీ పుల్ల కరుణాకర్

నవతెలంగాణ-భూపాలపల్లి

ప్రజలకు న్యాయం జరిగేలా పోలీసుల పనివిధానం ఉండాలని జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పీ పుల్లా కరుణాకర్ అన్నారు. గురువారం జిల్లా పోలీసు కార్యాలయంలో డీఎస్పీలు, సీఐ, ఎస్సైలతో ఎస్పీ సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఎస్పీ కరుణాకర్ మాట్లాడుతూ.... పోలిస్ స్టేషన్ కు వచ్చే బాధితులకు అండగా నిలవాలని, ప్రజలను ఇబ్బందులకు గురిచేసే వ్యక్తుల పై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకోవాలని అన్నారు. అసాంఘిక కార్యకలాపాలపై ఉక్కుపాదం మోపాలన్నారు. గంజాయి రవాణా, వినియోగంపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయడంతో పాటు, రౌడీ షీటర్ల పై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి వారి కదలికలపై ఎప్పటికప్పుడు నిఘా ఉంచాలని ఆదేశించారు. పోలీసు అధికారులు విధుల పట్ల నిబద్ధతతో నిష్పక్షపాతంగా వ్యవహరిస్తూ, నేరస్తులకు శిక్ష పడే విధంగా సమర్థవంతంగా పనిచేయాలన్నారు. ఈ కార్యక్రమంలో భూపాలపల్లి అదనపు ఎస్పీ రామోజు రమేష్, భూపాలపల్లి డిఎస్పి ఏ. రాములు, కాటారం డిఎస్పి జి రామ్మోహన్ రెడ్డి, వర్టికల్ డిఎస్పి నారాయణ నాయక్, జిల్లా పరిధిలోని సిఐలు, ఎస్సైలు పాల్గొన్నారు.

పస్రా నూతన ఎస్ఐగా ఎస్‌కే మస్తాన్

నవతెలంగాణ-గోవిందరావుపేట



పసర పోలీస్ స్టేషన్ నూతన ఎస్ఐగా ఎస్‌కె మస్తాన్ గురువారం బాధ్యతలు స్వీకరించారు. గతంలో ఈ పోలీస్ స్టేషన్‌లో ఎస్ఐగా విధులు నిర్వర్తించిన సిహెచ్ కరుణాకర్‌రావు పదోన్నతిపై సీఐగా బదిలీపై వెళ్లడంతో మస్తాన్ కొత్త ఎస్ఐగా బదిలీపై ఇక్కడకు వచ్చారు. ఈ సందర్భంగా ఎస్ఐ ఎస్‌కె మస్తాన్ మాట్లాడుతూ ఉన్నతాధికారులు, స్థానికుల సహకారంతో శాంతి భద్రతల పరిరక్షణకై ప్రాధాన్యత ఇస్తానని అన్నారు. ఫ్రెండ్లీ పోలీసుగా ఒకరికొకరు పరస్పర సహకారంతో ముందుకు సాగుదాం అని అన్నారు. అనంతరం ఎస్ఐ మస్తాన్‌కు స్వాగత శుభాకాంక్షలు తెలుపుతూ పదోన్నతి పై వెళుతున్న సీఐ సిహెచ్ కరుణాకర్‌రావుకు పోలీసులు వీడ్కోలు శుభాకాంక్షలు తెలిపారు.

వరద బాధితులకు రూ.లక్ష సాయం అందించాలి

జిల్లా యంత్రాంగం తప్పిదం వల్లే
భారీగా ఆస్తి, ప్రాణ నష్టం
కాంగ్రెస్ నియోజకవర్గ
ఇన్‌చార్జి గండ్ర సత్యనారాయణరావు

నవతెలంగాణ-భూపాలపల్లి

భూపాలపల్లి నియోజకవర్గంలో ఇటీవల కురిసిన భారీ వర్షాలతో మోరంచపల్లి, వెంకటేశ్వర్ల పల్లి, కుందనపల్లి, సుబ్బక్కపల్లి, పెద్దంపల్లి, కురుమపల్లి, వెంచరామి, అంకుశాపూర్, చైన్ పాక, రామకష్టాపూర్(వి) తదితర గ్రామాల్లో సర్వం కోల్పోయిన కుటుంబాలకు రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే రూ.లక్ష సాయమందించాలని, పొలాలు కోతకు గురై భారీగా ఇసుకమేటలు వేసి నష్టం వాటిల్లిందని, బాధిత రైతు కుటుంబాలకు రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే సాయం అందించాలని టీపీసీసీ సభ్యులు, కాంగ్రెస్ పార్టీ భూపాలపల్లి నియోజకవర్గ ఇన్‌చార్జి గండ్ర సత్య



నారాయణరావు డిమాండ్ చేశారు. గురువారం జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో గండ్ర సత్యనారాయణరావు మాట్లాడారు. ఇటీవల కురిసిన భారీ వర్షాలతో భూపాలపల్లి నియోజకవర్గంలో పెద్ద ఎత్తున ఆస్తి నష్టం వాటిల్లిందని, నష్టాన్ని అంచనా వేసి సాయం, పరిహారం అందించాలని డిమాండ్ చేశారు. వరదలతో ఇళ్లు కోల్పోయిన బాధితులకు ఇల్లు నిర్మించి ఇవ్వాలని డిమాండ్ చేశారు. జిల్లాలో వర్షాపాతం ఎక్కువగా ఉందని వాతావరణ శాఖ వెల్లడించినప్పటికీ అధికార యంత్రాంగం అప్రమత్తం కాలేదన్నారు. స్థానిక ఎమ్మెల్యే, జిల్లా కలెక్టర్ తప్పిదం వల్లే నియోజకవర్గంలో భారీగా ఆస్తి, ప్రాణ నష్టం జరిగిందని ఆరోపించారు. జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా అధికార పార్టీకి తొత్తుగా వ్యవహరిస్తున్నాడని ఆరోపించారు. నియోజకవర్గంలో మొత్తం 3150 మీటర్ల వరకు రోడ్లు దెబ్బతిన్నాయని, దెబ్బతిన్న రోడ్లను యుద్ధ ప్రాతిపదికన మరమ్మతులు చేయాలని డిమాండ్ చేశారు. వరదలతో నష్టపోయిన ఆయా గ్రామాల కుటుంబాలను ఆదుకోవడంలో రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని అన్నారు. వరదలతో సర్వం కోల్పోయిన మోరంచపల్లి బాధితులకు రూ.10 వేలు ఇవ్వడం ఏంటని ప్రశ్నించారు. ఈ సమావేశంలో టీపీసీసీ సభ్యుడు చల్లూరి మధు, కాంగ్రెస్ నాయకులు బుర్ర కొమురయ్య, అంబాల శ్రీనివాస్, బట్టు కర్ణాకర్, దాట్ల శ్రీనివాస్ పిప్పల రాజేందర్, రంజిత్ ,రజనీకాంత్, ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

లక్నవరం చెరువు ప్రధాన కాలువల గండ్లు పూడ్చాలి

రైతు సంఘం రాష్ట్ర కమిటీ సభ్యుడు తుమ్మల వెంకటరెడ్డి

నవతెలంగాణ-గోవిందరావుపేట

ఇటీవల కురిసిన భారీ వర్షాలకు లక్నవరం చెరువు ప్రధాన కాలువలకు అనేక గండ్లు పడ్డాయని, వెంటనే గండ్లను పూడ్చి సాగునీరు అందించాలని తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర కమిటీ సభ్యుడు తుమ్మల వెంకటరెడ్డి డిమాండ్ చేశారు. గురువారం మండలంలోని శ్రీరాంపతి కోట కాలువ రంగాపూర్ కవిట్ల కాలువల గండ్లను సంఘం బందంతో కలిసి ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా వెంకటరెడ్డి మాట్లాడుతూ ఇటీవల కురిసిన భారీ వర్షాలకు ప్రధాన కాలువలకు శ్రీ రామ్ పతి కాలువ చెప్పుల ఓర్రె వద్ద, నరసింహుల కాలువ బల్సుమాటు దగ్గర, గోపయ్య మత్తడి వద్ద పెద్ద ఎత్తున 30గండ్లు దాకా పడ్డాయని అన్నారు. లక్నవరం చెరువు కాకతీయులు నిర్మాణిస్తే పాలకులు రైతులకు కనీసం సాగునీరు అందించడం లేదని మండిపడ్డారు. రైతాంగం నార్లు పోసుకొని నెల రోజులు పూర్తయ్యాయని, మండలంలో కొన్ని నాట్లు పూర్తయ్యాయని వర్షాలు పోవడంతో మిగిలిన నాట్లు ఆగిపోయాయని అన్నారు. భారీ వర్షాలతో కాల్వ గండ్లుపడి నీరు రాక లక్నవరం చెరువు నిండా నీళ్లు ఉండి నాటు వేయలేని దుస్థితి ఏర్పడిందని



అన్నారు. ఈ విషయమై ఐబీ అధికారులు, నీటిపారుదల శాఖ డిఈ శ్రీనివాస్‌ను అడిగితే దాటవేస్తున్నారని అన్నారు. వెంటనే కాలువ పడిన గండ్లను పూడ్చి సాగునీరు అందివ్వాలని డిమాండ్ చేశారు. లేదంటే భవిష్యత్తులో పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో గుండు రామస్వామి రామచంద్రారెడ్డి తెలంగాణ రైతు సంఘం అధ్యక్ష కార్యదర్శులు పొదిలి చిట్టిబాబు, అంబాల పోషలు, రైతులు బొబ్బ సత్తిరెడ్డి, ఏనుగ శేఖర్‌రెడ్డి, పోతరాజు కష్ణ, నిడుమోలు పాండు, తదితరులు పాల్గొన్నారు.

గిరిజన పక్షపాతి 'సున్నం రాజయ్య' : సీపీఐ(ఎం)

నవతెలంగాణ-వెంకటాపురం

పేదల సమస్యల పరిష్కారానికి నిరంతరం పోరాడిన వ్యక్తి మాజీ ఎమ్మెల్యే సున్నం రాజయ్య అని సీపీఐ(ఎం) మండల కార్యదర్శి కుమ్మరి శ్రీను గుర్తుచేశారు. సున్నం రాజయ్య 3వ వర్ధంతి సభ మండల కేంద్రంలోని సీపీఐ(ఎం) కార్యాలయంలో చిట్టెం ఆదినారాయణ అధ్యక్షతన జరిగింది. సున్నం రాజయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. అనంతరం మండల కార్యదర్శి కుమ్మరి శ్రీను మాట్లాడుతూ భద్రాచలం నియోజకవర్గంలో



మూడు పర్యాయాలు ఎమ్మెల్యేగా సున్నం రాజయ్య గెలిచారన్నారు. పేదలు,గిరిజనుల సమస్యలపై అలుపెరగని పోరాడిన వ్యక్తి సున్నం అని గుర్తుచేశారు. భద్రాచలం నియోజకవర్గంలో సీపీఐ(ఎం) ఎదుగుదలకు కషి చేసిన వ్యక్తి అన్నారు. పేదల పక్షాన పోరాటాలు చేయడమే ఆయనకు కార్యకర్తలు ఇచ్చే ఘనమైన నివాళి అని గుర్తుచేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కమిటీ సభ్యులు గ్యానం.వాసు, గుండమల్ల. ప్రసాదు, కట్ల నరసింహాచారి, కంతం సత్యం, జొన్నల నాగేశ్వరావు, కోకిల మాణిక్యం, సంజీవ, పోశాలు, బోటా విజయకుమార్, హర్షవర్ధన్ సాధనపల్లి దేవమని, నర్సమ్మ తదితరులు పాల్గొన్నారు.

సుడిగుండంలో కొండాయి గ్రామం

పునరావాసాలకే
పరిమితమైన బాధితులు
సురక్షిత ప్రాంతాల్లో
ఇండ్లునిర్మించాలి
వరదబాధితుల వేడుకోలు



నవతెలంగాణ-ఏటూరునాగారం ఐటీడీఏ

ములుగు జిల్లా ఏటూరునాగారం మండలంలోని అడవి ప్రాంతమైన కొండాయి గ్రామం ప్రజల పరిస్థితి సుడిగుండంగా మారింది. ఏ సమయంలో ఏం జరుగుతుందో తెలియని పరిస్థితి. ఇకనుండి ప్రతి వర్షాకాలంలో వచ్చిన వరదలకు కొండాయ్, మల్యాల గ్రామాలకు మళ్లీ ప్రాణపాయం తప్పదని గ్రామస్తులు రోదన పెడుతున్నారు. ఆగస్టు 27న వరదలు ఉప్పొంగి కొండాయి, మల్యాల గ్రామాలను ముంచెత్తాయి. కొండయి గ్రామంలో 162 ఇండ్లు, మల్యాలలో 42 ఇండ్లు, దొడ్లలో 19 ఇండ్లను వరదలు చుట్టుముట్టి భీభత్సన్ని సష్టించాయి. చాలా మంది గిరిజనుల పెంకుటిల్లు, గుడిసెలు కూలిపోయి వారి ఇంట్లో ఉన్న నిత్యవసర సరుకులు, ధాన్యం వంట సామాగ్రి పూర్తిగా పట్టుకుపోయాయి. దాంతో నిరాశ్రయులగా మారిన బాధితులను అధికారులు ఏటూరునాగారం మండల కేంద్రంలోని పునరవా సాలకు తరలించారు. వారిని పలకరించగా వారి బాధలు అరణ్య రోదన తలపిస్తున్నాయి.

ఇళ్ల స్థలాలు కల్పించాలి

: బచ్చల ఉపేందర్ (కొండాయి)

దాతలు వచ్చి తాత్కాలిక సహాయాలు చేస్తున్నారు. ప్రభుత్వం నుండి కూడా ఎలాంటి స్పందన లేదు. అరచేతుల్లో స్వర్గాన్ని చూపిస్తున్నారు. మరో రెండు నెలల పాటు వర్షాకాలం ఉంది మళ్లీ వరదలు వచ్చి మా గ్రామాన్ని చుట్టూ ముడితే మా పరిస్థితి ఏమిటి? రెండు నెలలపాటు పునరావాసాలలో ఉండాలంటే ఎలా ఉంటుంది. పోలాలు పండించుకుంటేనే సంవత్సర గానం ఉంటుంది. ఎల్లకాలం అధికారులు మాకు తిండి పెడతారా ,ఇలాంటి తాత్కాలిక ఏర్పాట్ల తో గిరిజనులకు ఎలాంటి లాభం ఉండదు. అధికారులు ముంపు ప్రాంతంలో ఉన్న కొండాయ్ గ్రామ ప్రజలందరికీ సురక్షిత ప్రాంతంలో ఇళ్ల స్థలాలు ఏర్పాటు చేసి ఇల్లు నిర్మించి ఇవ్వాలి.

మల్యాలకు తరలించాం



: మల్లెల నారాయణ (మల్యాల)

వరదలు ఒక్కసారిగా గ్రామాన్ని చుట్టుము ట్టాయి. ఇండ్లలో నుండి అందరూ ప్రాణాలు కాపా డుకోవడానికి పరుగులు తీస్తున్నారు. జంపన్న వాగు వరద ఉధృతి ఎక్కువైంది. బ్రిడ్జి పైనుండి పరిగెత్తి ప్రాణాలు కాపాడుకుందాం అంటే వరదలకు వంతెన కొట్టుకుపోయింది. దీంతో ప్రజలు మల్యాశ గ్రామాని కి పరిగెత్తుకుంటూ వస్తున్నారు. వరద ఒత్తిడికి కొంతమంది రాలేకపోవడంతో కర్రలతో తేప్పలు కట్టి ఒక్కొక్కరిని మల్యాలకు తరలించాం. ఆ సమయంలో ఎన్‌డిఆర్ బందాలు గానీ, ఏ అధికారులు కానీ లేరు. ఆ రెండు రాత్రులు బిక్కుబిక్కుమంటూ కాలాన్ని గడిపాం. మీకు రక్షణ కల్పిస్తామంటూ అధికారులు ఇక్కడికి తీసుకొచ్చారు. వారికి రక్షణ లేకుండా పోంయింది. మాకు కావాల్సింది తిండి తిప్పలు కాదు తిరిగి గ్రామంలోకి వరదలు రాకుండా మా గ్రామానికి రక్షణ కల్పించాలి. గ్రామం చుట్టూ జంపన్న వాగు సరిహద్దుగా కరకట్ట నిర్మించాలి.

జంపన్న వాగుపై బ్రిడ్జి నిర్మాణం చేపట్టాలి

కాక వెంకటేశ్వర్లు (సర్పంచ్)



జంపన్న వాగుపై బ్రిడ్జి నిర్మించాలని కొన్నేం డ్లుగా ఐటిడిఏ పిఓలు, మంత్రులకు వినతి పత్రాలు ఇచ్చాం. చివరగా ఐటీడీఏ నుండి రూ.5కోట్లతో బ్రిడ్జి నిర్మాణం చేపట్టారు. కానీ రెండేండ్లకే వరదలకు బ్రిడ్జి మధ్యలో కుంగిపోయింది. అప్పటినుండి బ్రిడ్జి పైనుండి భారీ వాహనాలు వెళ్ళేవి కావు. తాత్కాలి కంగా రాకపోకలు కొనసాగేవి. కానీ ఈసారి వరదల ఉధృతికి బ్రిడ్జి కొట్టుకపోయింది. జంపన్న వాగు వరద ఉధృతి అంచనా వేసి అధికారులు బ్రిడ్జి నిర్మించాల్సి ఉంది. కానీ కాంట్రాక్టర్ లోపమా, ఐటీడీఏ ఇంజనీరింగ్ అధికారుల లోపమో కానీ మా గ్రామస్తులకు శాపంగా మారింది. నా కళ్ళముందే భార్య కోట్టుకపోతు స్తంభాన్ని పట్టుకుంటే నేను రెండు గంటల పాటు వరద ఉధతిని లెక్కచేయ కుండా నా భార్యతో పాటు మరో పదిమంది ప్రాణా లను కాపాడి తీసుకొచ్చాను. ఇలాంటి పరిస్థితులు మా గ్రామంలో మళ్ళీ రావొద్దు. ప్రభుత్వం చొరవ చూపి మా గ్రామానికి కట్టు దిట్టమైన ఏర్పాట్లు చేయాలి.



వరద బాధితులకు

తక్షణ సాయం అందించాలి

సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ఎం కనకారెడ్డి

నవతెలంగాణ-జనగామ

ఇటీవల కురిసిన భారీ వర్షాల వల్ల ప్రజలు, రైతులు నష్టపోయిన వారికి తక్షణమే కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు సహాయం అందించి వరద బాధితులను ఆదుకోవాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి మోకు కనకారెడ్డి డిమాండ్ చేశారు. రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు గురువారం జనగామ పట్టణంలో వరద బాధితుల సహాయ నిధి సేకరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సహాయం చేసిన ప్రతి ఒక్కరికి కతజ్ఞతలు తెలిపి కనకా రెడ్డి మాట్లాడారు. అధిక వర్షాల వల్ల రైతుల పంటలు దెబ్బ తిన్నాయని, గ్రామాలు పట్టణాలు జలమయంగా మారి ఇండ్లు కూలిపోయాయని, బారీగా ఆస్తి నష్టం జరిగిందన్నారు. వర్షాలు తగ్గుముఖం పట్టిన సహాయక చర్యలు సక్రమంగా అందడం లేదన్నారు. తెగిపోయిన రోడ్ల యుద్ధప్రాతిపదికన మరమ్మతులు చేయడంలో ప్రభుత్వాలు నిర్లక్ష్యంగా ఉన్నాయన్నారు. ఇండ్లు కోల్పోయిన వారికి రెండుపడకల ఇండ్లు నిర్మించివ్వాలని, నష్టపోయిన రైతులకు ఎకరానికి రూ.40000 ఇవ్వాలని, చనిపోయిన వారి కుటుంబాలకు రూ.10లక్షల ఎక్స్‌గ్రేసియా ఇవ్వాలని డిమాండ్ చేశారు. నాయకులు ఈ అహల్య, పి ఉపేందర్, మీట్యానాయక్, కే లింగం, వరలక్ష్మి, లలిత, సురేష్ నాయక్, వెంకటేష్ , రోశయ్య, ఉపేందర్, శ్రావణ్, శ్రీనివాస్, విప్లవ్, మహేందర్ తదితరులు పాల్గొన్నారు.



వరద బాధితులకు అండగా నిలవాలి

సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి బందు సాయిలు

నవతెలంగాణ-భూపాలపల్లి

వరద బాధితులకు అండగా నిలవాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి బందు సాయిలు కోరారు. గురువారం వరద బాధితుల సహాయార్థం విరాళాలు సేకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఇటీవల కురిసిన భారీ వర్షాల వల్ల జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని భూపాలపల్లి మండలంలో ఆర్థికంగా భారీ నష్టం జరిగిందన్నారు. సీతారాంపురం చెరువు ధర్మారావుపేట చెరువు, దిగటం ఘనపు సముద్రము 8 ఫీట్ల ఎత్తుతో మత్తడి పోయడంతో జాతీయ రహదారికి రెండు వైపులాన్న మొరంచపల్లి గ్రామం పూర్తిగా నీట మునిగిందన్నారు. గ్రామంలో 295స్థిరనివాసాలు, 320కుటుంబాలు, 1200 మంది జనాభా ఉందన్నారు. 159 గేదెలు చనిపోయాయని, 950 ఎకరాల పంట నష్టం జరిగిందని, నలుగురు వరదలో కొట్టుకపోయి చనిపోయారని తెలిపారు. ఎన్నడూ లేనివిధంగా మోరంచపల్లిలో కట్టు బట్టలతోని ప్రజలంతా బయటకు వచ్చిన పరిస్థితి నెలకొందన్నారు. ఎరువుల బస్తాలు, ధాన్యం, బియ్యం, కొట్టుకుపోయి, ఫ్రిజ్‌లు, కూలర్లు, పశువులు తినే దాన మొత్తం కొట్టుకపోయాయని అన్నారు. ప్రభుత్వాలు స్పందించాలని, ఎన్నారైలు, సినిమా యాక్టర్లు స్పందించి ప్రజలకు సాయం చేయాలన్నారు. జిల్లాలో తెగిపోయిన చెరువులకు మరమ్మతులు చేయాలన్నారు. జిల్లాలో 28 చెరువులు తెగిపోయినట్టు తాము గుర్తించామని తెలిపారు. ఈ జిల్లా అభివద్ధి కోసం జరిగిన నష్టాన్ని పూడ్చడానికి రూ.1000 కోట్లు జాతీయ విపత్తు నిధులను విడుదల చేయాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. తమ పార్టీ సేకరించిన విరాళాలను వరద బాధితులకు అందజేస్తామని తెలిపారు. సీపీఐ(ఎం) నాయకులు ఏ రమేష్ ,జి శేఖర్, క్రాంతి, మహేందర్ ,రాజయ్య, రమేషు, సుజాత, కోమల, రజిని, రోజా శారద, జ్ఞానేశ్వరి, స్వరూప, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

సార్వత్రిక విద్య సులభమైంది : డీఈఓ

నవతెలంగాణ-భూపాలపల్లి టౌన్



సార్వత్రిక విద్య ఎంతో సులభమైనదని, జయశంకర్ భూపాలపల్లి జిల్లా విద్యాశాఖధికారి ఎస్ రాంకుమార్ అన్నారు. ఓపెన్ స్కూల్ ప్రాధాన్యత పై అవగాహనలో భాగంగా గురువారం జిల్లా విద్యాశాఖధికారి కార్యాలయం లో తెలంగాణ ఓపెన్ స్కూల్ సొసైటీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఓపెన్ టెన్త్ , ఇంటర్‌లో ప్రవేశాలకు సంబంధించిన పోస్టర్,బ్రోచర్‌ను ఓపెన్ స్కూల్ ఉమ్మడి జిల్లా కోఆర్డినేటర్ మురాల శంకర్ రావుతో కలిసి ఆవిష్కరించారు. ఈ సంద ర్భంగా జిల్లా విద్యాశాఖాధికారి రాంకుమార్ మాట్లాడుతూ సామాజికంగా ఆర్థికంగా వెనుకబడిన వర్గాలు, మహిళలు,వివిధ వత్తి పనుల వారు తమకు ఇష్టమైన సబ్జెక్టులను ఎంపిక చేసుకొని ఆదివారాలు, సెలవు దినాలలో ముఖా ముఖి తరగతులకు హాజరై కోర్సు పూర్తి చేయవచ్చని అన్నారు. ఉమ్మడి జిల్లా ఓపెన్ స్కూల్ కో ఆర్డినేటర్ శంకర్ రావు మాట్లాడుతూ ఓపెన్ టెన్త్,ఇంటర్లలో ప్రవేశాలు పొందగోరే అభ్యర్థులు అధ్యయన కేంద్రాల కోఆర్డినేటర్లను సంప్రదించి వారి సూచనల మేరకు ఆన్లైన్లో సంబంధిత రుసుం చెల్లించి ప్రవేశాలు పొందాలన్నారు. ప్రవేశాలకు ఆగస్టు 31 చివరి తేది అన్నారు. ఓపెన్ టెన్త్ కోసం అడ్మిషన్ ఫీజ్ జనరల్ వారికి రూ 1550, ఇంటర్మీడియట్ కు 1800, టెన్త్ రిజర్వుడు, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ వర్గాల వారు , మాజీ సైనిక ఉద్యోగుల పిల్లలకు 1150, ఇంటర్మీడియట్ వారు రూ.1500 చెల్లించాలని అన్నారు. అసిస్టెంట్ డైరెక్టర్ ఎం రాజేందర్, ప్లానింగ్ కో ఆర్డినేటర్ రాజగోపాల్, సెక్టోరియల్ అధికారి లక్ష్మణ్, కష్ణ మోహన్, జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాల అసిస్టెంట్ కో ఆర్డినేటర్ దుప్పటి మొగిలి, తేజస్విని జూనియర్ కాలేజీ ప్రిన్సిపాల్ బిళ్ళ రాజిరెడ్డి, ఫిసికల్ డైరెక్టర్ రాజయ్య తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
ములుగు, భూపాలపల్లి
శుక్రవారం 04 ఆగస్టు 2023



వరద బాధితులకు పలువురి చేయూత

నవతెలంగాణ-టేకుమట్ల

ఇటీవల కురిసిన భారీ వర్షాలకు మండల కేంద్రానికి చెందిన పలు కుటుంబాలు నష్టపోవడం జరిగింది. గురువారం మాజీ సర్పంచ్ పెరుమళ్ళ లింగయ్య జ్ఞాపకార్థం ఆయన కుమారుడు క్రాంతిగౌడ్ వరద బాధితులకు బి య్యం, నిత్యవసర సరుకులు పంపిణీ చేశారు. యశ్వంత్, అనిల్, చారి, ప్రవీణ్,రాజు తదితరులు పాల్గొన్నారు.

వరద బాధితులకు దుప్పట్ల పంపిణీ

ఇటీవల కురిసిన భారీ వర్షాలకు మండలంలోని వివిధ గ్రామాలలో వరదలకు నష్టపోయిన బాధితులకు గురువారం బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి చందుపట్ల కీర్తిరెడ్డి దుప్పట్లు పంపిణీ చేశారు. పార్టీ తరపున ఆదుకుంటామని ఎవరు అధైర్య పడద్దని భరోసా కల్పించారు. పార్టీ మండల అధ్యక్షుడు బుర్ర వెంకటేష్, టేకుమట్ల మండల ప్రధాన కార్యదర్శి గుర్రపు నాగరాజు, మండల నాయకులు రాజు, కుమార్, మహేందర్, స్వామి, రాజయ్య పాల్గొన్నారు.

నిత్యావసరాలు పంపిణీ

గణపురం : మండల కేంద్రంలో ఇటీవల కురిసిన భారీ వర్షాలతో నీటి మయమైన కుటుంబాలకు భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి తన సొంత ఖర్చులతో అందించిన 25 కేజీల బియ్యం నిత్యవసర సరుకులను గురువారం గ్రామపంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ నారగాని దేవేందర్ గౌడ్, ఎంపిటిసి మోటపోతుల శివశంకర్‌గౌడ్, సొసైటీ చైర్మన్ పోరెడ్డి పూర్ణచంద్ర రెడ్డి, పార్టీ మండల శాఖ అధ్యక్షుడు పోలుసాని లక్ష్మీనరసింహారావు పంపిణీ చేశారు. మండల అధికార ప్రతినిధి మోతె కరుణాకర్ రెడ్డి, ఉపసర్పంచ్ పోతర్ల అశోక్ యాదవ్, గ్రామశాఖ అధ్యక్షుడు గుర్రం తిరుపతి గౌడ్, సోషల్ మీడియా కన్వీనర్ హాఫీజ్ బోయిని సాంబయ్య యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

చెక్కులు పంపిణీ

గోవిందరావుపేట : మండలంలోని ప్రాజెక్టు నగర్ గ్రామంలో ఇటీవల వరదల వల్ల ఇల్లు కోల్పోయిన వారికి ట్రైబల్ రిలీఫ్ ఫండ్ నుండి ఒకరికి రూ.25000 విలువైన చెక్కులను గురువారం ఐటీడీఏ పీవో అంకిత్ అందించారు. కాగా రెడ్కో చైర్మన్ ఏరువా సతీష్ రెడ్డి, ములుగు జిల్లా గ్రంధాలయ చైర్మన్ పోరిక గోవింద నాయక్ లు కూడా పిఓ అంకిత్‌తో పాటు కూలిపోయిన గృహాలను పరిశీలించి లబ్ధిదారులకు చెక్కులను అందించారు. వరద బాధితులను ప్రభుత్వం ఆదుకుంటుందని, ఆందోళన చెందొద్దని తెలిపారు. సర్పంచ్ సమ్మయ్య తహసిల్దార్ అల్లం రాజకుమార్, ఎంపీడీవో ప్రవీణ్‌కుమార్ పాల్గొన్నారు.

రూ.10వేలు ఆర్థిక సహాయం

భారీ వరదలు ముంచెత్తిన సంఘటనలో మండలంలోని ప్రాజెక్టు నగర్ గ్రామానికి చెందిన ఎస్.కె రెహమాన్ భార్య ఇద్దరు కుమారులను కోల్పోగా గురువారం రెహమాన్ కుటుంబానికి బిఆర్ఎస్ జిల్లా నాయకుడు కాకులమర్రి లక్ష్మణరావు రూ.10,000 ఆర్థిక సహాయాన్ని అందించారు. రెహమాన్ కుటుంబానికి ప్రభుత్వం ఎప్పుడు అండగా ఉంటుందని ఆయన అన్నారు. కొఆప్షన్ సభ్యులు బాబర్, పార్టీ సీనియర్ నాయకులు తలసిల ప్రసాదరావు, ముప్వ రామారావు, బొల్లం శివ, తుమ్మల శివ, కీర్తి రవి, ఫక్రుద్దీన్,ఐలయ్య, జనగం రాములు, ఇంద్రారెడ్డి,భాను, తదితరులు పాల్గొన్నారు.



పద్మశాలి సేవా సంఘం చేయూత

భూపాలపల్లి టౌన్ : భూపాలపల్లి మండలం మోరంచపల్లిలో పద్మశాలి వరద బాధిత మూడు కుటుంబాలకు గురువారం పద్మశాలి సేవా సంఘం భూపాలపల్లి జిల్లా అధ్యక్షుడు గోనె భాస్కర్ ఆధ్వర్యంలో ఆర్థిక సహాయాన్ని అందజేశారు. గడ్డం శ్రీనివాస్ భార్య మహాలక్ష్మి గల్లంతై ఇంతవరకు వారి ఆచూకీ తెలియలేదని, వారి కుటుంబానికి రూ.30 వేల ఆర్థిక సహాయాన్ని అందించామని తెలిపారు. బత్తుల కళావతి, సాంబారి బతుకమ్మ రెండు కుటుంబాలకు ఒక్కో కుటుంబానికి రూ.5వేలు, చిట్యాల మండలం పద్మశాలి కుటుంబం వెంకటేశ్వర్లపల్లె గ్రామస్తులు మామిడాల జగన్నాథం కుటుంబానికి రూ.8000 ఆర్థిక సహాయాన్ని అందించామన్నారు. సంఘం నాయకులు భాగవతం బిక్షపతి, భీమనాథుని సత్యనారాయణ, కుసుమ కష్ణమోహన్ ఈగ రవికిరణ్, షేర్ కుమార స్వామి, పాసికంటి శ్రీనివాస్, దాసరి సుదర్శన్, గుండేటి సమ్మయ్య అందే నర్సింహం, గూండా వీరస్వామి, తదితరులు పాల్గొన్నారు.

నిత్యావసర సరుకుల పంపిణీ

మొగుళ్ళపల్లి : మండలంలోని రంగాపురం, ఇస్సిపేట,మొగుళ్ళ పల్లి, కొరికిషాల, ఆకినపల్లి,పర్లపల్లి గ్రామాల్లో ఇటీవల కురిసిన భారీ వర్షాలతో కొట్టుకుపోయిన వరద ముంపు బాధిత కుటుంబాలకు గురువారం ఎమ్మెల్యే గండ్ర రమణారెడ్డి చొరవతో అందించిన నిత్యావసర సరుకుల కిట్లను ఎంపిపి సుజాత సంజీవరెడ్డి, జెడ్పిటిసి సదయ్య, పార్టీ మండల అధ్యక్షులు తిరుపతిరావు, తహశీల్దార్ సమ్మయ్య అందజేశారు. బాధిత కుటుంబాలను ప్రభుత్వం ఆదుకుంటుందని భరోసా ఇచ్చారు. నష్టం జరిగిన ప్రాంతాల్లో ప్రస్తుత పరిస్థితుల్లో తాత్కాలిక మరమ్మతులను ప్రభుత్వం చేపడుతుందని తెలిపారు. పిఏసీఎస్ చైర్మన్ నరసింగరావు, ఆర్ఐ సురేందర్ రెడ్డి, సర్పంచుల ఫోరం మండల ఉపాధ్యక్షులు రాములు, రైతు సమన్వయ కమిటీ జిల్లా డైరెక్టర్ వెంకటేశ్వర రెడ్డి, వివిధ గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు, తదితరులు పాల్గొన్నారు.

వంట పాత్రలు, దుస్తులు పంపిణీ

తాడ్వాయి : ఇటీవల విస్తీరంగా కురిసిన భారీ వర్షాలకు జంపన్న వాగు ఉధృతికి తీవ్రంగా నష్టపోయి, నిస్సహాయులైన ఊరటం, పడిగాపూర్, వెంగళాపూర్ గ్రామాల వరద బాధితులకు ఎంపీపీ గొంది వాణిశ్రీ, స్థానిక ఎస్సై ఓంకార్ యాదవ్ గురువారం ఎస్సార్ ఎడ్యుకేషనల్ సొసైటీ సహకారంతో వంట పాత్రలు, దుస్తులను పంపిణీ చేశారు. వరద బాధితులు అందరిని ఆదుకుంటామని వారు హామీ ఇచ్చారు. ఊరట్టం సర్పంచ్ గొంది శ్రీధర్, ఎస్సార్ ఎడ్యుకేషనల్ సొసైటీ ప్రతినిధులు, మండల ప్రజా ప్రతినిధులు, నాయకులు, స్వచ్ఛంద సంఘాల ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

గ్రామపంచాయతీ సిబ్బంది సమస్యలు పరిష్కరించాలి

నవతెలంగాణ-గణపురం

తమ సమస్యలు పరిష్కరించాలని గ్రామపంచాయతీ ఉద్యోగులు డిమాండ్ చేశారు. వారు చేపట్టిన సమ్మె గురువారం 29వ రోజుకు చేరుకుంది. మండల గౌరవ అధ్యక్షులు కర్క రాజమౌళి మండల అధ్యక్షులు చెప్యాల వేణు, వైస్ ప్రెసిడెంట్ పెంతలా శ్రీను, కోశాధికారి పొదిల్లా శివ శంకర్, మహబూబ్ పాషా. కారోబార్లు శివుడు. రంజిత్. మద్దెల రాజు, ప్రశాంత్, తిరుపతి, చంద్రమౌళి, రమేష్, మహబూబ్ పాషా. పొన్నం రఘు, సిబ్బంది జెన్నే రాధా, అమత, సమ్మయ్య, లక్ష్మి, సంధ్య, సమ్మక్క, రాణి, తదితరులు పాల్గొన్నారు

మహాదేవపూర్ : తెలంగాణ రాష్ట్ర గ్రామ పంచాయతీ ఉద్యోగులు వారి సమస్యల పరిష్కారం కోసంచేపట్టిన సమ్మె గురువారం కొనసాగింది. మహదేవ్‌పూర్ మండలంలో జిల్లా గ్రామ పంచాయతీ ఉద్యోగులు ర్యాలీ చేపట్టి మహాత్మా గాంధీ విగ్రహానికి వినతి పత్రం సమర్పించారు. అనంతరం ఆర్డీవో మాధవికి వినతిపత్రం ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు కేసర్ సింగ్, కార్మికులు, నాయకులు పాల్గొన్నారు.

రైతు రుణమాఫీ పట్ల సర్వత్రా సంబురాలు

రైతు బాంధవుడు సీఎం కేసీఆర్
జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ బుర్ర రమేష్

నవతెలంగాణ-భూపాలపల్లి టౌన్

రైతు బాంధవుడు రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ అని విత్తన బాండాకారంగా తెలంగాణ రాష్ట్రం అవతరించిందని జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ బుర్ర రమేష్ గౌడ్ అన్నారు. రైతు రుణమాఫీ చేయడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ గురువారం భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ సెంటర్లో బిఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు కటకం జనార్ధన్ ఆధ్వర్యంలో బాణసంచా కాల్చి సీఎం కేసీఆర్ ,ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా బుర్ర రమేష్ గౌడ్ మాట్లాడుతూ... రైతుబంధు రైతు బీమా, 24 గంటల ఉచిత విద్యుత్తు, ఉచిత ఎరువులను పంపిణీ చేస్తూ రాష్ట్రంలో సాగు విస్తీర్ణం సీఎం కేసీఆర్ పెంచారని అన్నారు. దేశంలోని రాష్ట్రం విత్తన బాండాగారంగా తయారైందని అన్నారు.అకాల వర్షం వల్ల పంట నష్టపోయిన రైతులకు రాష్ట్రంలోనే మొదటి సారి గా ఎకరానికి 10వేల రూపాయలు అందించిన ఘనత సీఎం కేసీఆర్ దని అన్నారు. ఒకేసారి పెద్ద మొత్తంలో రైతు రుణ మాఫీ కార్యక్రమం చేపట్టారని అన్నారు. రాబోయే ఎన్నికల్లో బీఆర్ఎస్‌ను బారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. మునిసిపల్ చైర్‌పర్సన్ సెగ్గం వెంకటరానిసిద్ధు, పార్టీ రూరల్ అధ్యక్షులు పిన్‌రెడ్డి రాజిరెడ్డి, పీఏసీఎస్ చైర్మెన్ మేకల సంపత్‌కుమార్, కౌన్సిలర్స్, కో ఆప్షన్స్ మెంబెర్స్, జిల్లా అర్బన్ నాయకులు, యువజన, జాగృతి, మహిళా, మైనారిటీ సోదరులు, తదితరులు పాల్గొన్నారు.

గణపురం : రైతు రుణమాఫీ ప్రకటించిన శుభసందర్భంగా మండల కేంద్రంలో గురువారం బీఆర్ఎస్ గ్రామ కమిటీ అధ్యక్షుడు గుర్రం తిరుపతిగౌడ్ ఆధ్వర్యంలో సీఎం కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేసి సంబురాలు జరుపుకున్నారు. మండల అధ్యక్షుడు పోలుసాని లక్ష్మీనరసింహారావు, సొసైటీ చైర్మన్ పోరెడ్డి పూర్ణచంద్రారెడ్డి, సర్పంచులు నారగాని దేవేందర్‌గౌడ్, చెరుకు కుమారస్వామి, ఎంపీటీసీ లు మోటపోతుల శివశంకర్ గౌడ్, మంద అశోక్ రెడ్డి, మారగాని శ్రీనివాస్ మరియు గ్రామశాఖ అధ్యక్షులు, గండ్ర యువసేన నాయకులు పాల్గొన్నారు.

చిట్యాల : రైతు బాంధవుడు ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖరరావు అని ఎంపీపీ దావు వినోదవీరారెడ్డి, జెడ్పిటిసి గొర్రె సాగర్ అన్నారు. గురువారం చిట్యాల















మండల కేంద్రంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు ఆరేపల్లి మల్లయ్య ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. రూ.19000 కోట్లు రుణమాఫీ చేస్తున్నట్లు ప్రకటించడం సాహసోపేతమైన నిర్ణయమని అన్నారు. తెలంగాణ రైతాంగం తరపున సీఎం కెసిఆర్‌కి కతజ్ఞతలు తెలిపారు. పీఏసీఎస్ చైర్మన్ కుంభం క్రాంతి కుమార్‌రెడ్డి, సర్పంచులు పూర్ణచెందర్‌రావు, మహేందర్, పాపిరెడ్డి, నారాయణ రావు,ఎంపిటిసిలు పద్మ నరేందర్, తిరుపతి, చేరాల సదానందం, కో ఆప్షన్ మెంబెర్ రాజ్ మొహమ్మద్, మండల ప్రధాన కార్యదర్శి ఎరుగొండ రాజేందర్, టౌన్ యూత్ అధ్యక్షులు మాసు రమేష్ ,మండల నాయకులు పిట్టా సురేష్, రాజిరెడ్డి పాల్గొన్నారు.

మంగపేట :బీఆర్ఎస్ ప్రభుత్వం రైతు సంక్షేమం కోసం పాటుపడే ప్రభుత్వమని పార్టీ మండల అధ్యక్షుడు కుడుముల లక్ష్మీనారాయణ అన్నారు. గురువారం మండల కేంద్రం వైఎస్ఆర్ సెంటర్‌లోని తెలంగాణ తల్లి విగ్రహం వద్ద పార్టీ శ్రేణులతో కలిసి ముఖ్యమంత్రి కె.చంద్రశేఖరరావు, కెటిఆర్ ఫ్లెక్సీలకు పాలాభిషేకం నిర్వహించారు. రైతుల కిచ్చిన హామీ మేరకు రుణమాఫీ చేశారని వారు అన్నారు. రైతు బంధు జిల్లా సభ్యులు పచ్చా శేషగిరిరావు, ఉప్పుటూరు లలితమ్మ, మల్లూరు దేవస్థానం చైర్మన్ నూతులకంటి ముకుందం, మాజీ జడ్పీటీసీ సిద్ధంశెట్టి వైకుంఠం, మండల నాయకులు చిట్టిమల్ల సమ్మయ్య, మండవ రామకష్ణ, కోదండం, దాబా ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

మల్హర్‌రావు : బీఆర్ఎస్ మంథని నియోజకవర్గ ఇన్‌చార్జి, జెడ్పీ చైర్మన్లు పుట్ట మదుకర్, జక్కు శ్రీహర్షిని రాకేష్ ఆదేశాల మేరకు మండలంలోని తాడిచర్ల, మల్లారం, కొయ్యూర్ గ్రామాల్లో సీఎం కేసీఆర్ చిత్రపటానికి బీఆర్ఎస్ ప్రజాప్రతినిధులు, నాయకులు పాలాభిషేకం చేశారు. రైతుబంధు తరహాలో విడతల వారీగా కొనసాగిస్తూ 45 రోజుల్లో 19 వేల కోట్లు రైతు రుణమాఫీ పూర్తి చేయాలని ముఖ్యమంత్రి కేసీఆర్ ఆదేశించడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. రైతు సమితి అధ్యక్షుడు గొనె శ్రీనివాసరావు, పీఏసీఎస్ చైర్మన్ ప్రకరావు, తదితరులు పాల్గొన్నారు.

మొగుళ్ళపల్లి : బీఆర్ ఎస్ ప్రభుత్వం రైతు సంక్షేమం కోసం పనిచేస్తుందని పార్టీ మండల అధ్యక్షులు బలుగూరి తిరుపతి రావు, ఎంపిపి యార సుజాత సంజీవరెడ్డి,జెడ్పిటిసి సదయ్య అన్నారు. 19వేల కోట్ల రూపాయలతో రైతు రుణమాఫీ చేస్తున్నట్లు సీఎం కేసీఆర్ ప్రకటించడం పట్ల గురువారం బస్టాండ్ కూడలి వద్ద సీఎం కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. సమైక్య రాష్ట్రంలో దండగ అన్న వ్యవసాయాన్ని తెలంగాణ రాష్ట్రం సిద్ధించాక వ్యవసాయాన్ని పండుగలా చేసి చూపిన విజన్ ఉన్న నాయకుడు కేసీఆర్ అన్నారు. సొసైటీ చైర్మన్ నరసింగరావు, వైస్ ఎంపీపీ రాజేశ్వరరావు, రైతు సమన్వయ కమిటీ జిల్లా డైరెక్టర్ వెంకటేశ్వర్ రెడ్డి, సర్పంచుల ఫోరం మండల ఉపాధ్యక్షులు రాములు, తదితరులు పాల్గొన్నారు.

టేకుమట్ల : రైతును రాజు చేయడమే ముఖ్యమంత్రి కేసీఆర్ లక్ష్యమని ఎంపీపీ రెడ్డి మల్లారెడ్డి అన్నారు. రైతు రుణమాఫీ ప్రకటించిన సందర్భంగా బీఆర్ఎస్ మండల పార్టీ ఆధ్వర్యంలో గురువారం ముఖ్యమంత్రి కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ స్థానిక ఎమ్మెల్యే గండ్ర రమణారెడ్డి,వరంగల్ రూరల్ జెడ్పి చైర్ పర్సన్ గండ్ర జ్యోతి పిలుపు మేరకు ఈ కార్యక్రమం నిర్వహించడం జరిగిందన్నారు. గండ్ర దంపతుల కృషితో భూపాలపల్లి నియోజకవర్గం అభివృద్ధిలో రాష్ట్రంలోనే ముందు వరుసలో ఉందని కొనియాడారు. రానున్న రోజుల్లో బీఆర్ఎస్ ప్రభుత్వాన్ని కాపాడుకునే బాధ్యత అందరి పై ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల ప్రధాన కార్యదర్శి ఆకునూరు తిరుపతి, రైతు బంధు సమితి మండల కోఆర్డినేటర్ కూర సురేందర్ రెడ్డి, సర్పంచులు,ఎంపీటీసీలు, మండల నాయకులు గ్రామ శాఖ అధ్యక్షులు,యువజన నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులు రోగాల పట్ల అప్రమత్తంగా ఉండాలి

జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా

నవతెలంగాణ-భూపాలపల్లి

విద్యార్థులు రోగాల పట్ల అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా సూచించారు. గురువారం జాతీయ నులి పురుగుల నివారణ దినోత్సవం పురస్కరించుకొని భూపాలపల్లిలోని జెడ్పి ప్రభుత్వ పాఠశాలలో నిర్వహించిన నులిపురుగుల నివారణ మాత్రల పంపిణీ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా మందుల పంపిణీని కార్యక్రమాన్ని ప్రారంభించి, విద్యార్థులకు నులి పురుగుల నివారణ మందులు అందించి కలెక్టర్ మాట్లాడారు. జిల్లాలోని 1 - 19 ఏండ్లలోపు 66,052 మంది పిల్లలకు నులిపురుగుల నివారణ మందులు అందించేందుకు అవసరమైన అన్ని ఏర్పాట్లు చేశామని తెలిపారు. జిల్లాలో బఫర్ స్టాక్‌తో కలిపి మొత్తం 1,18,000 ఆల్బెండజోల్ మాత్రలు సిద్ధం చేశామని పేర్కొన్నారు. పిల్లలందరూ ఆల్బెండజోల్ మాత్రలు తీసుకొని నులిపురుగుల బారి నుండి రక్షణ పొంది ఎనిమియా తదితర జబ్బులు రాకుండా మానసిక, శారీరకంగా ఆరోగ్యంగా ఉంటూ అన్ని రంగాలలో అబివృద్ధి సాధించాలన్నారు. వ్యక్తిగత పరిశుభ్రత పరిసరాల పరిశుభ్రత పాటించాలని అన్నారు. జిల్లాలోని అన్ని ప్రాథమిక ఆరోగ్య, అంగన్ వాడి కేంద్రాలలో, ప్రభుత్వ , ప్రభుత్వేతర పాఠశాలలో, జూనియర్ కళాశాలలో, సాంకేతిక కళాశాలలో మందులను ఉచితంగా పంపిణీ చేస్తున్నట్టు తెలిపారు. నేడు నులిపురుగుల నివారణ మాత్రలు తీసుకోని విద్యార్థులకు ఆగస్టు 10న మరోమారు పంపిణీ చేస్తామన్నారు. గతంలో ఆడపిల్లలకు చదువుకునే అవకాశాలు లభించేవి కాదని ప్రస్తుత ప్రభుత్వం బాలికలపై ప్రత్యేక శ్రద్ధ వహించి ప్రత్యేక పాఠశాలలు ఏర్పాటు చేసిందని అన్నారు. అందుబాటులో ఉన్న అవకాశాలను సద్వినియోగం చేసుకుంటూ జీవితంలో ఉన్నత స్థాయికి చేరాలని సూచించారు. జిల్లా వైద్యారోగ్య శాఖ అధికారి డాక్టర్ శ్రీరామ్, ప్రోగ్రాం ఆఫీసర్లు డాక్టర్ అన్వేషిని, డాక్టర్ ఉమాదేవి, సిహెచ్‌ఓ రాజయ్య, తదితరులు పాల్గొన్నారు.















విద్యార్థులు పరిశుభ్రత పాటించాలి

మల్హర్‌రావు : ప్రతి ఒక్క విద్యార్థి వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం చైర్మన్, ఎంపీపీ చింతలపల్లి మలహల్‌రావు సూచించారు. జాతీయ నులిపురుగుల దినోత్సవంలో భాగంగా గురువారం మండల కేంద్రమైన ప్రభుత్వ జిల్లా పరిషత్ పాఠశాలలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి రాజు ఆధ్వర్యంలో 1నుంచి 19 ఏళ్ల విద్యార్థులకు నులిపురుగుల నివారణ మాత్రలు పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టారు. ఎంపిపి హాజరై విద్యార్థులకు డివార్మింగ్ మాత్రలు,సిరప్‌లు పంపిణీ చేశారు. కళ్ళ కలక ఉన్న విద్యార్థులకు ఈ మాత్రలు ఇవ్వొద్దని అన్నారు. ఈ నెల 10న మాప్ అప్ రౌండ్‌లో మండల వ్యాప్తంగా ఉన్న విద్యార్థులందరికీ మాత్రలు వేయునట్లు తెలిపారు. అన్నిశాఖల అధికారులు హాజరు కావాలని కోరారు. వైద్య సిబ్బంది, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

గణపురం : విద్యార్థులకు గురువారం చేల్పూర్ సర్పంచ్ నడిపల్లి మధుసూదన్ రావు ఆధ్వర్యంలో నులిపురుగు మందులను పంపిణీ చేశారు. ప్రతి ఒక్కరూ నట్టల నివారణ మాత్రలు తీసుకోవాలన్నారు. ఆరోగ్య విస్తరణ అధికారి స్వామి, ఏఎన్ఎం కళావతి, ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

చిట్యాల : ప్రతి విద్యార్థి నులిపురుగు మాత్రలు తప్పనిసరిగా వేసుకోవాలని ఎంపీపీ దావు వినోదాభిరా రెడ్డి, జెడ్పిటిసి గొర్రెల సాగర్ అన్నారు గురువారం మండల కేంద్రంలో బాలికల సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల (వెలుగు)లో జాతీయ నులి పురుగుల నిర్మూలన దినోత్సవ కార్యక్రమంలో పాల్గొని విద్యార్థినులకు నులి పురుగుల మాత్రలు పంపిణీ చేశారు. పీఏసీఎస్ చైర్మన్ కుంభం క్రాంతి కుమార్ రెడ్డి, సర్పంచ్ పూర్ణ చందర్ రావు, ఎంపీటీసీ కట్కూరి పద్మ నరేందర్, జుకల్ ఎంపీటీసీ జంబుల తిరుపతి, మాజీ ఎంపీటీసీ పిట్ట సురేష్ డాక్టర్ మౌనిక, ఏఎన్ఎం, ఆశ వర్కర్లు, వెలుగు అధ్యాపకులు పాల్గొన్నారు.

మహాముత్తారం : 1-19 ఏళ్ల మధ్య పిల్లలకు నులి పురుగుల నివారణ మాత్రను అందించాలని మహా ముత్తారం పీహెచ్‌సీ డాక్టర్ సందీప్ అన్నారు. గురువారం జాతీయ నులి పురుగుల నివారణ దినోత్సవంలో భాగంగా మండలంలోని జడ్పీఎస్ హైస్కూల్‌లో పిల్లలకు హెచ్ఎం అనిల్ మాత్రలు వేశారు. ఈ సందర్భంగా డాక్టర్ సందీప్ మాట్లాడుతూ.. ప్రభుత్వ పాఠశాలలు, అంగన్వాడి, ప్రైవేటు స్కూళ్లలోని పిల్లలకు మాత్రలు వేయాలని సిబ్బందిని కోరారు. పిల్లల్లో రక్తహీనత పోషకాహార లోపం, ఆకలి మందగించడం, కడుపునొప్పి, వికారం, వాంతులు వంటి లక్షణాలున్న వారికి ఆల్బెండజోల్ మాత్రలను వేయాలన్నారు. ఎంపీడీవో పెద్ది ఆంజనేయులు, ఉపాధ్యాయురాలు పుణ్యవతి, ఏఎన్ఎం లు, ఆశ వర్కర్లు పాల్గొన్నారు.

నులిపురుగుల నివారణకు మాత్రలు

గోవిందరావుపేట : జాతీయ నులిపురుగుల దినోత్సవం సందర్భంగా ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలల విద్యార్థులకు నులిపురుగుల నివారణకై ఆల్బెండజోల్ మాత్రలు వేసినట్లు మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ప్రధాన వైద్యాధికారి డాక్టర్ సుకుమార్ తెలిపారు. గురువారం మండల కేంద్రంలోని మెరిట్ ప్రైవేట్ పాఠశాల మరియు చల్వాయి మోడల్ పాఠశాలల్లోని విద్యార్థులకు ఆల్బెండజోళ్ మాత్రలు వేశారు. ఏటా తప్పనిసరిగా నులిపురుగుల మాత్రలను విద్యార్థులు తీసుకుంటే ఆరోగ్యంగా ఎదగడానికి అవకాశం ఉంటుందని అన్నారు. ఏఎన్ఎంలు రాజక్క, లలిత సుజాత ఆశాలు అనిత, సమత తదితరులు పాల్గొన్నారు.

వ్యక్తిగత శుభ్రత పాటించాలి

మంగపేట : 1 నుండి 19 సంవత్సరాలు నిండిన విద్యార్థులు వ్యక్తిగత శుభ్రత పాటించి నులి పురుగుల నివారణ, కండ్ల కలక వ్యాధులు రాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని వైద్యురాలు యమున అన్నారు. గురువారం జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవం సందర్భంగా చుంచుపల్లి ఆసుపత్రి పరిధి జెడ్పీహెచ్ఎస్, ఏహెచ్ఎస్, ఎంపీఎస్ పాఠశాలలోని విద్యార్థుల కోసం ప్రత్యేక వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. ఆల్బెండజోల్ 400 ఎంజి



మాత్రలను ఇవ్వడంతోపాటు పిల్లలందరికీ చేతులను కడుక్కునే విధానం, వ్యక్తిగత పరిశుభ్రత, కండ్ల కలక గురించి అవగాహన కల్పించారు. వైద్యుడు వేణు, పీహెచ్ఎన్ శైలజ, హెచ్వీ ముత్తమ్మ ఏఎన్ఎం, ఆశలు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

తాడ్వాయి : జాతీయ నులిపురుగుల దినోత్సవం సందర్భంగా మండలంలోని ప్రభుత్వ, ప్రయివేటు పాఠశాలల విద్యార్థులకు నులిపురుగుల నివారణకు ఆల్బెండజోలు మాత్రలు వేసినట్లు తాడ్వాయి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ప్రధాన వైద్యాధికారి డాక్టర్ సుకుమార్, కాటాపూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ రంజిత్ లు తెలిపారు. గురువారం మండల కేంద్రంలోని పాఠశాలలో ఆత్మ చైర్మన్ దుర్గం రమణయ్య, సిడిపిఓ మల్లీశ్వరి ల ఆధ్వర్యంలో విద్యార్థులకు ఆల్బెండజోళ్ మాత్రలు వేయడం జరిగిందని అన్నారు. అజీర్తి, ప్రతి సంవత్సరం తప్పనిసరిగా నులిపురుగుల మాత్రలను విద్యార్థులు తీసుకుంటే ఆరోగ్యంగా ఎదగడానికి అవకాశం ఉంటుందని అన్నారు. ఏఎన్ఎంలు వైద్య సిబ్బంది, అంగన్వాడి టీచర్లు, ఆశాలు, ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

మొగుళ్ళపల్లి : జాతీయ నులి పురుగుల నివారణ దినోత్సవాన్ని పురస్కరించుకుని గురువారం మండలకేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలోని విద్యార్థులకు ప్రాథమిక వైద్యాధికారిని నాగరాణి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన నులిపురుగుల నివారణ మాత్రల పంపిణీ కార్యక్రమానికి ఎంపిపి సుజాత సంజీవరెడ్డి, జెడ్పిటిసి సదయ్య హాజరై పంపిణీ చేశారు. ప్రధానోపాధ్యాయులు రమేష్,సిహెచ్ ఓ వెంకటస్వామి, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.



ముర్రుపాలే రోగ నిరోధక శక్తి పెంచుతుంది

జిల్లా సంక్షేమ అధికారి ఈపీ ప్రేమలత

నవతెలంగాణ- ములుగు

పుట్టిన బిడ్డకు తల్లి ముర్రుపాలు తాగిస్తేనే జీవిత కాలం రోగ నిరోధక శక్తి పెంచుతుందని జిల్లా సంక్షేమ అధికారి ఈపీ ప్రేమలత అన్నారు. ములుగు ఎస్సీ కాలనీ అంగన్వాడి సెంటర్‌లో గురువారం తల్లిపాల వారోత్సవాలు నిర్వహించారు. ఈ సందర్భంగా డిడబ్ల్యుఓ ఈపి ప్రేమలత మాట్లాడుతూ ముర్రుపాలు బిడ్డ పుట్టిన వెంటనే పట్టిస్తే తల్లికి బ్రెస్ట్ క్యాన్సర్ రాకుండా కాపాడుతుందని, బిడ్డకు బిడ్డకు ఎడం అవుతుందని, తల్లికి గర్భ సంచిలో క్యాన్సర్ రాకుండా కాపాడుతుందని అన్నారు. 6 నెలల వరకు తల్లిపాలు మాత్రమే పట్టాలని,ఇతర ఏ ఆహార పదార్థాలు ఇవ్వకూడదని అన్నారు. 6 నెలలు నిండిన తరువాత బిడ్డ పెరుగుతుంది కాబట్టి అనుబంధ ఆహారం మొదలు పెట్టాలని అన్నారు. అనంతరం పిల్లలకు నులిపురుగుల జాతీయ దినోత్సవ సందర్భంగా పిల్లలకు మాత్రలు వేసి, అన్న ప్రసన కార్యక్రమం చేశారు. ఐసిడిఎస్ సిడిపిఓ స్వాతి,సర్కిల్ సూపర్వైజర్ భాగ్యలక్ష్మిసఖి స్టాఫ్ రాధ, అంగన్ వాడి టీచర్లు సుభద్ర, గర్భిణి స్త్రీలు పాలిచ్చే తల్లులు ఇతర తల్లులు పాల్గొన్నారు.

ముర్రుపాలు త్రాగించడం వల్ల రోగ నిరోధక శక్తి పెరుగుతుంది

వెంకటాపురం : బిడ్డ పుట్టిన వెంటనే ముర్రుపాలు త్రాగించడం వల్ల రోగ నిరోధక శక్తి పెరుగుతుందని సీడీపీఓ శిరీష తెలిపారు. తల్లిపాల వారోత్సవాల లో భాగంగా గురువారం యోగితానగర్ అంగన్వాడి కేంద్రంలో తల్లిపాల వారోత్సవాలు నిర్వహించారు. ఈ సందర్భంగా గర్భిణుల కు తల్లి పాల ప్రాముఖ్యత వివరించారు. పుట్టిన వెంటనే మూర్రిపాలు పట్టించడం వలన వ్యాధినిరోధక శక్తి పెరుగుతుంది. బిడ్డ అనారోగ్యానికి గురి కాకుండా కాపాడుకోవచ్చుఅన్నారు. తల్లి పాలు తాగిన పిల్లలు చురుకుగా ఉంటారు.బిడ్డకు పాలు ఇవ్వడం వలన తల్లికి పిల్లకు అనుబంధం ఏర్పడుతుంది. తల్లికి గర్భకోశ వ్యాధులు రాకుండా చూసుకోవచ్చు. బిడ్డ కు ముర్రుపాలు ఇవ్వడం వల్లనా మట్టు అనే మళవిసర్జన బయటకు వస్తుంది అని చెప్పారు. (బిడ్డకు పాలు ఇవ్వక పోతే కలిగే ఈ కార్యక్రమం లో భాగంగా ఈ రోజు ప్రణాళిక ప్రకారం గహసందర్శన చెయ్యడం జరిగింది .బిడ్డ యొక్క ఆరోగ్యాన్ని తల్లిని అడిగి తెలుసుకోవడం జరిగింది ఈ కార్యక్రమంలో ఏ సీడీపీఓ ముత్తమ్మ ,సూపర్వైజర్లు పుష్పావతి, రమాదేవి, చంద్రకళ.అంగన్వాడీ టీచర్స్ కష్ణవేణి , సమ్మక్క, రమణ, రాజేశ్వరి పాల్గొన్నారు.

వాజేడు : తల్లి పాల ప్రాముఖ్యత గురించి, తల్లికి బిడ్డకు మధ్య అనుబంధం బిడ్డకు పాలివ్వడం ద్వారా ఏర్పడుతుందని సీడీపీఓ శిరీష గర్భిణీలకు బాలింతలకు అవగాహన కల్పించారు. తల్లి పాల వారోత్సవాలలో భాగంగా వాజేడు మండలం అరుణాచలపురం గ్రామ అంగన్వాడీ కేంద్రంలో తల్లి పాల వారోత్సవాల కార్యక్రమం ఏర్పాటు చేశారు. తల్లి పాల ప్రాముఖ్యత గురించి వివరించారు. బిడ్డకు పాలు ఇవ్వకపోవడం వలన తల్లికి రొమ్ము క్యాన్సర్, శ్వాసకోసవ్యాధులు,బిడ్డ అనారోగ్యానికి గురవుతారని తెలిపారు. అనంతరం గర్భిణులకు సీమంతాలు చేశారు. అదనపు సీడీపీఓ ముత్తమ్మ, సూపర్ వైజర్లు పుష్పవతి, రమాదేవి, చంద్రకళ, అంగన్వాడీ టీచర్ చంద్రలీల పాల్గొన్నారు.



మహాదేవపూర్ : పుట్టిన బిడ్డకు తల్లిపాలే శ్రేష్ఠం అని అంగన్వాడి సూపర్వైజర్ రమాదేవి. అన్నారు. గురువారం మండల పరిధిజ సూరారం అంగన్‌వాడీ కేంద్రంలో తల్లిపాల వారోత్సవాలు నిర్వహించి తల్లిపాల విశిష్టతపై అవగాహన కల్పించారు. బిడ్డ పుట్టిన గంటలోపే పాలిచ్చేలా తల్లికి సాయం చేయాలన్నదే వారోత్సవాల ఉద్దేశం అన్నారు. బిడ్డ పుట్టిన ఆరు నెలల వరకు తల్లిపాలు మాత్రమే తాగిం చాలని అన్నారు. అంగన్వాడి టీచర్లు శోభారాణి, సంతోషి, శాంత, ఏఎన్ఎం శైలజ గర్భిణీలు, ఆయాలు, ఆశాలు పాల్గొన్నారు.



మల్హర్‌రావు : తల్లి శిశువుకు జన్మనిచ్చిన మూడురోజులపాటు ముర్రుపాలు పట్టిస్తేనే తల్లికి,బిడ్డ ఆరోగ్యానికి శ్రేయస్కరమని అంగన్ వాడిల మండల సూపర్ వైజర్ సరస్వతి అన్నారు. తల్లి పాలు వారోత్సవాల్లో భాగంగా గురువారం మండలంలోని ఆన్‌సాన్‌పల్లి,నాచారం గ్రామాల్లోని అంగన్‌వాడి కేంద్రాల ఆధ్వర్యంలో ఘనంగా తల్లిపాల వారోత్సవాలు నిర్వహించారు. ముర్రుపాల ప్రాధాన్యత, అంగన్ వాడిల్లో లభ్యమైయ్యే పోషకాహారాలు, బాలామతంపై వివరించారు. కిశోర బాలికలకు కిశోరామృతం అందించారు.14 నుంచి 18 సంవత్సరాల పిల్లలకు ఒక్కొక్కరికి 3కిలోలన్నర కిశోరామృతం అందిస్తారని ఆమె తెలిపారు. అంగన్‌వాడి టీచర్లు ప్రమిలా, రమాదేవి, లక్ష్మీ, ఆశాలు, ఆయాలు,తదితరులు పాల్గొన్నారు.

సీఎం కేసీఆర్‌ను మర్యాద పూర్వకంగా కలిసిన ఆరూరి, దాస్యం



నవతెలంగాణ-హన్మకొండ

గురువారం నుండి శాసనసభ సమావేశాలు ప్రారంభమైన నేపథ్యంలో ప్రభుత్వ చీఫ్‌విప్ దాస్యం వినయ్ భాస్కర్, వర్ధన్న పేట శాసనసభ్యులు ఆరూరి రమేష్‌లు శాసనసభ ప్రాంగణంలో ముఖ్యమంత్రి కేసీఆర్‌ను మర్యాదపూర్వకంగా కలిసి పుష్ప గుచ్ఛం అందించారు. రాష్ట్ర రైతులకు లక్ష రూపాయలు రుణ మాఫీ గురువారం నుండి ప్రారంభించిన సందర్భంగా వర్ధన్నపేట, హనుమకొండ జిల్లా రైతుల పక్షాన కృతజ్ఞతలు తెలిపారు.

వృద్ధురాలైన అత్తను ఇంటి నుండి గెంటేసిన ప్రభుత్వ ఉపాధ్యాయురాలు

నవతెలంగాణ-కాశిబుగ్గ



కష్టపడి కట్టుకున్న ఇంట్లో నుంచి తన కోడలు బయటికి వెళ్లగొట్టి తాళం వేసుకుందని తిరిగి తన ఇల్లు తనకు ఇప్పించాలని గురువారం దామెర లక్ష్మి (75) అనే వృద్ధురాలు వేడుకుంది. దామెర లక్ష్మి తెలిపిన వివరాల ప్రకారం ఏనుమాముల వ్యవసాయ మార్కెట్ సమీపంలోని సుందరయ్య నగర్ కు చెందిన లక్ష్మి తన ఒక్కగానొక్క కొడుకు దామెర ప్రసాద్‌ను కూలిపని చేస్తూ చదివించి ప్రభుత్వ ఉపాధ్యాయుడిగా చేసింది. ప్రసాద్‌కు ఉపాధ్యాయురాలైన నాగవెల్లి పద్మతో వివాహం జరిగింది. 2018లో ప్రసాద్ మృతిచెందాడు. నాటి కోడలు తనను పట్టించుకోవడంలేదని లక్ష్మి ఆరోపించారు. సుందరయ్య నగర్‌లో తాను కష్టపడి తనకు ఉన్న ప్లాటులో రేకుల షెడ్డు వేసుకుని నివసిస్తున్నానని ఇటీవల రెండు రోజుల క్రితం కోడలు పద్మ త నను ఇంట్లో నుంచి గెంటివేసి తాళం వేసుకుందని విలపించింది.

ద్విచక్ర వాహనాల దొంగ అరెస్ట్

నవతెలంగాణ-కమలాపూర్



8 ద్విచక్ర వాహనాలు దొంగలించిన బాల నేరస్తుడు అరెస్టు చేసినట్లు కాజీపేట ఏసిపి డేవిడ్‌రాజు తెలిపారు. గురువారం పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం గూడూరు గ్రామానికి చెందిన మైనర్ బాలుడు వివిధ ప్రదేశాలలో దొంగలించిన ద్విచక్ర వాహనాలను పోలీసులు పట్టుకొని స్వాధీనం చేసుకున్నారు. మండల కేంద్రం లోని గూడూరు క్రాస్ వద్ద గురువారం వాహనాలు తనిఖీ చేస్తున్న క్రమంలో, అనుమానస్పదంగా బైక్ పై వెళ్తున్న బాలుడిని అదుపులోకి తీసుకొని విచారించగా గత కొంతకాలంగా వివిధ ప్రదేశాలలో ద్విచక్ర వాహనాలను దొంగలించినట్లు తెలుపగా, పోలీసులు అట్టి వాహనాలను స్వాధీనం చేసుకుని బాలుని అదుపులోకి తీసుకున్నారు. బాలునిపై వివిధ పోలీస్ స్టేషన్లో ఐదు కేసులు నమోదైనట్లు తెలిపారు. కమలాపూర్ పోలీస్ స్టేషన్ లో రెండు కేసులు నమోదు చేస్తున్నట్లు ఎసిపి డేవిడ్ రాజు వెల్లడించారు. బాలున్ని కోర్టులో హాజరు పరుచనున్నట్లు తెలిపారు. వాహనాలను పట్టుకోవడానికి కృషిచేసిన ఎస్ఐ సతీష్, చరణ్, కానిస్టేబుల్ సురేందర్ ను అభినందించారు. ఈ కార్యక్రమంలో సిఐ సంజీవ్, ఎస్సై సీమ ఫర్విన్, సిబ్బంది పాల్గొన్నారు.

తల్లిపాలు అమృతంతో సమానం

నవతెలంగాణ-ఆత్మకూర్



తల్లి పాలు బిడ్డకు అమృతంతో సమానమని ఎంతో శ్రేష్టమైనవని అక్కంపేట అంగన్వాడీ టీచర్లు గోనె హైమావతి, డి.కల్పన, ఎస్.అనిత అన్నారు. తల్లి పాల వారోత్సవాలలో భాగంగా ఆత్మకూర్ మండలం అక్కంపేటలోని అంగన్వాడీ కేంద్రంలో గురువారం ఇట్టి కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా అంగన్వాడి టీచర్లు మాట్లాడుతూ పుట్టిన ప్రతి బిడ్డ తల్లిపాల ద్వారానే ఆరోగ్యంగా ఉంటారని, తల్లిపాలలోనే అన్ని రకాల ప్రోటీన్లు పోషక పదార్థాలు ఉంటాయన్నారు. గర్భిణీలకు, బాలింతలకు ముర్రుపాలు, తల్లి పాల ప్రాధాన్యత గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో స్కూల్ హెడ్మాస్టర్ ఎడ్ల ఉపేందర్‌రెడ్డి, అంగన్వాడీ టీచర్లు, టిఎన్జిఓఎస్ హన్మకొండ జిల్లా కార్యదర్శి హైమావతి,ఎస్.అనిత,డి.కల్పన, ఏఎన్ఎం లోరా, ఆశాలు మరియు, వసంత, మాధవి, అంగన్వాడి ఆయాలు యాదమ్మ, స్వరూప రాణి, సంధ్యారాణి పాల్గొన్నారు.

ఎస్‌బీఎం అమలుపై కేంద్రం బృందం పర్యటన

నవతెలంగాణ-శాయంపేట



మండలంలోని నేరేడుపల్లి, గోవిందాపూర్ గ్రామపంచాయతీ పరిధిలో స్వచ్ఛ సర్వేక్షన్ గ్రామీణ్ పథకం అమలుపై కేంద్ర బృందం టీం సభ్యులు గురువారం సందర్శించి తనిఖీలు చేశారు. స్వచ్ఛ భారత్ మిషన్ సూపర్వైజర్ శ్రీనివాస రావు, టీం లీడర్ ప్రవళిక గోవిందపూర్‌లో సందర్శించి పరిశీలించగా, నేరేడుపల్లెలో ఎస్బిహెచ్ టీంలీడర్ వినీత పర్యవేక్షించారు. గ్రామంలోని డంపిం గ్ యార్డ్, వ్యక్తిగత మరుగుదొడ్లు, ఇంకుడు గుంతలను, గ్రామపంచాయతీ కార్యాలయాలను, అంగన్వాడీ కేంద్రాలను, హెల్త్ సబ్ సెంటర్ లలో పరిశుభ్రతను పరిశీలించారు. వ్యక్తిగత మరుగుదొడ్లు సక్రమంగా వినియోగిస్తున్నారా అని కుటుంబ యజమాలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఈసీ డిఆర్డిఏ శ్రీధర్, ఐఈసి కన్సల్టెంట్ సంపత్, ఎంపీడీవో ఆమంచ కృష్ణమూర్తి, ఎంపీవో రంజిత్ కుమార్, ఏపీఓ కీర్తిఅనిత, సర్పంచులు బైరి శ్రీనివాస్, ఆకుతోట రాజేష్, పంచాయతీ కార్యదర్శి రాయికంటి రాజు, టెక్నికల్ అసిస్టెంట్లు, ఫీల్డ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

నిరుపేద కుటుంబానికి ఆర్థిక చేయూత

నవతెలంగాణ-శాయంపేట



నిరుపేద కుటుంబానికి చెందిన ఆటో డ్రైవర్ అనారోగ్యంతో బాధపడుతూ మరణించగా కుటుంబ పరిస్థితి తెలుసుకున్న నెక్స్ జనరేషన్ యూత్ సభ్యులు స్పందించి రూ.15 వేల ఆర్థిక సహాయం అందించి ఆ కుటుంబానికి చేయూతనిచ్చారు. మండలంలోని ప్రగతిసింగారంకు చెందిన ముసుకుంట్ల రణధీర్ ఆటో నడుపుతూ కుటుంబాన్ని పోషించుకుంటున్నాడు అతనికి భార్య, మూడు నెలల పసిపాప కలదు. రణధీర్ అనారోగ్యంతో బాధపడుతూ బుధవారం సాయంత్రం మరణించాడు. అతని కుటుంబ పరిస్థితిని తెలుసుకున్న గ్రామ నెక్స్ జనరేషన్ యూత్ సభ్యులు స్పందించి ఆ కుటుంబానికి రూ.15వేలు నగదు ఆర్థిక సహాయం అందించారు. నిరుపేద కుటుంబానికి చేయూతనిచ్చిన యూత్ సభ్యులను స్థానిక సర్పంచ్ పోతు సుమలత రమణారెడ్డి అభినందించారు. యూత్ సభ్యులను స్ఫూర్తిగా తీసుకొని దాతలు ఎవరైనా ముందుకు వచ్చి నిరుపేద కుటుంబానికి సహాయం అందజేసి ఆ కుటుంబానికి ఆర్థిక తోడ్పాటు అందించాలని కోరారు.

ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణమే లక్ష్యంగా ముందుకు



జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవంలో
కలెక్టర్లు ప్రావీణ్య, సిక్తాపట్నాయక్



నవతెలంగాణ-మట్టెవాడ

జాతీయ నులి పురుగుల నివారణ దినోత్సవంలో వరంగల్ జిల్లా కలెక్టర్ ప్రావిణ్య చేతుల మీదుగా నట్టల నివారణ మాత్రలను పంపిణీ కార్యక్రమాన్ని గురువారం ప్రారంభించారు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో జిల్లా వైద్య అధికారి డాక్టర్ కాజీపేట వెంకటరమణ పర్యవేక్షణలో గురువారం నగరంలోని ఫోర్ట్ వరంగల్‌లోని ఆరేల్లి బుచ్చయ్య ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో జిల్లా వైద్య అధికారితో కలిసి లాంఛనంగా పిల్లలకు మాత్రలు వేశారు. విద్యార్థులకు నులిపురుగుల కార్యక్రమంపైవిద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆమె మాట్లాడుతూ ఏడాది నుండి 19 ఏళ్ల వయసు గల పిల్లలందరూ తప్పకుండా ఆల్బెండజోల్ మాత్రలు విధిగా వేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా జిల్లాలో 1,91,380 మంది పిల్లలకు, జిల్లా పరిధిలో ఉన్న అన్నిపాఠశాల్లో, కళాశాలలో,అంగన్వాడి కేంద్రంలోని హాస్టల్లో పిల్లలకు, వైద్య ఆరోగ్యశాఖ వివిధ శాఖల సమన్వయంతో ఈమాత్రలు వేస్తారని అన్నారు. ఈ సదవకాశాన్ని పిల్లల తల్లిదండ్రులు ఉపయోగించుకోవాలని ఏ కారణాల చేతైనా డిఎంఅండ్‌హెచ్ఓ మాట్లాడుతూ పిల్లలు తీసుకునే ఆహారాన్ని నులి పురుగులు తిని రక్తహీనతకు దారితీస్తాయన్నారు. ఆహారం తినే ముందు, మలవిసర్జన అనంతరం సబ్బుతో చేతులను ,కాళ్ళను శుభ్రమైన నీటితో కడగాలని, బహిర్గత ప్రదేశాల్లోలో మలవిసర్జన చేయరాదని,వారంలో రెండు సార్లు చేతి గోర్లను కత్తిరించుకోవాలని, వ్యక్తిగత, పరిసరాల పరిశుభ్రతపాటించాలన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ ఉమా దామోదర్ యాదవ్, ఎస్ఎంసి ఛైర్‌పర్సన్ గూడూరు గీత, జిల్లాయుమినైజేషన్ ఆఫీసర్ డాక్టర్ మధుసూదన్, డిప్యూటీ డిఎంహెచ్ఓ డాక్టర్‌గోపాలరావు, డీఈవో వాసంతి, వైద్యాధికారి డిప్యూటీ డెమో, ప్రతాపగిరి ప్రసాద్, డిపిఓ అర్చన, ప్రధానోపాధ్యాయులు,ఉపాధ్యాయులు, ఆరోగ్య కార్యకర్తలు ఆశా కార్యకర్తలు పిల్లలు పాల్గొన్నారు.

ఆరోగ్యకరమైన అలవాట్లు అలవర్చుకోవాలి

హనుమకొండ చౌరస్తా : ఎదుగుతున్న పిల్లలు మంచి ఆరోగ్యకరమైన అలవాట్లు అలవర్చుకోవాలని, పరిసరాల పరిశుభ్రత, చేతుల శుభ్రత, శారీరక శుభ్రతతో పాటు మంచి ఆహారపు అలవాట్లు పాటించినప్పుడు వారు ఆరోగ్యంగా ఉండడంతో పాటు చదువుపై శ్రద్ధ చూపగలుగుతారని హనుమకొండ జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ సూచించారు. గురువారం జాతీయ నులిపురుగుల దినోత్సవం కార్యక్రమాన్ని హనుమకొండలోని లష్కర్ బజార్ బాలికల ఉన్నత పాఠశాలలో ప్రారంభించారు.

ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ నులిపురుగుల వల్ల పిల్లల్లో ఏర్పడే ఆరోగ్య సమస్యలు దానివల్ల వారి చదువుపై ప్రభావాన్ని దష్టిలో పెట్టుకొని ఈ కార్యక్రమాన్ని దేశమంతట క్రమం తప్పకుండా నిర్వహిస్తున్నారని అందువల్ల సత్ఫలితాలు వస్తున్నాయన్నారు. పిల్లల్లో రక్తహీనత లోప నివారణ, పోషకాహార లోపం, ఎదుగుదల లోపం, ఏకాగ్రత లోపంవంటివి తగ్గుముఖం పట్టాయన్నారు. జిల్లాలోని అన్ని ప్రభుత్వ విభాగాలు, ప్రజాప్రతినిధుల భాగస్వామ్యంతో కార్యక్రమం విజయవంతం చేసేందుకు ఏర్పాట్లు చేశామని 2,33,500 మంది 1 నుండి 19 ఏళ్ల పిల్లలకు ఈ ఆల్బెండజోల్ మాత్రలు ఇవ్వడం జరుగుతుందన్నారు. 1600 ల మంది వైద్య ఆరోగ్య సిబ్బంది, అంగన్వాడి కార్యకర్తలు ఈ కార్యక్రమంలో పాల్గొంటురన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ చెన్నం మధు మాట్లాడుతూ పిల్లలు ఆరోగ్యంగా ఉంటేనే చదువులో రాణించగలరన్నారు. జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారి డాక్టర్ సాంబశివరావు మాట్లాడుతూ ఈరోజు వేయించుకోలేకపోయిన వారికి ఈనెల 10న మాప్ అప్ రౌండ్ లో ఈ మాత్రలు వేయనున్నట్లు తెలిపారు.

ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ చెన్నం మధు, డిఎంహెచ్ఓ డాక్టర్ బి సాంబశివరావు, జిల్లా సంక్షేమ అధికారి మధురిమ, డిఐఓ డాక్టర్ గీతాలక్ష్మి, డిటిసిఓ డాక్టర్ హిమబిందు, పాఠశాల ప్రభుత్వ ఉపాధ్యాయురాలు శ్రీమతి శైలజ, డెమో వి. అశోక్ రెడ్డి, వైద్యాధికారి డాక్టర్ తేజస్విని, పిహెచ్ఎన్ శ్రీమతి ప్రేమలత, ఐసిడిఎస్ సూపర్వైజర్లు, పాఠశాల టీచర్లు, హెచ్ఈఓ రమేష్, సూపర్వైజర్లు శ్రీనివాస్, బజీలీసమ్మ, హెల్త్ అసిస్టెంట్ రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

ఎట్టకేలకు న్యూ శాయంపేట రోడ్డు పనులకు మోక్షం

'నవతెలంగాణ' ఎఫెక్ట్

నవతెలంగాణ-హన్మకొండ



గత రెండేళ్లుగా పెండింగ్‌లో ఉన్న న్యూశాయంపేట ప్రధానరోడ్డు పనులు గురువారం ప్రారంభమయ్యాయి. 'నవతెలంగాణ'లో అభివృద్ధికి ఆమడ దూరంలో న్యూ శాయంపేట కథనానికి అధికారులు స్పందించారు. ప్రధానంగా స్థానిక కార్పొరేటర్ మామిండ్ల రాజు పట్టుదలతో న్యూ శాయంపేట జంక్షన్‌నుండి రైల్వేగేట్ వరకు గురువారంస్వయంగా ప్రారంభించారు. గత ఏడాది జూలైలోనే ప్రభుత్వ చీఫ్ విప్ దాస్యం వినయ్‌భాస్కర్, మేయర్ గుండు సుధారాణిలతో కలిసి రూ.1.50 కోట్ల ఖర్చుతో ఈ రోడ్డు పనులకు శంకుస్థాపనచేశారు. కానీకాంట్రాక్టర్ వంశీకృష్ణ నిర్లక్ష్యంతో ఆల స్యం అవుతున్నాయని గ్రహించిన కార్పొరేటర్ గత ప్రజావాణిలో అతనిని బ్లాక్ లిస్టులో పెట్టాలని మున్సిపల్ కమిషనర్‌కు ఫిర్యాదుచేశారు. స్థానిక కార్పొరేటర్, అధికారుల ఒత్తిడితో కాంట్రాక్టర్ వంశీకష్ణ గురువారం రోడ్డు పనులు ప్రారంభించడంతో న్యూ శాయంపేట వాసులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

వరద బాధితులకు నిత్యావసర వస్తువుల పంపిణీ



నవతెలంగాణ-మట్టెవాడ

ఇటీవల కురిసిన అకాల భారీ వర్షాల వల్ల హంటర్‌రోడ్, హన్మకొండలోని శ్రీ అభయాంజనేయస్వామి కాలనీలోకి వరదలు వచ్చి తీవ్ర నష్టం కల్గించాయి. కాలనీలోని చాలా ఇళ్ళలోకి వరద నీరు చేరి, ఇళ్ళలోని అన్ని వస్తువులు పాడైపోయి అపార నష్టం కల్గినది. కాలనీలో రెండు రోజులు వరద నీరు ఉండటం వల్ల దుర్గంధభరితంగా కాలనీ ప్రజలు తీవ్ర అవస్థకు గురైనారు. ఈ సందర్భంగా కాలనీ కమిటీ అధ్యక్షులు పేరూరి శ్రీధర్‌రావు, ప్రజాప్రతినిధులకు, ఎమ్మెల్యే దృష్టికి, ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువెళ్లారు. బొందివాగు నాలా ద్వారా వరద నీరు కాలనీలోకి బాగాచేరాయి. ఇంజనీరిర్ అధికారుల లోపం వల్ల బొందివాగు నీరువచ్చే చోట షట్టర్స్ నిర్మించకపోవడం వల్లనే ఈ వరద నీరు చేరి అపార నష్టం కల్గించినది. ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్ళగానే సమగ్ర చర్యలు చేపడతామని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా శ్రీ అభయాంజనేయస్వామి కాలనీ కమిటీ కార్యవర్గం బాధిత కుటుంబాలను సందర్శించి పరామర్శించారు. పూర్తిగా నష్టపోయిన కుటుంబాలకు తాత్కాలికంగా బియ్యం, పప్పులు, నూనెపాకెట్ తదితర నిత్యావసర వస్తువులు ఒక్కొక్క కుటుంబానికి ఒకకిట్ చొప్పున పంపిణీచేశారు.

ఈ కార్యక్రమంలో శ్రీ అభయాంజనేయస్వామి కాలనీ కమిటీ అధ్యక్షులు పేరూరి శ్రీధర్‌రావు, ప్రధానకార్యదర్శి బోయినపెల్లి దేవేందర్‌రావు, కోశాధికారి వోమా ప్రకాష్, జాయింట్ సెక్రటరీలు కత్తి రమేష్, తుమ్మ పిచ్చిరెడి, వైస్ ప్రెసిడెంట్ వంకంటి భద్రయ్య, ఆర్గనైజర్ సెక్రటరీ మర్రి రాజేశ్వర్‌రావు, సిహెచ్ మాధురి, పొలాడి మహేందర్‌రావు, గాలి విద్యాసాగర్‌రావు, మురళీధర్‌రావు, ఎండి.ఖాలిద్, సత్తార్, విక్రమ్‌రావు,శ్రీనివాస్ పాల్గొన్నారు.

స్కై యాజమాన్యంపై కేసు నమోదు చేయాలి

యూఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి మాలోతు రాజేశ్‌నాయక్



నవతెలంగాణ-హన్మకొండ

ఎలాంటి అనుమతులు లేకుండా హన్మకొండలో స్కై స్కూల్ పేరుతో పాఠశాల నడుపుతున్న యజమాన్యం పై కేసు నమోదు చేయాలని డిమాండ్ చేస్తూ హన్మకొండ యూఎస్ఎఫ్ఐ జిల్లా కమిటి ఆధ్వర్యంలో గురువారం స్కై స్కూల్ యాజమాన్యం దిష్టిబొమ్మను అంబేద్కర్ చౌరస్తాలో దగ్ధం చేశారు. అనంతరం జిల్లా కార్యదర్శి మాలోతు రాజేష్ నాయక్ మాట్లాడుతూ విద్యా సంవత్సరం ప్రారంభమై నెలలు గడుస్తున్న ఇప్పటివరకు ఎలాంటి ప్రభుత్వ అనుమతులు లేకుండా స్కై స్కూల్ పేరుతో పాఠశాల నడుపుతున్న కానీ జిల్లా విద్యాధికారులు ఎందుకు స్పందించడం లేదని ప్రశ్నించారు. అనేక దఫాలుగా ఫిర్యాదులు చేస్తున్నప్పటికీ ఆ పాఠశాలపై చర్య తీసుకుపోవడంలో ఆంతర్యం ఏమిటని ఒక పాఠశాల పేరుతో స్కై యాజమాన్యం అండర్ ది అని పేరు పెట్టుకోవడం ఏమిటీ అని ప్రశ్నించారు. ఏ జీవో ప్రకారం అలా పేర్లు పెట్టుకోవచ్చు యజమాన్యం విద్యాధికారులు చెప్పాలని డిమాండ్ చేశారు. ఎలాంటి అనుమతులు లేవని తెలిసినప్పటికీ విద్యాధికారులు ఎందుకు చర్యలుతీసుకోవడం లేదు అని ప్రశ్నించారు. యజమాన్యంతో అధికారులు కుమ్మక్కై కాలయాపన చేస్తున్నారని మండిపడ్డారు. దీనిపై కలెక్టర్ తక్షణమే స్పందించి స్కై స్కూల్ ను సీజ్ చేయాలని, యజమాన్యం పై కేసు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. విద్యార్థులకు తల్లిదండ్రులకు న్యాయం చేయాలని కోరారు. లేనిపక్షంలో ఆందోళన చేస్తామని హెచ్చరించారు.

ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు హరీష్, జిల్లా నాయకులు రాకేష్, యశ్వంత్, సాహిత్, అభిలాష్, రాకేష్, మహేష్, రాము తదితరులు పాల్గొన్నారు.

టీఎన్జీవోల ఉద్యోగుల హౌసింగ్ సొసైటీ అవినీతి అక్రమాలను ప్రభుత్వం సమర్థిసుందా ?

రాష్ట్ర రిటైర్డ్ టీచర్ అండ్ ఎంప్లాయిస్ ఆఫ్ బీజేపీ సెల్ కో-చైర్మన్ తిరునగరి ప్రభాకర్

నవతెలంగాణ-హనుమకొండ

నేడు అసెంబ్లీలో ముఖ్యమంత్రిని టీఎన్జీవో, టీజీవో సంఘాల ప్రతినిధులు కలిసి పీఆర్సీ తదితర సమస్యలపై చర్చించినట్లు తెలియజేసే సందర్భంలో పీఆర్సీ- ఐఆర్, వైద్య సేవల గురించి రేపు అసెంబ్లీలో ముఖ్యమంత్రి ప్రకటిస్తారని తెలపడం సంతోషకరమని కానీ ఈ పీఆర్సీ ముసుగులో గతంలో వందల కోట్లు అవినీతికి, అక్రమాలకు నిలయంగా ఉన్న గచ్చిబౌళీ టీఎన్జీవోస్ హౌసింగ్ సొసైటీలోని ఇండ్ల ప్లాట్లను క్రమబద్ధీకరిస్తామని, వారం రోజుల క్రితం కేటీఆర్ , నేడు కేసీఆర్ ప్రకటించడం విడ్డూరంగా ఉందని రాష్ట్ర రిటైర్డ్ టీచర్ అండ్ ఎంప్లాయిస్ ఆఫ్ బీజేపీ సెల్ కో-చైర్మన్ తిరునగరి ప్రభాకర్ అన్నారు. సదరు హౌజింగ్ సొసైటీలో అనర్హులైన వారికి ప్లాట్లు కేటాయించడం, మొత్తంగా దానిని ఒక రియల్ ఎస్టేట్ దందాగా మార్చుకున్న సొసైటీపై గత ప్రభుత్వాలు వేసిన విచారనలో, అక్రమాలు నిజమేనని తేల్చినా కూడా, వాటికి లెక్కలోకి తీసుకోకుండా, సదరు సొసైటీ చైర్మన్ అధికారపార్టీ కండువా కప్పుకుంటేనే దాసుడి తప్పులు దండంతో సరి అన్న సామెతను నిజం చేయడానికి, నేడు గచ్చిబౌళీ టీఎన్జీవో ఇండ్ల ప్లాట్లను రెగ్యులరైజ్ చేస్తే, ప్రభుత్వం కోట్లాది రూపాయల అవినీతి అక్రమాలను సమర్థించినట్లు అవుతుందని, ఇది సరైన చర్యకాదని, ఈ చర్య పట్ల బీజేపీ రిటైర్డ్ ఎంప్లాయిస్ అండ్ టీచర్స్ సెల్ పక్షాన తీవ్రంగా నిరసిస్తున్నామన్నారు. హౌసింగ్ సొసైటీ పాలక వర్గాన్ని రద్దుచేసి, సీనియర్ ఐపిఎస్ అధికారిని స్పెషల్ ఆఫీసర్‌గా నియమించి సరి చేయాలని డిమాండ్ చేశారు. కేంద్రం జోక్యం చేసుకుని గచ్చిబౌళీ టీఎన్జీవో హౌసింగ్ సొసైటీపై సీబీఐ విచారణకు ఆదేశించాలని డిమాండ్ చేశారు.

కష్టాల్లో ఉన్న వరద బాధితులకు అండగా నిలుద్దాం

సీపీఎం వరంగల్ జిల్లా కార్యదర్శి చింతమల్ల రంగయ్య









నవతెలంగాణ-మట్టెవాడ

ప్రజలు కష్టాల్లో ఉన్నారంటే మొట్టమొదటిగా ముందుకు వచ్చి ప్రజల కష్టాల కోసం పోరాడే మొట్టమొదటి పార్టీ సీపీఎం పార్టీ అని వరంగల్ జిల్లా కార్యదర్శి చింతమల్ల రంగయ్య అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా వచ్చిన వరదల బీభత్సానికి నిరాశ్రయులైన వరద బాధితులను ఆదుకునేందుకు సిపిఎం రాష్ట్ర కమిటీ ఇచ్చిన పిలుపు మేరకు రామన్నపేట ఏరియా కమిటీ ఆధ్వర్యంలో సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు ఆరూరి కుమార్ అధ్యక్షతన నిర్వహించిన వరదబాధితుల సహాయం కోసం విరాళాల సేకరణ కార్యక్రమానికి గురువారం ముఖ్య అతిథిగా విచ్చేసిన ఆయన సిపిఎం కార్యకర్తలతో కలిసి ఇల్లిల్లు తిరుగుతూ వాణిజ్య సముదాయాల వద్దకు వెళ్తూ వరద బాధితుల కష్టాలను తెలియజేస్తూ ప్రజల వద్ద 17986 రూపాయల విరాళాలు సేకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజ సమస్యల పరిష్కారానికి పోరాటం చేయడంతో పాటు ప్రకతి వైపరీత్యాల వల్ల నష్టపోయిన ప్రజల కోసం కూడా సిపిఎం ముందడుగు వేస్తుందని అన్నారు. అందులో భాగంగా రాష్ట్రవ్యాప్తంగా కురిసిన భారీ వర్షాల కారణంగా సర్వస్వం కోల్పోయిన బాధితుల కోసం వారికి మనందరం తోడుగా ఉన్నామనే భరోసాను కల్పిస్తూ చేయూత అందించాల్సిన బాధ్యత వరంగల్ జిల్లాలోని ప్రతిపౌరుల పైన ఉన్నదన్నారు. జిల్లా వ్యాప్తంగా పలు కాలనీలు నీటిలో మునిగిపోయి ఐదు రోజులపాటు ప్రజలు నరక యాతన అనుభవించారని కనీసం తినడానికి తిండి లేక త్రాగడానికి మంచినీరు దొరక్క ప్రజలు అల్లాడిపోయారని వారు కోల్పోవడానికి కొన్ని నెలలు పడుతుందని ఆవేదన చెందారు. సర్వం కోల్పోయిన వారికి ప్రభుత్వాలు సహాయం అందించకపోవడం సిగ్గుచేటని ఇంత పెద్ద విపత్తు జరిగి రాష్ట్రంలో ప్రజలు నష్టపోయిన కేంద్రంలోని బిజెపి సర్కారు నష్టాన్ని అంచనా వేయకపోవడం తెలంగాణ ప్రజలపై వారికి ఉన్న ప్రేమ తెలియజేస్తుందని అన్నారు ఓట్లు, నోట్లు మాత్రమే కనిపిస్తాయని రాష్ట్రంలో ఇంత విపత్తు జరిగి ప్రజలు కోలుకో లేకుండా ఉన్న కేంద్రంలోని, బీజేపీ రాష్ట్రంలోని ప్రభుత్వాలకు చీమ కుట్టినట్టుగా లేదన్నారు. ప్రభుత్వాలు వరద బాధితుల సహాయ నిధి కోసం 500 వందల కోట్ల రూపాయల నిధి అయిన ప్రకటించలేదని కనీసం ఇకనైనా స్పందించి రూ.2వేల కోట్లు ప్రకటించి అందజేయాలని డిమాండ్ చేశారు. కాలనీలలో పునరుద్ధరణ పనులు చేయడానికి సిపిఎం కార్యకర్తలు అందుబాటులో ఉండి శ్రమదానం చేయడానికి సిద్ధంగా ఉంటారని ఏ సమయంలో అయినా సహాయ సహకారాలు అందిస్తారని అన్నారు. ఈ కార్యక్రమంలో బాష్పాక సంగీత, పులుమాటి శివ, మడిపోజు అనిల్, గూడూరు విజయ్ కుమార్, హేమలత, రేష్మ, బిక్షపతి, సుమలత, దేవి, మల్లేశ్వరి,స్వర్ణలత, రాజేష్, రాజేందర్, హరీష్, శంకర్ మొగిలి, రాజు తదితర మహిళలు పాల్గొన్నారు.

రంగసాయిపేట ఏరియా కమిటీ

ఇటీవల కురిసిన వర్షాలతో జిల్లాల్లో వరదల బీభత్సానికి ప్రజలు సర్వస్వం కోల్పోయి మంచినీరు ఆహారనికి ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని మానవత దక్పథంతో ప్రతి ఒక్కరూ ముందుకు వచ్చి వరద బాధితులను అందుకోవాలనే సిపిఎం పార్టీ రాష్ట్ర కమిటీ యిచ్చిన పిలుపుమేరకు గురువారం రంగసాయిపేట ఏరియా కమిటీ ఆధ్వర్యంలో 4 బృందాలుగా వెళ్లి ప్రజల సహకారంతో వరద బాధితుల కోసం రూ.9015ల నిధిని సేకరించారు. ఈ సందర్భంగా ఏరియా కార్యదర్శి మాలోతు సాగర్ మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా ప్రకతి విపత్తు తలెత్తి వరదల్లో తెలంగాణ వ్యాప్తంగా పలు జిల్లాల్లో ప్రజలు సర్వస్వం కోల్పోయి వీధిన పడ్డారని అన్నారు. ఇలాంటి విపత్తు సమయంలో ప్రతి ఒక్కరూ తమ మానవత్వాన్ని చాటుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో గణేపాక ఓదెలు, మాలోతు ప్రత్యూష, మన్సూర్ జ్యోతి, ఉసిల్ల కుమార్, గజ్జ చందు, వెలుగు మాదవి, లావణ్య , ఉపేందర్, ఉసిల్ల దీప, చరణ్, మల్లయ్య, ఉదయశ్రీ ,రాజేష్, శామీనా,మౌనిక, వర్కలా రాజు,అనీల్, తదితరులు పాల్గొన్నారు.

ఖిలా వరంగల్ ఏరియా కమిటీ ఆధ్వర్యంలో...

వరద ముంపు ప్రాంత ప్రజలకు ఖిలా వరంగల్ సీపీఎం ఏరియా కమిటీ ఆధ్వర్యంలో గురువారం పోస్టాఫీస్ సెంటర్‌లో షాపుల వారిగా విరాళాల సేక రించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యు రాలు నలిగంటి రత్నమాల మాట్లాడుతూ మొన్న కురిసిన వర్షాల వల్ల అధిక సంఖ్యలో ప్రజలు ముంపునకు గురైచాలా అవస్థలు పడ్డారన్నారు. నగరంలో అనేకరోడ్లు నిండి పోయినయని గుడిసె ప్రాంతాలు మొత్తం నీటిలో మునిగిపోయాయని ఖిలా వరంగల్ ఏరియాలోని మైసయ్య నగర్ శివనగర్ రామ సురేందర్ నగర్ 34 ,35 డివిజన్లు పూర్తిగా చెరువులు తలపించేలా తయారైనయని తెలిపారు. అనేకమంది ఆర్థికంగా మొత్తం వస్తువులన్నీ నీళ్లపాలై చాలా ఇబ్బందులు పడుతున్నారని వారికి చేదోడు వాదోడుగా ఉండాలనే ఉద్దేశంతో సిపిఎం పార్టీ ఈ విరాళాల సేకరణ కార్యక్రమం చేపట్టిందని ప్రజలందరూ తమ వంతు ఆర్థిక సహాయం అందించగలరని కోరారు. ఈ కార్యక్రమంలో పార్టీ ఏరియా నాయకులు వలదాసు దుర్గయ్య, ఆవుల ఉదయ్ కుమార్, భైరపాక భవాని, ములుగు రవిలు పాల్గొన్నారు.

కాశిబుగ్గ ఏరియా కమిటీ ఆధ్వర్యంలో...

నవతెలంగాణ-కాశిబుగ్గ

కాశిబుగ్గ : ఇటీవల కురిసిన భారీ వర్షాలకు నష్టపోయిన కుటుంబాలను ప్రభుత్వం ఆదుకోవాలని సిపిఐ (ఎం) కాశిబుగ్గ ఏరియా కమిటీ కార్యదర్శి మహమ్మద్ బషీర్ డిమాండ్ చేశారు. గురువారం ఎంహెచ్‌నగర్-2లో సిపిఎం ఆధ్వర్యంలో చేపట్టిన వరద బాధితులకు సహాయ నిధి సేకరణను బషీర్ ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇటీవల కురిసిన భారీ వర్షాలతో లోతట్టు ప్రాంతాలు పూర్తిగా నీటి మునిగాయని అన్నారు. వరంగల్ నగరంలో పేద ప్రజలు వేసుకున్న గుడిసెల్లోకి వర్షపు నీరు రావడంతో ఇంట్లో నిత్యవసర సరుకులు, బట్టలు సర్వం కోల్పోయిన బాధితులు ప్రభుత్వ సహాయం కోసం ఎదురు చూస్తున్నారని అన్నారు. బాధిత కుటుంబాలకు తమ వంతు సహాయంగా సిపిఎం ఆధ్వర్యంలో నిధులు సేకరిస్తున్నట్లు తెలిపారు. ప్రభుత్వం వెంటనే గుడిసె వాసులందరికీ పట్టాలిచ్చి డబుల్ బెడ్‌రూమ్ ఇండ్లు నిర్మించి ఇవ్వాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ అధికారులు తక్షణమే ఆయా కాలనీలలో సర్వే నిర్వహించి నూతన సీసీ రోడ్లు, డ్రైనేజ్ కాలువలు నిర్మించాలని లేనియెడల సిపిఎం ఆధ్వర్యంలో గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ కార్యాల యాన్ని ముట్టడిస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో సిపిఎం పార్టీ నాయకులు జన్ను సురేష్, దిడ్డి సుమన్, వట్టి కల్పన, రమేష్, సంగీత, సుమలత, రాజేశ్వరి, సమర్పణ, సమ్మక్క, కనకలక్ష్మి, ఉమాదేవి, సంధ్య, హసీనా, రజిత, కళ్యాణి, శైలజ, హైమా, తదితరులు పాల్గొన్నారు.

కాజీపేట మండల కమిటీ ఆధ్వర్యంలో...

కాజీపేట : ఇటీవల కురిసిన భారీ వర్షాల కారణంగా వరంగల్ నగరంలో ఇంట్లో నీట మునిగి ప్రజలు సర్వం కూలిపోగా బాధితులకు సాయ సహకారాలు అందించడం కొరకు సిపిఎం కాజీపేట మండల కమిటీ ఆధ్వర్యంలో గురువారం విరాళాలు సేకరించడం జరిగింది. ఈ సందర్భంగా మండల కార్యదర్శి తొట్ల మల్లేశం మాట్లాడుతూ ఇటీవల కురిసినవర్షాలకు సర్వం కోల్పోయి ఇల్లు కూలిపోయి తినడానికి తిండి బట్టల లేకుండా ఉన్నటువంటి పేదవారి సహాయం కోసం కాజీపేట సిపిఎం మండలకమిటీ ఆధ్వర్యంలో కాజీపేటలో విరాళాలు సేకరించడం జరిగిందన్నారు.

ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు ఓరుగంటి సాంబయ్య, జంపాల రమేష్, తిక్క సాంబయ్య, రాజేష్, నరసింహ, యాకుబ్, లలిత, రజిత, శాంతమ్మ, ఎలీషా, జ్యోతి, సునీత, ఎల్లమ్మ, సునీత యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

నియోజక వర్గంలో వంద పడకల ఆస్పత్రి మంజూరీ
సీఎం కేసీఆర్‌కు కృతజ్ఞతలు తెలిపిన ఎమ్మెల్యే డాక్టర్ రాజయ్య



నవతెలంగాణ-స్టేషన్‌ఘన్‌పూర్
నియోజకవర్గ ఆస్పత్రిలో మరిన్ని మెరుగైన సౌకర్యాలు కల్పించేందుకు చర్యలు ముమ్మరమయ్యాయి. ప్రస్తుతం ఇక్కడి 30 పడకల సౌకర్యం అందుబాటులో ఉండగా అదనంగా 100పడకల ఏర్పాటుకు రాష్ట్ర ప్రభుత్వం అనుమతినిచ్చింది. ఈమేరకు రాష్ట్ర ప్రభుత్వం జీవో నెం.432 ప్రకారం మంజూరీ విడుదల చేశారు. నియోజక వర్గ ప్రజల ఆరోగ్య నిమిత్తం వైద్య సేవలు అందించడం గర్వంగా ఉందని, సీఎం కేసీఆర్, వైద్య ఆరోగ్య శాఖ మంత్రి హరీష్‌రావులకు నియోజక వర్గ ప్రజల తరపున ఎమ్మెల్యే రాజయ్య కృతజ్ఞతలు తెలిపారు.

స్వర్ణనంది అవార్డు అందుకున్న రాజ్ కుమార్ శాస్త్రి



నవతెలంగాణ-జఫర్‌ఘడ్
మండలంలోని ఓబులాపూర్ గ్రామానికి చెందిన రాజ్‌కుమార్‌శాస్త్రి వాస్తు, జ్యోతిష్య పురోహితరత్న స్వర్ణనంది అవార్డును పంచాయతీరాజ్ శాఖామంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు చేతులమీదుగా అందుకున్నారు. మండలం ఓబులాపురం రామానుజన్ బ్రహ్మశ్రీ నంచర్ల రాజ్‌కుమార్‌శాస్త్రీ తెలంగాణ రాష్ట్ర భాషా సాంస్కృతిక శాఖవారి సౌజన్యంతో తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ ఉత్సవాలలో భాగంగా రవీంద్రభారతిలో నిర్వహించిన వాస్తు, జ్యోతిష్య పురోహితరత్న స్వర్ణనంది అవార్డుల ప్రధానోత్సవంలో బహుమతి ప్రధానం చేయడం జరిగిందని తెలిపారు.

రామచంద్రయ్య సంతాప సభకు తరలిరండి
సబ్ డివిజన్ కార్యదర్శి మోకాళ్ళ మురళీకృష్ణ



నవతెలంగాణ-బయ్యారం
సీపీఐఎంఎల్ న్యూడెమోక్రసీ సీనియర్ జిల్లా నాయకులు దేశెట్టి రామచంద్రయ్య సంతాప సభను ఆగస్టు 6న మహబూబాబాద్‌లో జరుగనున్నదని, దీనికి పార్టీ శ్రేణులు తరలి రావాలని సీపీఐఎంఎల్ న్యూడెమోక్రసీ బయ్యారం సబ్‌డివిజన్ కార్యదర్శి మోకాళ్ళ మురళీకృష్ణ పిలుపునిచ్చారు. గురువారం మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో రామచంద్రయ్య సంతాప సభ పోస్టర్లను ఆవిష్కరించారు. ఈసందర్భంగా మురళీకృష్ణ మాట్లాడుతూ సుదీర్ఘకాలం పీడిత, తాడిత ప్రజల కోసం విరామం ఎరగకుండా పోరాడిన నాయకుడిగా రామచంద్రయ్య గుర్తింపు పొందాడని, అనారోగ్యంతో మరణించిన ఆయన ఆశయాలను, వదిలి వెళ్ళిన కర్తవ్యాలను పరిపూర్తి చేయడానికి పార్టీ కార్యకర్తలు, శ్రేణులు ముందుకు రావాలని ఆయన కోరారు. రైతుకూలీలు ఎదుర్కొంటున్న సమస్యలపై, పోడుభూముల సాధన, పేదల ఇండ్ల స్థలాలు తదితర సమస్యలపై రామచంద్రయ్య పోరాటం చేశాడని, నిర్బంధాన్ని ఆటుపోట్లను ఎదుర్కొని చివరి శ్వాస దాకా విప్లవ కార్యకర్తగా కొనసాగాడని ఆయనన్నారు. ఈసంతాప సభలో పార్టీ కేంద్ర, రాష్ట్ర స్థాయి నాయకులు పాల్గొంటారని, పార్టీ శ్రేణులు ప్రజాస్వామిక వాదులు ఈసభలో పాల్గొని రామచంద్రయ్యకు నివాళులర్పించాలన్నారు. ఈకార్యక్రమంలో ఏఐకేఎంఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు జడ సత్యనారాయణ, పిఓడబ్ల్యు జిల్లా కార్యదర్శి పద్మ, రాష్ట్ర నాయకురాలు జడ ఐలమ్మ, జిల్లా నాయకురాలు అరెం కోటమ్మ, మాజీ సొసైటీ చైర్మన్ రామగిరి భిక్షం, పీవైఎల్ జిల్లా ఉపాధ్యక్షుడు గౌని భద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

కమిషనర్ సరస్వతీని కలిసిన ధరావత్ విమల



నవతెలంగాణ-తొర్రూర్‌రూరల్
మున్సిపాలిటీ అభివృద్ధికి అధికారులు చిత్తశుద్ధితో కృషి చేయాలని ధర్మశ్రీ చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకురాలు ధరావత్ విమల కోరారు. తొర్రూరు నూతన మున్సిపల్ కమిషనర్‌గా బాధ్యతలు స్వీకరించిన పుప్పాల సరస్వతీని గురువారం ధర్మ శ్రీ చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకురాలు ధరావత్ విమల మర్యాదపూర్వకంగా కలిశారు. కమిషనర్‌కు శుభాకాంక్షలు తెలిపి శాలువాతో సత్కరించి గొడుగును బహుకరించారు. సీజనల్ వ్యాధులు ప్రబలుతున్న దృష్ట్యా విద్యార్థుల ఆరోగ్య పరిరక్షణ నిమిత్తం కస్తూరిబా పాఠశాల నుండి సంక్షేమ బాలికల గురుకుల పాఠశాల వరకు ఉన్న డ్రైనేజీని శుభ్రం చేయించాలని, పిచ్చి మొక్కలను తొలగించాలని కమిషనర్‌ను విమల కోరారు. ఆదర్శ మునిసిపాలిటీగా తీర్చిదిద్దేందుకు అంకితభావంతో పనిచేయాలని కోరారు. మున్సిపాలిటీ అభివృద్ధికి చేపట్టే కార్యక్రమాలకు ధర్మశ్రీ చారిటబుల్ ట్రస్ట్ తరఫున సంపూర్ణ సహకారం అందిస్తామని తెలిపారు. సంస్థ ఆధ్వర్యంలో చేపట్టే సామాజిక సేవా కార్యక్రమాలకు చేయూతనందించాలని కోరారు. ఈకార్యక్రమంలో అంబేద్కర్ నగర్ ప్రాథమిక పాఠశాల హెచ్ఎం సుకన్య, స్థానికులు పాల్గొన్నారు.

కనీస వేతనాల జీవో ప్రకారం రోజు కూలీ రూ.600 ఇవ్వాలి
వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు ఎండీ.యాకుబ్.




నవతెలంగాణ-తొర్రూర్‌రూరల్
పెరిగిన ధరలకు అనుగుణంగా రోజువారి కూలీ రూ.600కు పెంచాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు ఎండీ.యాకుబ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం అమ్మాపురం గ్రామంలో వ్యవసాయ కార్మిక సంఘం మండల కమిటీ ఆధ్వర్యంలో కూలీ సభలు నిర్వహించడం జరిగింది. ఈ సభలో యాకూబ్ ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ, రెండు సంవత్సరాలకోసారి పెరిగిన ధరలకు అనుగుణంగా వేతనాలు పెంచాల్సి ఉండగా వేతనాలు సవరించకుండా బీఆర్ఎస్ ప్రభుత్వ అధికారులు కూలీల పొట్ట కొడుతున్నారని విమర్శించారు. వర్షాకాలంలో కూడా ధరల మంటను కూలీలు తటుకోలేకపోతున్నారు. పని రోజుల్లో తప్ప ప్రతి గ్రామంలో సాధారణంగా రూ.250 కూలీ ఇస్తున్నారు. వ్యవసాయ కార్మికుడి కుటుంబంలో విద్య వైద్యం భరించలేని భారంగా మారాయని తెలిపారు. ప్రభుత్వ రంగంలో విద్య వైద్యం ఇతర సదుపాయాలు అంతంత మాత్రమే అన్నారు. పిల్లలకు చదువుల ఫీజులు, స్కూలు పుస్తకాలు ధరలు, రవాణా చార్జీలు, ఆసుపత్రి ఫీజులు, మందుల ధరలు, కరెంటు చార్జీలు, సెల్ ఫోను, టీవీ చార్జీలు తీవ్రంగా పెరిగాయ అన్నారు. 1948 కనీస వేతనాలు చట్టం ప్రకారం ప్రతి రెండు సంవత్సరాలకు ఓసారి వేతనాలు సవరించి కూలీ పెంచాలని, చట్టాన్ని అమలు చేయడం లేదని, పేదల వ్యతిరేక ప్రభుత్వం, అధి కారులు నిర్లక్ష్యం చేస్తున్నారని వారు ఆందోళన వ్యక్తం చేశారు. వ్యవ సాయంలో కేవలం 60 రోజులకు కూలి దినాలే ఉంటున్నాయని మిగతా రోజులు కూలీలు బతకటానికి ఇబ్బ ందులు ఏర్పడుతున్నాయని వారు గుర్తుకు చేశారు. వ్యవసాయ కూలీలు ఎస్సీ, ఎస్టీ, బీసీలు, మైనారిటీలు సామాజికంగా వెనుకబడిన వారే ఉన్నా రని వారికి కనీస వేతనాల చట్టం సవరించి పేదల సౌకర్యార్థం ఇళ్ల స్థలాలు, డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు, ఇతర సంక్షేమ పథకాలు అమలు చేయాలని, లేకుంటే గ్రామ గ్రామాన కూలీ సభలు పెట్టి కూలీలను ఐక్యం చేసి ప్రభుత్వానికి వ్యతిరేకంగా పోరాటాలు చేస్తామని ఈసందర్భంగా ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈకార్యక్రమంలో వ్యవసాయ కూలీలు పాల్గొ న్నారు.

మద్యం దుకాణాల రిజర్వేషన్‌లు ఖరారు

గౌడలకు 15 శాతం, ఎస్సీలకు 10 శాతం, ఎస్టీలకు 5 శాతం కేటాయింపు

నవతెలంగాణ-జనగామ కలెక్టరేట్
జిల్లాలో 2023 - 2025 సంవత్సరానికి గాను నూతన మద్యం దుకాణాల కేటాయింపు కోసం రిజర్వేషన్‌లను కలెక్టర్ సిహెచ్.శివలింగయ్య ఖరారు చేశారు. గురువారం కలెక్టరేట్‌లోని మినీ సమావేశ మందిరంలో ఆబ్కారి శాఖ ఆధ్వర్యంలో రిజర్వేషన్‌ల ఖరారు కోసం లక్కీ డ్రాను నిర్వహించారు. జిల్లాలో మొత్తం 47 మద్యం దుకాణాలుండగా వాటిలో గౌడ కులానికి 15 శాతం, ఎస్సీలకు 10 శాతం, ఎస్టీలకు 5 శాతంగా ఖరారు చేశారు. ఇంకా వివరంగా చెప్పాలంటే గౌడ కులస్తులకు 13 మద్యం దుకాణాలు, ఎస్సీలకు 5 దుకాణాలు, ఎస్టీలకు 1 మద్యం దుకాణాన్ని కేటాయించారు. 70 శాతం అనగా 28 మద్యం దుకాణాలను జనరల్ కింద కేటాయించి డ్రా ద్వారా మద్యం దుకాణాల కేటాయింపు చేశారు. గౌడ కులస్తులకు కేటాయించిన వాటిలో 6, 8, 12, 13, 16, 18, 29, 31, 32, 34, 36,



45, 47 నంబర్లు గల మద్యం దుకాణాలుండగా, ఎస్సీలకు 17, 28, 37, 42, 46 షాపులను, ఎస్టీ వర్గానికి 20వ నంబరు దుకాణాన్ని రిజర్వు చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎక్సైజ్ అధికారి కృష్ణ ప్రియ, ఎస్సీ, బిసి సంక్షేమ అధికారులు కోర్నెలియస్, రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

పాలకుర్తిలో కాంగ్రెస్ జెండా ఎగరవేయాలి: ఝాన్సీరెడ్డి



నవతెలంగాణ-పెద్దవంగర
వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో పాలకుర్తి గడ్డపై కాంగ్రెస్ జెండా ఎగరవేయాలని నియోజకవర్గ కాంగ్రెస్ నాయకురాలు హనుమండ్ల ఝాన్సీరెడ్డి, టీపీసీసీ మాజీ సభ్యులు కేతిరెడ్డి నిరంజన్‌రెడ్డిలు అన్నారు. గురువారం మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో కొనసాగుతున్న గ్రామపంచాయతీ కార్మికుల నిరవధిక సమ్మెకు వారు సంఘీభావం తెలిపారు. అనంతరం కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ముద్దసాని సురేష్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశంలో ఝాన్సీరెడ్డి మాట్లాడుతూ.. కేసీఆర్ ప్రభుత్వం గ్రామపంచాయతీ సిబ్బంది జీవితాలతో చెలగాట మాడుతుందని విమర్శించారు. నెల రోజులుగా కార్మికులు సమ్మె చేస్తున్నా రాష్ట్ర ప్రభుత్వం పట్టించుకోకపోవడం శోషణీయమన్నారు. మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు నియోజకవర్గం ప్రజలకు చేసింది ఏమీలేదని విమర్శించారు. జీపీ కార్మికులు చాలీ చాలని వేతనాలతో దుర్భర జీవితం గడుపుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం వెంటనే స్పందించి గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలను పరిష్కరించాలన్నారు. తక్షణమే జీవో 51ని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ప్రజలకు సేవ చేయడం కోసమే అమెరికా వదిలి వచ్చానని, నియోజకవర్గ ప్రజలకు ఎల్లవేళలా అండగా ఉంటానని తెలిపారు. కార్యకర్తలు వచ్చే నాలుగు నెలల కాలం పార్టీని అధికారంలోకి తీసుకురావడం కోసం కష్టపడి పని చేయాలని పిలుపునిచ్చారు. ఈకార్యక్రమంలో పాలకుర్తి నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు రాజేష్‌నాయక్, పెద్దవంగర పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు అనపురం శ్రీనివాస్, పట్టణ యూత్ అధ్యక్షుడు అనపురం వినోద్, రెడ్డికుంటతండా సర్పంచ్ జగ్గానాయక్, శ్రీనివాస్, వేణు తదితరులు పాల్గొన్నారు.

314 గృహాలు, 28 రోడ్లు ధ్వంసం

జిల్లాలో ప్రాథమిక అంచనా..పభుత్వానికి కలెక్టర్ నివేదిక


నవతెలంగాణ-జనగామకలెక్టరేట్
ఇటీవల రెండువారాలుగా వరుసగా కురిసిన భారీ వర్షాలకు జిల్లాలో 314 గృహాలు, 28 రోడ్లు ధ్వంసమైనట్లు అధికారులు ప్రాథమిక అంచనా తయారు చేశారు. ఈమేరకు రాష్ట్ర ప్రభుత్వానికి జిల్లా కలెక్టర్ సిహెచ్.శివలింగయ్య నివేదికను అందించారు. ధ్వంసమైన రోడ్లలో 24 పంచాయతీ రాజ్ రోడ్లు కాగా వీటిలో బచ్చన్నపేట మండలంలో 3, జనగామ మండలంలో 6, రఘునాథపల్లి మండలంలో 3, తరిగొప్పుల మండలంలో 1, జఫర్‌ఘడ్ మండలంలో 4 ఉన్నాయని అధికారులు నివేదికలో పేర్కొన్నారు. ఆర్అండ్‌బి రోడ్లు 4 ధ్వంసం కాగా 20 వరకు చెరువులకు, కుంటలకు తీవ్ర నష్టం వాటిల్లింది. లింగాలఘణపురం మండలంలో కుందారం-పటేల్‌గూడెం గ్రామాల మధ్య వరద నీటి ప్రవాహం ఎక్కువగా రావడంతో రోడ్డును బ్లాక్ చేసి రాకపోకలను అడ్డుకున్నట్లు, నర్మెట మండలం వెల్దెండ-నర్మెట గ్రామాల మధ్య ఆర్అండ్‌బి రోడ్డు పాక్షికంగా ధ్వంసం కావడంతో రాకపోకలను నిలిపివేసినట్లు అధికారులు ప్రభుత్వానికి నివేదించారు. రఘునాథపల్లి మండలంలో మాదారం-దాసన్నగూడెం గ్రామాల మధ్యలో ఉన్న పంచా యతీరాజ్ రోడ్డును కూడా వరదల కారణంగా నిలిపివేసినట్లు పేర్కొన్నారు. అంతే కాకుండా జనగామ మండలంలో వరదల కారణంగా 7 రోడ్లను బ్లాక్ చేసినట్లు అధికారుల తేల్చారు. ఎర్రగొల్లపహాడ్-పెద్దతండాల మధ్య కల్వర్టు డ్యామేజ్ కావడం వల్ల ప్రజల రాకపోకలకు అంతరాయం ఏర్పడిందని, గోపిరాజుపల్లి-మొరంబాబి మధ్యలో, గానుగుపహాడ్ వద్ద బ్రిడ్జి నిర్మాణం జరుగుతున్న చోట, అడవీకేశ్వాపూర్-కన్నబోయినగూడెం మధ్య పంచాయతీరాజ్ రోడ్డు, చీటాకోడూర్‌లో రిజర్వాయర్ గేట్లను ఎత్తడం వల్ల వచ్చిన వరద కారణంగా ప్రజల రాకపోకలకు అంతరాయం ఏర్పడిందని, ఎల్లంల-సిద్దెంకి గ్రామాల నడుమ, గోపిరాజుపల్లి-కేసిరెడ్డిపల్లి గ్రామాల మధ్యలో, అడవీకేశ్వాపూర్-వెంకిర్యాల నడుమ, జఫర్‌ఘడ్ మండలంలో కోనాయచలం, తమ్మడపల్లి, తమ్మడపల్లి, రఘునాథపల్లి గ్రామాల్లో వరదల కారణంగా రోడ్లు ధ్వంసం అయినట్లు కలెక్టర్ ప్రభుత్వానికి ఇచ్చిన నివేదికలో పేర్కొన్నారు.

సీఎం కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం



నవతెలంగాణ-బయ్యారం
రైతు రుణమాఫీ అమలుకు సీఎం కేసిఆర్ ఆదేశించడంతో గురువారం మండల కేంద్రంలోని సొసైటీ కార్యాలయంలో సొసైటీ చైర్మన్ మూల మధుకర్‌రెడ్డి ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి చిత్ర పటానికి పాలాభిషేకం కార్యక్రమం నిర్వహించడం జరిగింది . ఈ కార్యక్రమంలో మహబూబాబాద్ జిల్లా జడ్పీ చైర్మన్ బిందునాయక్ ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. కేంద్రం కరోనా వల్లే, రుణమాఫీ ఆలస్యం జరిగిందని, పంట రుణాల పూర్తి మాఫీకి సీఎం నిర్ణయించడంతో రూ.19 వేల కోట్ల రుణాలు మాఫీ జరిగి 29.61 లక్షల రైతు కుటుంబాలకు లబ్ధి జరుగుతున్నదని, నెలన్నరలోగా ప్రక్రియ మొత్తం పూర్తి అవబోతున్నదని, కరోనా వంటి అనుకోని ఉపద్రవాలకుతోడు, కేంద్ర ప్రభుత్వ కక్ష పూరిత చర్యలవల్ల రుణమాఫీలో కొంత జాప్యం జరిగిందని తెలిపారు. పోడు పట్టాల పంపిణీ, రైతుబంధు, రైతుబీమా, ఉచిత విద్యుత్తు, సాగునీరు వంటి పథకాలను చిత్తశుద్ధితో నిరాటంకంగా కొనసాగిస్తూనే ఎన్ని కష్టాలొచ్చినా, రైతుల సంక్షేమాన్ని, వ్యవసాయాభివృద్ధిని విస్మరించలేదని, రైతులకు రూ.లక్షలోపు రైతుల పంట రుణాలను మాఫీ చేస్తామని 2014లో ఇచ్చిన హామీని సీఎం కేసీఆర్ తూచా తప్పకుండా నెరవేర్చారన్నారు. తాజా రుణమాఫీతో సుమారు 29.61 లక్షల మంది రైతులకు లబ్ధి చేకూరనున్నదని, రైతులు బ్యాంకుల్లో తీసుకొన్న రూ.లక్షలోపు పంట రుణాలు పూర్తిగా మాఫీ కానున్నాయని, రుణమాఫీ ప్రకటనతో రైతు లోకం హర్షాతిరేకాలు వ్యక్తం చేస్తున్నదని తమ పంట రుణాలు మాఫీ అవుతుండటంతో సీఎం కేసీఆర్‌కు రైతులు కృతజ్ఞతలు తెలుపుతున్నారని, సీఎం కేసీఆర్ రూ.లక్ష వరకు పంట రుణాలను మాఫీ చేసి రుణ విముక్తులను చేస్తున్న సీఎం కేసీఆర్‌కు రైతులందరి తరపున కతజ్ఞతలు తెలియజేస్తున్నట్లు పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో బీఆర్ఎస్ జిల్లా నాయకులు అంగోత్ శ్రీకాంత్‌నాయక్, ఉపసర్పంచ్ వీరబోయిన కవితసంపత్, నాయకులు అజ్మీరా దేవోజీ, బాషా, బొమ్మగాని శ్రీను, బొడ బాలు, బానోత్ మంత్రియ, భూక్యా శ్రీను, బొబ్బిలి కిరణ్, చిరంజీవి, నగేష్, కళ్యాణ్, ప్రవీణ్, మెడి నవీన్, సొసైటీ డైరెక్టర్‌లు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

కేసీఆర్ రైతు బాంధవుడు: జెడ్పీ చైర్మన్ సంపత్ రెడ్డి



నవతెలంగాణ-స్టేషన్‌ఘన్‌పూర్
రైతు రుణమాఫీని పూర్తి చేసేందుకు ఆదేశాలిచ్చిన ముఖ్యమంత్రి కేసీఆర్‌కు జిల్లా పరిషత్ చైర్మన్, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు పాగాల సంపత్ రెడ్డి, రైతాంగం తరపున కృతజ్ఞతగా చిల్పూర్ మండలం చిన్నపెండ్యాల గ్రామంలో గురువారం బీఆర్ఎస్ పార్టీ ప్రతినిధులతో కలిసి మండల అధ్యక్షుడు భూక్య రమేష్ నాయక్ ఆధ్వర్యంలో సీఎం చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ సీఎం కేసీఆర్ మరోసారి రైతు బాంధవుడని నిరూపించుకున్నాడని అన్నారు. కరోనా మూలంగా రాష్ట్రం లక్షకోట్ల రూపాయల ఆదాయాన్ని నష్టపోయిందని, కేంద్ర ప్రభుత్వం జాప్యంతో కొంత జాప్యం జరిగినా, రైతులకు అందించాల్సిన రైతు బంధు, రైతు భీమా, ఉచిత విద్యుత్, సాగునీరు వంటి పథకాలను చిత్తశుద్ధితో రాష్ట్ర ప్రభుత్వం నిరంతరాయంగా కొనసాగిస్తుందన్నారు. రైతులకు ఇబ్బంది కలగకుండా రైతుబంధు నిధులు రైతుల ఖాతాలో జమ చేసిన ఘనత కేసీఆర్‌దేనన్నారు. ఈకార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ ఎడవెళ్ళి క్రిష్టారెడ్డి, నియోజకవర్గ కో ఆర్డినేటర్, చిల్పూర్ దేవస్థాన చైర్మన్ పొట్లపల్లి శ్రీధర్‌రావు, సర్పంచ్‌లు ఉద్దేమారి రాజ్‌కుమార్, కందుల రఘుపతి, రవీందర్, రైతు కోఆర్డినేటర్ జనగాం యాదగిరి, పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ బొమ్మిశెట్టి బాలరాజు, మండల పార్టీ అధ్యక్షులు రమేష్‌నాయక్, సమ్మయ్య, వెంకటస్వామి, యూత్ నాయకులు రాకేష్ రెడ్డి, రవిచంద్ర, హరి, తదితరులు పాల్గొన్నారు.

రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ అధికారంలోకి రావడం ఖాయం



నవతెలంగాణ-కొడకండ్ల
రాష్ట్రంలో బీఆర్ఎస్ పార్టీ పట్ల యావత్ తెలంగాణ ప్రజలు విరక్తి చెంది నిరుత్సాహంతో ఉన్నారని కాంగ్రెస్ పార్టీ పట్ల ప్రజల ఆదరణ పెరిగిందని రాబోయే ఎన్నికల్లో రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం ఖాయమని కాంగ్రెస్ పార్టీ పాలకుర్తి నియోజకవర్గ నాయకురాలు ఝాన్సీరెడ్డి అన్నారు. గురువారం మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో వివిధ గ్రామాలకు చెందిన ముఖ్య కార్యకర్తలతో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ పాలకుర్తి నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీకి ఓటు బ్యాంకు అత్యధికంగా ఉందని ప్రజలు కూడా బీఆర్ఎస్ ప్రభుత్వం చేస్తున్న అరాచకాలపై, అవినీతిపై విసుగు చెందారని పాలకుర్తి నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ గెలుపు ఖాయమని ఆమె జోష్యం చెప్పారు. గ్రామాల్లో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, నాయకులు సైనికుల్లా పనిచేస్తూ పార్టీని మరింత ముందుకు తీసుకెళ్లాలని సూచించారు. బీఆర్ఎస్ పార్టీలో ఇప్పటికే గుబులు నెలకొందని కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు ఎవరు అధైర్య పడాల్సిన పనిలేదని మీవెంట నేనున్నానన్నారు. గ్రామపంచాయతీ సిబ్బంది గత నెల రోజులుగా తమ సమస్యలు పరిష్కరించాలని రిలే నిరాహార దీక్ష చేస్తుండగా వారికి సంఘీభావం తెలియజేశారు.

అంతర్జాతీయ ఆదివాసి దినోత్సవాన్ని విజయవంతం చేయాలి

నవతెలంగాణ-కొత్తగూడ
ఈ నెల 9న అంతర్జాతీయ ఆది వాసి దినోత్సవం విజయ వంతం చేయాలని తుడుం దెబ్బ రాష్ట్ర సాంస్కృతిక కార్యదర్శి ఆకపో యిన రవి పిలుపునిచ్చారు. గురు వారం మండలంలోని ఎదుళ్లపల్లి గ్రామంలో జిల్లా సాంస్కృతిక కార్య దర్శి అల్లం జంపయ్య అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా పాల్గొన్న ఆయన మాట్లాడుతూ ప్రపంచంలోని ఆదివాసి తెగల సంస్కృతి, సాంప్ర దాయాలు, ఆచారాలతో పాటు పరిరక్షణకై తమను తాము కాపాడుకునేందుకు ఐక్యరాజ్యసమితి ఆదివాసులకు ప్రత్యేక గుర్తింపును, అంతర్జాతీయ ఆదివాసి దినోత్సవాన్ని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అధికారికంగా నిర్వహణ చేసి ఆదివాసి తెగల అభివృద్ధికి పాటుపడాలని ఆదేశించినా పాలక ప్రభుత్వాలు నిర్లక్ష్యం వహిస్తున్నాయని ఆరోపించారు. ఆదివాసులు తమ జాతి అస్తిత్వం పరిరక్షణకు సమాలోచనలు చేసి మరిన్ని పోరాటాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. ఈసమావేశంలో వజ్జ కిషోర్, కత్తుల వెంకన్న, వంక సరిత, పొనుక పార్వతి, విజయ,అభినేత్రి, ప్రవళిక తదితరులు పాల్గొన్నారు.

రూ.రెండు లక్షల రైతు రుణమాఫీ చేయాలి



నవతెలంగాణ-చిన్నగూడూరు/నరసింహులపేట
రైతులకు రూ.2 లక్షల రుణమాఫీ చేయాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యవర్గ సభ్యులు గునిగంటి మోహన్ అన్నారు. గురువారం మండలంలోని గుండంరాజుపల్లి గ్రామంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ప్రభుత్వం 2018 వరకు ఉన్నటువంటి లక్ష రూపాయల లోపు రుణాలు మాత్రమే మాఫీ చేస్తామని ప్రకటించిందన్నారు. 2018 నుండి బ్యాంకర్స్ వడ్డీ రూపాయి అనే పేరును రూ.రెండు లక్షల వరకు దాన్ని బుక్ అడ్జస్టెమెంట్ రుణాలను రీ షెడ్యూల్ పేరు మీద చేశారు. ఐదు ఎకరాల్లోపు ఉన్నటువంటి రైతులకు ఉన్నటువంటి రుణం తక్షణమే మాఫీ చేయాల్సిందిగా ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రైతు ప్రభుత్వంగా ప్రకటించుకున్నటువంటి ముఖ్యమంత్రి రైతులకు రుణమాఫీ చేసి కొత్త రుణాలను రైతులకు అందించేటట్లుగా నాబార్డు వారితో ఒప్పందం చేసి రైతులను కాపాడాల్సిందిగా కోరారు. భారీ వర్షాలకు నష్టపోయిన రైతులను ఆదుకోవాలన్నారు. వరద నష్ట నివారణ చర్యల కింద ఎకరాకు రూ.20 లక్షలు తక్షణమే చెల్లించాలని డిమాండ్ చేశారు. మేటలను తీసి వేయటానికి, తిరిగి భూమి చదును చేసుకోవడానికి రైతులకు ఉపయో గపడుతుందని కోరారు. వ్యవసాయ శాఖ అధికారులు సర్వే చేసి ప్రభుత్వానికి నివేదిక ఇవ్వా లన్నారు.

కుక్కల దాడి.. బాలుడికి గాయాలు

నవతెలంగాణ-చిన్నగూడూరు
మండలంలోని ఉగ్గంపల్లి గ్రామంలో వీధి కుక్క దాడిలో పదేళ్ల యశ్వంత్ అనే మూగబాలుడికి గాయా లయ్యాయి. వెంటనే గుర్తించిన స్థాని కులు బంధువులు పీహెచ్‌సీ ఆస్పత్రికి తరలించి వైద్యం అందించారు. వీధుల్లో కుక్కల స్వైరవిహారంతో చిన్నపిల్లల తల్లి దండ్రులు భయాందోళనకు గురవుతున్నారు. కుక్కలు, కోతులను నివారి ంచేందుకు చర్యలు చేపట్టాలని గ్రామస్తులు కోరుతున్నారు.

కుట్టు శిక్షణను సద్వినియోగం చేసుకోవాలి



నవతెలంగాణ-పెద్దవంగర
మహిళలు ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఉచిత కుట్టుమిషన్ శిక్షణ శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఎంపీపీ ఈదురు రాజేశ్వరిఅయిలయ్య అన్నారు. గురువారం చిట్యాల రైతువేదికలో కొనసాగుతున్న శిక్షణ శిబిరాన్ని ఆమె సందర్శించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు నియోజకవర్గ మహిళలకు ఆర్థిక చేయూతను అందించేందుకు ఉచిత కుట్టుమిషన్ శిక్షణ శిబిరాన్ని పైలెట్ ప్రాజెక్టుగా ఎంపిక చేసి నియోజకవర్గ వ్యాప్తంగా కొనసాగిస్తున్నారని తెలిపారు. మహిళలకు స్వయం ఉపాధి కల్పించడం ధ్యేయంగా మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు కృషి చేస్తున్నాడని పేర్కొన్నారు.

కార్మికుల గోస పట్టని పాలక ప్రభుత్వం
ఏఐసీసీ నాయకులు డాక్టర్ బొల్లపల్లి క్రిష్ణ



నవతెలంగాణ-స్టేషన్‌ఘన్‌పూర్
గ్రామ పంచాయితీ సిబ్బంది తమ న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని కోరుతూ 29 రోజులుగా సమ్మె చేస్తున్న పాలక ప్రభుత్వం కార్మికుల గోస పట్టన్నట్లుగా వ్యవహరించే తీరుపట్ల ఏఐసీసీ నాయకులు డాక్టర్ బొల్లపల్లి క్రిష్ణ మండిపడ్డారు. మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయం ఎదుట చేపట్టిన సమ్మెకు మద్దతు తెలిపారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ పారిశుద్ధ్య కార్మికులు అంటేనే పరిశుభ్రతని గుర్తుకొస్తుందని, కేసీఆర్ ప్రభుత్వం వారి వెతలను పట్టించుకోవడం లేదన్నారు. జీఓ 51ప్రకారం రూ.8500 పెరుగు తున్న ధరలకనుగుణంగా ఎలా సరిపోతాయో తెలపాలని ప్రశ్నించారు. కేసీఆర్ గ్రామపంచాయితీ సిబ్బందిపై వహిస్తున్న వివక్ష తగదని విచారం వ్యక్తం చేశారు. ఒక్కసారిగా సిబ్బంది సమ్మె బాటతో గ్రామాల్లో వీధి దీపాలు వెలగక, మురుగు కాల్వలు శుభ్రపరిచే పరిస్థితి లేకపోవడంతో వీధులు దుర్గంధ వాతావరణం నెలకొ ందన్నారు. అసలే సీజనల్ వ్యాధులు ప్రబలే కాలమని ప్రజల దన్నుతో గద్దెనెక్కిన పాలకులు ప్రజల ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించకపోవడం శోచనీయమన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి దయనీయ స్థితిలో ఉన్న కార్మికుల పక్షాన నిలిచి సమస్యల్ని పరిష్కరించాలని, లేని పక్షంలో కాంగ్రెస్ పార్టీ తరపున సమ్మెను ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈకార్యక్రమంలో జఫర్‌గడ్ మండల మాజీ జడ్పీటిసి పట్టపూరి సదయ్య గౌడ్, మాజీ అధ్యక్షులు తూటి నరసింహ రెడ్డి, సీనియర్ నాయకులు చింత దేవదాస్, నీల లింగం, జిల్లా ఓబీసీ జాయింట్ కోఆర్డినేటర్ కోల శ్రీనివాస్, మండల ఉపాధ్యక్షులు కుంభం ఉపేందర్, ఎర్రం శ్రీను, నీల రాములు, షాకీర్, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

రైతులకు రుణాల మాఫీపై బీఆర్ఎస్ శ్రేణుల హర్షం



నవతెలంగాణ-గార్ల
రైతు రుణా మాఫిని పున:ప్రారంభించాలని సీఎం కేసీఆర్ సంబంధిత శాఖకు అదేశాలు జారీ చేయడం హర్షనియం అని బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు గంగావత్ లక్ష్మణ్‌నాయక్, ఎంపీపీ మూడ్ శివాజీచౌహన్ లు అన్నారు. రైతులకు రుణా మాఫి చేస్తున్నట్లు ఇటివల సీఎం కేసీఆర్ ప్రకటించడం పట్ల బీఆర్ఎస్ పార్టీ అధ్వర్యంలో స్థానిక నెహ్రూ సెంటర్ లో గురువారం టపాసులు కాల్చుతూ, స్వీట్లు పంచుకుని హర్షం వ్యక్తం చేస్తూ సంబురాలు చేసుకున్నారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ ఇప్పటికే అందించిన రుణమాఫీ పోనూ మరో రూ.19 వేల కోట్ల రుణాలను మాఫీ చేయనున్నట్లు ప్రకటించడం అభినందనీయమన్నారు. ప్రభుత్వం తీసుకున్న ఈనిర్ణయం పట్ల పేద, మధ్యతరగతికి చెందిన రైతులకు ఎంతో గాను తెలంగాణ ప్రభుత్వం ఎప్పటికీ రైతుల సంక్షేమమే ధ్యేయంగా పని చేస్తుందని చెప్పారు. ఈకార్యక్రమంలో మండల రైతు బంధు సమితి అధ్యక్షుడు పానుగంటి రాధాకష్ణ, ఎంటీసీల ఫోరం మండల అధ్యక్షులు శీలంశెట్టి రమేష్, కో-ఆప్షన్ సభ్యులు ఎండి.ఖదీర్, సర్పంచ్‌ల సంఘం అధ్యక్షులు భూక్య మోతీలాల్, సర్పంచ్ డి.సక్రు, నాయకులు మీగడ శ్రీనివాస్, ఎల్.ఉమేష్, భాస్కరరావు, ఎం.రమేష్, షఫీ, బి.అమర్‌చంద్, ఉత్తరయ్య, లింగయ్య, అనంతరాములు, వి.వెంకటేశ్వర్లు, అభిమానులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

హామీలను నెరవేర్చడంలో ప్రభుత్వం విఫలం



నవతెలంగాణ-జనగామ
తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గిరిజనులకు ఇచ్చిన హామీల అమలులో పూర్తిగా విఫలం అయిందని సేవాలాల్ విద్యార్థి సేన జిల్లా నాయకులు లావుడియా అనిల్ చౌహాన్ విమర్శించారు. గురువారం స్థానిక ప్రజాసంఘాల కార్యాలయంలో రమేష్ నాయక్ అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో అనిల్‌చౌహాన్ పాల్గొని మాట్లాడారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పడి దాదాపు పది సంవత్సరాల కాలం గడుస్తున్నా కూడా ఇప్పటివరకు గిరిజనులకు ఇచ్చిన హామీలను నెరవేర్చకపోవడం సిగ్గుచేటన్నారు. గిరిజనులకు 12 శాతం రిజర్వేషన్ పెంచుతామని చెప్పిన రాష్ట్ర ప్రభుత్వం ఇప్పుడు శోచనీయంగా వ్యవహరించడం జరుగుతుందన్నారు. అలాగే గిరిజనులకు డబుల్ బెడ్ రూమ్ ఇల్లు ఇప్పటివరకు అందించకపోవడం, గిరిజన బంధు ఏర్పాటు చేస్తామని, గిరిజన యూనివర్సిటీ ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చి ఏటూరునాగారంలో శంకుస్థాపన చేసి అలానే వదిలి పెట్టడం జరిగిందని, ప్రతి జిల్లాలో మైదాన ప్రాంత ఐటీడీఏలను తక్షణమే ఏర్పాటు చేయాలని, గత ఐదు సంవత్సరాల నుండి సెలవు దినంగా ప్రకటించాలని పోరాటాలు చేస్తున్న కూడా సెలవు దినంగా ప్రకటించకపోవడం లేదని విమర్శించారు. తక్షణమే గిరిజనులకు ఇచ్చిన హామీలను నెరవేర్చకపోతే పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు. ఈకార్యక్రమంలో రమేష నాయక్ సిద్ధూ, సంతోష్, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

ఏకకాలంలో రుణమాఫీ వర్తింపజేయాలి



నవతెలంగాణ-పర్వతగిరి

రాష్ట్ర ప్రభుత్వం రైతురుణమాఫీ చేయడం హర్షించదగ్గ విషయం కానీ, విడతల వారీగా చేస్తాననడం మరోరకంగా రైతులను మోసం చేయడమే అన్నారు. ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉన్నచో ఏకకాలంలో రుణమాఫీ వర్తింపజేయాలని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు జాటోతు శ్రీనివాస్‌నాయక్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మండల కేంద్రం లో గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రైతులకు ఒకేసారి రుణమాఫీ చేయాలని, వరదలు వచ్చి రైతుల పొలాలు వ్యవసాయానికి పనికిరాకుండా కొట్టుకుపోయినవన్నారు. కొట్టుకుపోయిన పొలాలకు రూ.10వేలు నష్టపరిహారం నష్టపరిహారం ఇచ్చి రైతులను ఆదుకోవాలని కాంగ్రెస్ పార్టీ డిమాండ్ చేస్తుందన్నారు. ఈ సమావేశంలో ఎస్టీ సెల్ మండల అధ్యక్షులు భాస్కర్ నాయక్, సోమారం ఎంపీటీసీ సరోజన, అధ్యక్షులు శ్రీనివాస్, గడ్డంజనార్ధన్, బూత్ కన్వీనర్ జిల్లా కనకయ్యలు పాల్గొన్నారు.

సీఎంఆర్ఎఫ్ చెక్కు అందజేత



నవతెలంగాణ-కాజీపేట

మడికొండకు చెందిన వస్కుల ప్రవీణ్ కుమార్ కు సీఎంఆర్ ఎఫ్ చెక్కు 46 వ డివిజన్ కార్పొరేటర్ మునిగాలా సరోజనా కరుణాకర్ గురువారం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తూ పేద ప్రజలకు అండగా నిలుస్తున్నారని, అనారోగ్యంతో బాధపడుతున్న వారికి చికిత్స కొరకు సీఎం రిలీఫ్ ఫండ్ అందిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు బొల్లికొండ వినోద్ కుమార్, తెరాస నాయకులు వస్కుల దేవేందర్, ఆరూరి వెంకటేశ్వర్లు, డివిజన్ ఉపాధ్యక్షులు కొలిపాక కుమార్ బాబూ తదితరులు పాల్గొన్నారు.

రుణమాఫీపై ఊరూరా సంబరాలు









నవతెలంగాణ-కాశిబుగ్గ

రైతు సంక్షేమమే ప్రధాన ధ్యేయంగా కేసీఆర్ ప్రభుత్వం ముందుకు సాగుతుందని గ్రేటర్ వరంగల్ 14వ డివిజన్ కార్పొరేటర్ తూర్పాటి సులోచన సారయ్య అన్నారు. ప్రభుత్వం రైతులకు రుణమాఫీ చేసిన సందర్భంగా గురువారం వరంగల్ వ్యవసాయ మార్కెట్ వద్ద కార్పొరేటర్ సులోచన సారయ్య ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి కేసీఆర్ మంత్రి కేటీఆర్ ఎమ్మెల్యే ఆరూరి రమేష్ చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ రైతులను ఆర్థికంగా అభివద్ధి చేసేందుకు బిఆర్ఎస్ ప్రభుత్వం ఉచిత విద్యుత్, రైతు బంధు, సాగునీటి ప్రాజెక్టుల నిర్మాణం, లాంటి ఎన్నో కార్యక్రమాలు చేపట్టిందని గుర్తు చేశారు. రైతులకు ఇచ్చిన హామీ మేరకు రుణమాఫీ చేయడం పట్ల ముఖ్యమంత్రికి కతజ్ఞతలు తెలియజేశారు. కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షుడు ముడుసు నరసింహ, డివిజన్ మహిళా అధ్యక్షురాలు నాగబోయిన మాధవి, సీనియర్ నాయకులు గంధ్రతి భాస్కర్, కేతిరి రాజశేఖర్, ఎండి ఆజామ్, పత్రి సుభాష్, పసులాది మల్లయ్య, సాత్పాటి సంతోష్, తూర్పాటి సారంగపాణి, గంద్రాతి నవీన్, విజయ, స్టాలిన్, సునీల్, అనిల్, మహబూబ్ చోటు, పూర్ణ, రవి, సతీష్, లింగమూర్తి, యాదగిరి, వినయ్, హమీద్, భరత్, యాకస్వామి, కనకయ్య, సుధాకర్, రాంచందర్ పాల్గొన్నారు.

చెన్నారావుపేట : ప్రత్యేక తెలంగాణతో పల్లెల అభివద్దే ప్రభుత్వ లక్ష్యంగా పెట్టుకొని రైతులకు రుణమాఫీ కేటాయిస్తుందని మండల కన్వీనర్ కంది కష్ణారెడ్డి, మండల రైతు కన్వీనర్ బుర్రి తిరుపతి, చెన్నారావుపేట సహకార సంఘం చైర్మన్ ముద్దసాని సత్యనారాయణ రెడ్డి, అన్నారు. గురువారం మండల కేంద్రంలోని ముఖ్యమంత్రి కేసీఆర్ రైతులకు లక్ష రూపాయల రుణమాఫీ చేయటాన్ని హర్షిస్తూ వ్యవసాయ శాఖ మంత్రి నిరంజన్ రెడ్డి, ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డికి పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో క్లస్టర్ ఇన్చార్జిలు బాల్నే వెంకన్న గౌడ్, మాజీ జెడ్పిటిసి రామ్ రెడ్డి, అమీనాబాద్ సొసైటీ చైర్మన్ మురారి రవి, వైస్ చైర్మన్ చింత కింది వంశీ, డైరెక్టర్లు రాంబాబు, కత్తి స్వామి,మంచాల శ్రీనివాస్, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

కాజీపేట : రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ రైతు రుణమాఫీ చేసిన సందర్భంగా కాజీపేట చౌరస్తానందు స్థానిక నాయకుల ఆధ్వర్యంలో కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేక కార్యక్రమం నిర్వహించగా ముఖ్యఅతిథిగా జాగతి రాష్ట్ర ఉపాధ్యక్షులు, గ్రేటర్ వరంగల్ మాజీ కార్పొరేటర్ దాస్యం విజయ్ భాస్కర్ హాజరై పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా రైతు సమన్వయ కమిటీ సభ్యులు సుంచు కష్ణ, డివిజన్ అధ్యక్షులు పాలడుగుల శివకుమార్ , ఆర్టిఏ మెంబర్ కటాపూర్ రాజు, జనరల్ సెక్రటరీ కుమ్మరి రాజేందర్,పాలడుగుల రామస్వామి, బస్వా యాదగిరి, సోనీ, తేలు సారంగపాణి, పాలడుగుల అనిల్, రఘు, బెదరకోట రంజిత్, కుమ్మరి రాజ్ కుమార్, సుంచు శుబాష్, సుబ్బువినయ్, బాచి, శ్రీనివాస్, విజయ్, మార్యల కష్ణ ,సుధాకర్, అనిల్, శంకర్, సురేందర్ తదితరులు పాల్గొన్నారు.

ఆత్మకూర్ : రైతాంగ సంక్షేమానికి బిఆర్ఎస్ ప్రభుత్వం కట్టుబడి పని చేస్తుందని మండల రైతు కోఆర్డినేటర్ ఎన్కతాళ్ళ రవీందర్ అన్నారు. గురువారం ఆత్మకూర్ మండల కేంద్రంలోని రైతు వేదికలో ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి ఆదేశాల అనుసారం ముఖ్యమంత్రి కెసిఆర్ చిత్రపటానికి రైతులు,బిఆర్ఎస్ నాయకులు క్షీరాభిషేకం చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రైతులకు ఏకకాలంలోనే రుణమాఫీ చేసి వారి పాలిటి దేవుడయ్యాడని.. కేసీఆర్ రైతులకు మరిన్ని సంక్షేమ పథకాలు అందించి వారిని రారాజులు చేయడమే ప్రభుత్వ ధ్యేయంగా పెట్టుకొని పని చేస్తున్నారన్నారు. మండల పార్టీ అధ్యక్షులు లేతాకుల సంజీవరెడ్డి, ప్రధాన కార్యదర్శి బోల్లోజు కుమారస్వామి,బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు వంగాల భగవాన్ రెడ్డి, కాంతాల కేశవరెడ్డి, సర్పంచుల ఫోరం మండల అధ్యక్షులు సావురే కమల రాజేశ్వరరావు,వైస్ ఎంపీపీ సుధాకర్ రెడ్డి, పొగాకుల సంతోష్ గౌడ్, భాష బోయిన సదానందం, మండల కో ఆప్షన్ మెంబర్ ఎండి అంకుష్, గ్రామ కమిటీ అధ్యక్షులు పావని రవీందర్, సర్పంచులు రంపిస్తా మనోహర్,బలరాం మచ్చిక యాదగిరి గౌడ్,అగ్రంపహాడ్ సర్పంచ్ మాదాసి అన్నపూర్ణ రాజు, ఎంపీటీసీలు బొమ్మగాని భాగ్య రవి గౌడ్,అర్షం వరుణ్ గాంధీ, తదితరులు పాల్గొన్నారు.

ఖానాపురం : రైతులకు రుణమాఫీ పునఃప్రారంభించాలని ముఖ్యమంత్రి కేసీఆర్ తీసుకున్న నిర్ణయం పట్ల మండలంలోని రైతులు ముఖ్యమంత్రి కేసీఆర్, ఆర్థిక శాఖ మంత్రి హరీష్ రావు,నర్సంపేట శాసన సభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డి చిత్రపటాలకు బిఆర్ఎస్ ఆధ్వర్యంలో రైతు వేదిక వద్ద పాలాభిషేకం నిర్వహించారు. రుణమాఫీలు చేయడం వలన 19,000 కోట్ల రూపాయల రుణమాఫీతో 31 లక్షల మంది రైతులకు మేలు జరగనుంది.ఈ కార్యక్రమంలో ఓడిసిఎంఎస్ చైర్మన్ రామస్వామి నాయక్, ఎంపీపీ వేములపల్లి ప్రకాష్ రావు, జడ్పిటిసి బత్తిని స్వప్న శ్రీనివాస్, రైతు బంధు మండల కన్వీనర్ కుంచారపు వెంకట్ రెడ్డి, ఎంపీటీసీలు షేక్ సుబాన్ బి.మౌలానా, సొసైటీ పాలకవర్గం,వార్డు సభ్యులు,యూత్ నాయకులు, పార్టీ నాయకులు,మహిళా నాయకులు తదితరులు పాల్గొన్నారు.

దుగ్గొండి : తెలంగాణ రైతుల పక్షపాతి ముఖ్యమంత్రి చంద్రశేఖర రావు అని జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ ఆకుల శ్రీనివాస్ అన్నారు. రైతులు రుణమాఫీ ప్రకటించిన సందర్భంగా మండల కేంద్రంలోని బస్టాండ్ సెంటర్లో టిఆర్ఎస్ మండల పార్టీ ఆధ్వర్యంలో కేసీఆర్, ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి చిత్రపటాలకు గురువారం క్షీరాభిషేకం చేశారు. అనంతరం జడ్పీ వైస్ చైర్మన్ ఆకుల శ్రీనివాస్ మాట్లాడుతూ తెలంగాణ రైతుల అభివద్ధికి అనుగుణంగా రైతులకు రుణమాఫీ చేసిన ముఖ్యమంత్రి కే చంద్రశేఖర రావు కు రైతుల తరఫున కతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు సుకిన రాజేశ్వరరావు, ప్రధాన కార్యదర్శి మెరుగు రాంబాబు ఉపాధ్యక్షులు కామిశెట్టి ప్రశాంత్, సొసైటీ చైర్మన్లు భ ట్టు పైడి, ఊరటి మహిపాల్, సర్పంచులు నీలంపైడయ్య, రేవూరి సురేందర్ రెడ్డి, యుగంధర్, నాయకులు కాట్ల భద్రయ్య, శంకేష్ కమలాకర్, ఎర్రయ్య, రమేష్, లింగమూర్తి, వెంకన్నతదితరులు పాల్గొన్నారు.

శాయంపేట : తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ రైతును రాజును చేయడమే లక్ష్యంగా అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నారని, రైతు సంక్షేమానికి పెద్దపీట వేస్తున్నారని ఎంపీపీ మెతుకు తిరుపతిరెడ్డి అన్నారు. సీఎం కేసీఆర్ రైతు రుణమాఫీ చేసిన సందర్భాన్ని పురస్కరించుకొని గురువారం మండల కేంద్రంలోని అంబేద్కర్ సెంటర్లో సీఎం కేసీఆర్, మంత్రి కేటీఆర్ ఫ్లెక్సీలకు పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ రైతు సంక్షేమ కోసం సీఎం కేసీఆర్ అహర్నిశలు కషి చేస్తున్నాడన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షులు గంగుల మనోహర్‌రెడ్డి, పరకాల ఏఎంసి వైస్ చైర్మన్ మారపల్లి నందం, పిఎసిఎస్ చైర్మన్ కుసుమ శరత్, వైస్ చైర్మన్ తిరుపతి రెడ్డి, వివిధ గ్రామాల సర్పంచులు, ఎంపిటిసీలు, గ్రామ పార్టీ అధ్యక్షులు, నాయకులు పాల్గొన్నారు. మండలం మైలారంలోని పంట క్షేత్రంలో బిఆర్ఎస్ జిల్లా సీనియర్ నాయకులు ఇమ్మడిశెట్టి రవీందర్ ఆధ్వర్యంలో సీఎం కేసీఆర్, మంత్రి కేటీఆర్, గండ్ర దంపతుల ఫ్లెక్సీ కి పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు గంట శ్యాంసుందర్ రెడ్డి, పార్టీ గ్రామ అధ్యక్షులు పసుల ప్రవీణ్, రైతులు పాల్గొన్నారు.

ఎల్కతుర్తి : హుస్నాబాద్ శాసనసభ్యులు వోడితల సతీష్ కుమార్ ,ఆదేశాల మేరకు మండల పార్టీ అధ్యక్షులు గోడిశాల సమ్మయ్య గౌడ్ ఆధ్వర్యంలో ఎల్కతుర్తి మండల కేంద్రంలోని బస్టాండ్ కూడాలి వద్ద ఎంపీపీ మేకల స్వప్న , టిఆర్ఎస్ శ్రేణులు కెసిఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేసి స్వీట్లు పంచి సంబరాలు జరుపుకున్నారు. రైతు వేదిక వద్ద పో రెడ్డి రవీందర్ రెడ్డి, మరియు సొసైటీ ఆవరణలో శ్రీపతి రవీందర్ గౌడ్ , కెసిఆర్ చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ తంగెడ నగేష్, రైల్వే బోర్డు సభ్యులు యేల్తూరి స్వామి, సర్పంచుల ఫోరం అధ్యక్షులు బూరుగుల రామారావు, ఎంపీటీసీల ఫోరం అధ్యక్షులు కడారి రాజు, సింగిల్ విండో వైస్ చైర్మన్ శేషగిరి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ తంగెడ మహేందర్, గొల్లే మహేందర్, గుండేటి సతీష్, జెడ్పస్, సాతూరి శంకర్, వెంకటేష్ యాదవ్, రాజు, చిట్టి గౌడ్, సర్పంచులు ఎంపిటిసిలు, గ్రామశాఖల అధ్యక్షులు, డైరెక్టర్లు తదితరులు పాల్గొన్నారు.

సంగెం : రాష్ట్రంలో రైతురాజ్యంతెస్తూ,రైతుపక్షపాతిగా,రైతుబాంధవుడిగా ముఖ్యమంత్రి కెసిఆర్ రాష్ట్ర చరిత్ర పుటల్లోకి ఎక్కారని మండల రైతుబంధు సమన్వయ కమిటీ కన్వీనర్ కందగట్ల నరహరి, జడ్పీటీసీ గూడ సుదర్శన్ రెడ్డిలు అన్నారు.రాష్ట్రంలో రైతులకు రుణమాఫీ ప్రకటించిన సందర్భంగా మండలకేంద్రంలో కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు పసునూరి సారంగపాణి, జిల్లా సర్పంచుల ఫోరం అధ్యక్షుడు పులుగు సాగర్ రెడ్డి,మండల సర్పంచుల ఫోరం అధ్యక్షులు గుండేటి బాబు, సొసైటీ ఛైర్మన్లు వేల్పుల కుమారస్వామి,బొమ్మగాని వెంకటేశ్వర్లు, సర్పంచులు, ఎంపీటీసీలు, రైతుబంధు గ్రామ అధ్యక్షులు, రైతులు పాల్గొన్నారు.

నడికుడ : బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపు మేరకు, పరకాల శాసనసభ్యులు చల్లా ధర్మారెడ్డి ఆదేశాల మేరకు పరకాల నియోజకవర్గం నడికూడ మండల కేంద్రంలో, నడికూడ మండల రైతు బంధు అధ్యక్షులు సుధాటి వెంకటేశ్వర్ రావు ఆధ్వర్యంలో సీఎం కెసిఆర్ చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా రైతు బంధు అధ్యక్షులు బొల్లె బిక్షపతి , కో-ఆర్డినేటర్ సుధాటి వెంకటేశ్వర్‌రావులు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ మచ్చ అనసూర్యరవీందర్, జడ్పీటీసీ కోడెపాక సుమలతకరుణాకర్, మాదారం సొసైటీ చైర్మన్ నల్లెల లింగమూర్తి, నడికూడ మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు దురిశెట్టి చంద్రమౌళి(చందు), ప్రధాన కార్యదర్శి నందికొండ గణపతి రెడ్డి, సర్పంచులు, ఎంపీటీసీలు తదితరులు పాల్గొన్నారు.

పర్వతగిరి : రైతుబంధు తరహాలో విడతల వారీగా కొనసాగిస్తూ నెల 15 రోజుల్లో 19 వేల కోట్లు రైతు రుణమాఫీ పూర్తి చేయాలని ముఖ్యమంత్రి వర్యులు కేసీఆర్ చేపట్టిన మహత్తర కార్యక్రమం సందర్భంగా బీ ఆర్ ఎస్ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు కేసీఆర్ చిత్రపటానికి పర్వతగిరి మండల కేంద్రంలో గురువారం స్థానికంగా రైతు వేదిక వద్ద పెద్ద ఎత్తున రైతులతో మరియు ప్రజా ప్రతినిధులతో పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి ముఖ్యమంత్రి కేసీఆర్ గారి చిత్రపటానికి పాలభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ కమల,సర్పంచ్ చింత పట్ల మాలతి సోమేశ్వర రావు,ఎంపిటిసి మాడుగుల రాజు,రైతు సమన్వయ కమిటీ మండల అధ్యక్షుడు చిన్నాపాక శ్రీనివాస్, మండల పార్టీ అధ్యక్షుడు రంగు కుమార్, రైతులు, స్థానిక ప్రజా ప్రతినిధులు, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

నల్లబెల్లి : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రైతుల రుణమాఫీ విడతలవారీగా 45 రోజుల్లో రూ.19 వేల కోట్ల రూపాయలు రైతులకు మాఫీ చేయనుంది. రైతులకు 1 లక్ష రూపు రుణమాఫీ ప్రకటించినందుకు బిఆర్ఎస్ మండల కమిటీ ఆధ్వర్యంలో మండల కేంద్రంలో తెలంగాణ ముఖ్యమంత్రి కేసీఆర్, నర్సంపేట ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి చిత్రపటాలకు గురువారం క్షీరాభిషేకం నిర్వహించారు. అనంతరం మండల కన్వీనర్ ఊడుగుల ప్రవీణ్ గౌడ్ మాట్లాడుతూ రుణమాఫీతో రైతు కండ్లల్లో వెల్లువెత్తుతున్న హర్షం తెలంగాణ ముఖ్యమంత్రి కేసీఆర్ నిజమైన రైతు బాంధవుడు అని తెలిపారు. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ చైర్మన్ చెట్టుపల్లి మురళీధర్ రావు, మండల ప్రధాన కార్యదర్శి కొత్తపల్లి కోటిలింగా చారి, మాజీ ఎంపీపీ కక్కెర్ల శ్రీనివాస్ గౌడ్, వైస్ ఎంపీపీ గందే శ్రీలత శ్రీనివాస్ గుప్తా, ఆర్ఎస్ఎస్ మండల కోఆర్డినేటర్ గోనెల పద్మ నరహరి, క్లస్టర్ బాధ్యులు ఎం మోహన్ రెడ్డి, ప్రతాప్ సింగ్, సర్పంచ్ లు, ఎంపీటీసీలు, గ్రామ పార్టీ అధ్యక్షులు, సొసైటీ డైరెక్టర్లు, మాజీ ప్రజా ప్రతినిధులు, పార్టీ కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

కాజీపేట : రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ రాష్ట్రంలో వ్యవసాయ రంగానికి పెద్దపీట వేస్తూ రైతుబాంధవుడుగా నిలుస్తున్నారని వర్ధన్నపేట ఎమ్మెల్యే ఆరూరి రమేష్ అన్నారు. సీఎం కేసీఆర్ రైతు రుణమాఫీ కార్యక్రమాన్ని చేపట్టగా మడికొండ పట్టణంలో కెసిఆర్ చిత్రపటానికి పాలాభిషేక కార్యక్రమాన్ని నిర్వహించగా ముఖ్యఅతిథిగా వర్ధన్నపేట ఎమ్మెల్యే, బిఆర్ఎస్ పార్టీ వరంగల్ జిల్లా అధ్యక్షులు ఆరూరి రమేష్ సీఎం కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేసి, పటాకాలు కాల్చి సంబరాల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ కక్షసాధింపు, కరోనా మహమ్మారి కారణంగా జరిగిన నష్టంతో ఆర్థిక ఇబ్బందులున్నా రైతులకు ఇచ్చిన మాట ప్రకారం రుణమాఫీకి నిర్ణయించిన సీఎం కేసీఆర్‌కు రైతుల తరపున కతజ్ఞతలు తెలపడం జరుగుతుందన్నారు.ఈ కార్యక్రమంలో దర్గా సొసైటీ చైర్మన్ ఊకంటి వనంరెడ్డి, స్థానిక కార్పొరేటర్లు మునిగాల సరోజన కరుణాకర్, ఆవాల రాధిక నరోత్తం రెడ్డి, ఇండ్ల నాగేశ్వరరావు, మండల రైతు సమితి అధ్యక్షులు కంకణాల సంపత్ రెడ్డి, డివిజన్ అధ్యక్షులు దువ్వ శ్రీకాంత్ బోల్లికొండ వినోద్ కుమార్, మెరుగు రమేష్, మెట్టుగుట్ట చైర్మన్ దువ్వ నవీన్, పట్టణ శాఖ అధ్యక్షులు వన్నె వల్లెపు ఉపేందర్ , వెన్నమల్ల రమేష్ జిల్లా నాయకులు పోలాపల్లి రామ్మూర్తి ,మాజీ చైర్మన్ పేపర్ రవి, ఈదురు అనిల్ కుమార్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

నర్సంపేట : రాష్ట్ర ప్రభుత్వం రైతు రుణమాఫీ చేయడం పట్ల బీఆర్ఎస్ కార్యకర్తలు, రైతులు హర్షం వ్యక్తం చేశారు.గురువారం పీఏసీఎస్, తెలంగాణ అమరవీరుల స్తూపం ఎదుట బీఆర్ఎస్ ఆధ్వర్యంలో కేసీఆర్ చిత్ర పటానికి పూలమాల వేసి బాణాసంచాలు పేల్చి సంబురాలు చేసుకున్నారు. 19 వేల కోట్లను విడుదల చేసి రాష్ట్రంలోని 30లక్షల మంది రైతులను ప్రభుత్వం రుణ విముక్తి చేసిందని బీఆర్ఎస్ నాయకులు రాయిడి రవీందర్ రెడ్డి అన్నారు. సీఎం కేసీఆర్ రైతు పక్షపాతిగా మరోసారి రుజువు చేసుకున్నారన్నారు.రైతు సంక్షేమానికి తెలంగాణ రాష్ట్రం దేశానికే ఆదర్శమన్నారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పట్టణాధ్యక్షులు నాగెల్లి వెంకటనారాయణ గౌడ్, మండలాధ్యక్షులు నామాల సత్యనారాయణ, మున్సిపల్ చైర్‌పర్సన్ గుంటి రజనీకిషన్, పీఏసీఎస్ చైర్మన్ మురాల మోహన్ రెడ్డి, రైతు సమన్వయ సమితి కోఆర్డినేటర్ మోతె జయపాల్ రెడ్డి, లెక్కల విద్యాసాగర్ రెడ్డి, బీఆర్‌టీయు జిల్లా అధ్యక్షులు గోనె యువరాజు, పార్టీ పట్టణ కార్యదర్శి వేణుముద్దల శ్రీధర్ రెడ్డి, ప్రచార కార్యదర్శి మండల శ్రీనివాస్, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ మినుముల రాజు, కౌన్సిలర్‌లు దార్ల రమాదేవి, దేవోజు తిరుమల సదానందం, రుద్రఓంప్రకాష్, సంపంగి సాలయ్య, భానోతు వీరన్న, బండి రమేష్, రాయరాకుల సారంగం, పెరుమండ్ల రవి, ఆబోతు రాజు, పెండ్యాల యాదగిరి, బీఆర్ఎస్ పట్టణ యువజన అధ్యక్షులు రాయిడి దుశ్యంత్ రెడ్డి, మైనార్టీ సెల్ అధ్యక్షులు ఎస్‌కే.ఇర్ఫాన్, కార్మిక విభాగం అధ్యక్షులు కొల్లూరి లక్ష్మీనారాయణ తదితులు పాల్గొన్నారు.



















దేశం గొప్ప ప్రతిభను అభివృద్ధి చేయడానికే విద్య

ఎస్సార్ ఛాన్స్‌లర్ ఎనగందుల వరదారెడ్డి



నవతెలంగాణ-హసన్‌పర్తి

దేశం గొప్ప ప్రతిభను అభివృద్ధి చేయడానికి నాణ్యమైన విద్య ఉత్తమమైన మార్గమని ఎస్సార్ వైస్ చాన్స్‌లర్ ఎనగందుల వరదారెడ్డి అన్నారు. మండలంలోని అనంతసాగర్ ఎస్సార్ విశ్వవిద్యాలయంలో కొత్త విద్యాసంవత్సరం కోసం అడ్మిట్ అయిన బిటెక్ విద్యార్థుల కోసం ఓరియంటేషన్ ప్రోగ్రాం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన ముఖ్య అతిథిగా హాజరై జ్యోతి ప్రజ్వళన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించి మాట్లాడారు. వ్యక్తి-సమాజం, దేశం-ప్రపంచ ప్రయోజనాల కోసం మన దేశం గొప్ప ప్రతిభను అభివృద్ధి చేయడానికి సార్వత్రిక నాణ్యమైన విద్య ఉత్తమమైన మార్గమని అన్నారు. ఇంజనీరింగ్, కంప్యూటర్ సైన్స్, మేనేజ్‌మెంట్, అగ్రికల్చర్, కామర్స్‌లో పిల్లల జీవితంలో తల్లిదండ్రుల పాత్రపై కొత్త కార్యక్రమాలను ప్రారంభిస్తోందన్నారు. నిజజీవిత పరిస్థితులను ధైర్యంగా ఎదుర్కోవడంలో తల్లిదండ్రుల-పిల్లల బంధం ప్రభావం చూపుతుందన్నారు. సమస్య పరిష్కార నైపుణ్యాలను మెరుగుపర్చడంలో వారికి సహాయం చేస్తుందన్నారు. విజయానికి షార్ట్‌కట్‌లు లేవని, గ్రాడ్యుయేషన్‌లో ఈ నిర్మాణాత్మక సంవత్సరాల్లో తప్పనిసరిగా కష్టపడి పనిచేయాలని విద్యార్థులకు సూచించారు. ఎస్సార్ వైస్ చాన్స్‌లర్ ప్రొఫెసర్ దీపక్ గార్గ్ మాట్లాడుతూ రాబోయే రోజుల్లో పరిశ్రమలోని అనేక మంది నిపుణులు క్యాంపస్‌లో పరిశ్రమలో జరుగుతున్న వివిధ సంఘటనలను వివరిస్తారని వివిధ కెరీర్ మార్గాల్లో మార్గనిర్దేశనం చేస్తారని తెలిపారు. డాక్టర్ రెడ్డి పాఠ్యాంశాలు, దాని అమలు వల్ల విద్యార్థులను అధిక వేతన ప్యాకేజీలతో మంచి కంపెనీలలో ఉంచడానికి వీలు కల్పిస్తుందన్నారు.విదేశాల్లో సెమినార్‌వల్ల కలిగే ప్రయోజనాలు, ఇంటర్నేషనల్ ఇంజనీరింగ్ ప్రోగ్రాంలో చేరడం వల్ల కలిగే ప్రయోజనాలను వివరించారు. ఈ కార్యక్రమంలో స్టూడెంట్ డీన్‌డాక్టర్ వి.మహేష్,డాక్టర్‌రెడ్డి, అధ్యాపకులు పాల్గొన్నారు.

ఈనెల 5 లోపు బీమా నమోదు చేసుకోవాలి : కలెక్టర్

నవతెలంగాణ-వరంగల్

ఈ నెల ఐదు లోపు రైతు భీమా 2023-24 సంవత్సరానికి గాను 14 ఆగస్టు 1964 నుండి 14 ఆగస్టు 2005 మధ్యలో జన్మించిన అర్హులైన రైతులందరిని భీమా చేయించవల్సిందిగా ఆదేశిం చారు. గురువారం అదనపు కలెక్టర్ లోకల్ బాడీ అశ్విని తానాజీ వాకాడే, పీడీ డీఆర్డీఏ, వ్యవసాయ శాఖ, ఉద్యానవన శాఖకు చెందిన వ్యవసాయ విస్తరణ అధికారులు, వ్యవసాయ, ఉద్యాన వన అధికారులు, వ్యవసాయ సహాయ సంచాలకుల తో, ఎంపీడీఓ లు, కలెక్టర్ పీ ప్రావీణ్య వివిధ అంశా ల మీద గూగుల్ మీట్ నిర్వహించి పలు ఆదేశాల ను జారీ చేసారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ...ఉపాధి హామీ పథకం లో బాగంగా పండ్ల తోటలు వేసుకునేలా రైతులను ప్రోత్సహిం చాలన్నారు.వరి నాట్లు జరుగుతున్నం దున వరి విస్తరణాన్ని ఆన్ లైన్ లో నమోదు చేయలన్నారు. పంటల వారిగా నమోదు కార్యక్రమం త్వరగా పూర్తి చేయాలన్నారు.ఆయిల్ పామ్ ను ప్రోత్స హించాలని,పంట నమోదు త్వరగా పూర్తి చేయా లన్నారు.ఎరువుల ప్రస్తుత నిల్వలు అలాగే మండ లాల వారిగా ఎక్కడైనా అవసరం ఉన్నచో జిల్లా వ్యవసాయ అధికారికి తెలియజేసి అన్ని గ్రామాల లో రైతులకు ఎరువులు అందుబాటులో ఉండే విధంగా చూడాలని తెలియజేశారు.ఈ పాస్ మిషన్ ద్వారా మాత్రమే ఎరువుల అమ్మకాలు జరిగేలా చూడాలని,అమ్మకాల క్లియరెన్సు ఎప్పటికప్పుడు చేసుకోవాలని ఆదేశించారు. కావున అర్హులైన రైతులందరినీ భీమా చేసుకునే విధంగా చూడాలన్నారు. చనిపోయిన రైతు వివరాలను భీమా కంపెనీకి ఎలాంటి జాప్యం లేకుండా త్వరగా పంపాలన్నారు.పి. యం. కిసాన్ కి సంబందించి ఇంకా ఈ కేవైసి చేయించుకోని రైతులను గుర్తించి ఫెసియల్ ఆప్ ద్వారా ఈ- కే వై సి చేయించాల న్నారు.విత్తనాలు, ఎరువులు, పురుగు మందుల షాపులను 100 శాతం తనిఖీ చేసి చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ఎస్ ఆర్ ఈ జీ ఎస్ పథకం లో భాగంగా పండ్ల తోట ల సాగు కొరకు చేయాలిసిన లబ్ధిదారుల ఎంపిక ను శనివారం వరకు పూర్తి చేయాలని ఎంపీడీఓ లను ఆదేశించారు.

మానవత్వాన్ని చాటుకున్న ఆటో డ్రైవర్



నవతెలంగాణ-కమలాపూర్

మండలంలోనిఉప్పలపల్లికి చెందినఅమరగొండ శ్రీనివాస్ ఎర్రగట్టులోని తన పిల్లల ఫీజు కట్టడానికి వెళ్తుంటే కమలపూర్ బస్టాండ్‌వద్ద తన ద్విచక్ర వాహనంపై నుండి రూ.20 వేలు నగదుఉన్న బ్యాగ్ పడిపోయింది. కాగా కమలాపూర్‌కు చెందిన ఆటోడ్రైవర్ పెండం రాజుకు బ్యాగు దొరకడంతో సిఐ సంజీవ్ ఆధ్వర్యంలో బ్యాగ్, రూ.20 వేలను శ్రీనివాస్ కి అప్పగించారు. ఇందుకు సహకరించిన బ్లూ కోట్ సిబ్బంది కానిస్టేబుల్స్ సురేష్, సురేందర్ లను డ్రైవర్ పెండం రాజు లను సీఐ సంజీవ్ ప్రత్యేకంగా అభినందించారు.

రోడ్డు ప్రమాదంలో మిషన్ భగీరథ కాంట్రాక్టర్ మృతి



నవతెలంగాణ-శాయంపేట

మండలంలోని తహరాపూర్ గ్రామానికి చెందిన అల్లం రాజ కొమురయ్య (55) రోడ్డు ప్రమాదంలో మరణించిన సంఘటన గురువారం రాత్రి చోటుచేసుకుంది. హనుమకొండ లో నివాసం ఉంటున్న రాజ కొమురయ్య పని నిమిత్తం స్వగ్రామానికి వచ్చి పని ముగించుకొని తిరిగి ద్విచక్ర వాహనంపై హనుమకొండ కు వెళ్తుండగా దామెర స్టేజి సమీపంలోని శ్రీహర్ష పాఠశాల ముందు జరిగిన రోడ్డు ప్రమాదంలో రాజ కొమురయ్య గాయపడి అక్కడికక్కడే మతి చెందాడు. ఈ విషయం తెలియడంతో తాహారాపూర్ గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి. మిషన్ భగీరథ కాంట్రాక్టర్ గా రాజ కొమురయ్య మండల ప్రజలకు సుపరిచితుడు.

స్వర్ణ నంది అవార్డు గ్రహీత గురు బ్రహ్మచారికి ఘన సన్మానం



నవతెలంగాణ-పర్వతగిరి

తెలంగాణ రాష్ట్ర భాషా సాంస్కృతిక శాఖ వారి సౌజన్యంతో శ్రీ శాంతి కష్ణ సేవా సమితి తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దశాబ్ది మహోత్సవముల సందర్భంగా రవీంద్ర భారతిలో మండలంలోని చింత నెక్కొండ గ్రామానికి చెందిన మియాపురపు గురు బ్రహ్మచార్యులు కు వాస్తు జ్యోతిష్య, పురోహిత, వేద పండిత బిరుదుల తో పాటు స్వర్ణ నంది అవార్డు ను అందుకున్నారు. ఈ సందర్భంగా చింత నెక్కొండ విశ్వబ్రాహ్మణ సంఘం, చింత నెక్కొండ ప్రజలు ఆయనను గురువారం అభినందించారు.

కూలిన ఇండ్లకు నష్టపరిహారం పంపిణీ



నవతెలంగాణ-ఖానాపురం

మండలంలో గత ఏడాది సెప్టెంబర్‌లో కురిసిన భారీ వర్షాలకు మండలవ్యాప్తంగా 38 ఇండ్లు గోడలుకూలి నేలమట్టమయ్యాయి. స్పందించిన ఎమ్మెల్యే సుదర్శన్‌రెడ్డి వారికి అండగా ఉండి నష్టపరిహారం అందిస్తామని హామీ ఇచ్చారు. గతంలో ఇచ్చిన హామీని నెరవేర్చుతూ గురువారం భారీ వర్షానికి ఇండ్లు కూలిపోయిన బాధితులకు చెక్కులు ఎంపీపీ వేములపల్లి ప్రకాష్‌రావు పంపిణీ చేశారు. ఇచ్చిన మాట నిలబెట్టుకొని వర్షాలకు గూడు కోల్పోయి నిరాశ్రయులుగా ఉన్న బాధితులకు అండగా ఉండి నష్టపరిహారం అందించిన ఎమ్మెల్యేకు కతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ బత్తిని శ్రీనివాస్, డిప్యూటీ తహశీల్దార్ సృజన్‌కుమార్,సర్పంచులు,ఎంపీటీసీలు, బీఆర్ఎస్‌నాయకులు పాల్గొన్నారు.

పంట క్షేత్రాలను సందర్శించిన వ్యవసాయ శాస్త్రవేత్తలు



నవతెలంగాణ-శాయంపేట

మండలంలోని సూరంపేట, గట్లకానిపర్తి, తహరాపూర్ గ్రామాలలోని పంట క్షేత్రాలను గురువారం కృషి విజ్ఞాన కేంద్రం వ్యవసాయ శాస్త్రవేత్తలు డాక్టర్ రాజు, డాక్టర్ సౌమ్య వ్యవసాయ అధికారులతో కలిసి క్షేత్రస్థాయిలో సందర్శించి పరిశీలించారు. చీడపీడల నిర్ధారణ కొరకు క్షేత్రస్థాయిలో పత్తి పంటలను, మిర్చి నారుమడులను పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అధిక వర్షాలతో పత్తి పంట ఎదుగుదల లేక ఎర్ర బడిందని తెలిపారు. దీని పెరుగుదల కు కాంప్లెక్స్ ఎరువులు 19:19:19 వాడాలని సూచించారు. వారి వెంట మండల వ్యవసాయ అధికారి గంగాజమున, ఏ ఈ ఓ రాకేష్, బేయర్ క్రాఫ్ట్ సైన్స్ డెవలప్మెంట్ ఆఫీసర్ లక్ష్మీనారాయణ, సర్పంచ్ బోల్లెడ్ల రజిత రఘుపతి రెడ్డి, బొమ్మకంటి సాంబయ్య రైతులు పాల్గొన్నారు.


బాధిత కుటుంబానికి జంగా పరామర్శ



నవతెలంగాణ-కాజీపేట

గ్రేటర్ వరంగల్ మాజీ కార్పొరేటర్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మాజీ కార్పొరేటర్ తొట్ల రాజుయాదవ్ తల్లి తొట్ల లచ్చమ్మ గురువారం మరణించగా ఆమె భౌతికయానికి ఉమ్మడి వరంగల్ జిల్లా మాజీ డిసిసిబి చైర్మన్ జంగా రాఘవరెడ్డి, వర్ధన్నపేట నియోజకవర్గ కో-ఆర్డినేటర్ నమిండ్ల శ్రీనివాస్ పూలమాలవేసి నివాళులర్పించి కుటుంబానికి ప్రగడ సానుభూతి తెలియజేసి అంతిమయాత్రలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ విజయ శ్రీరాజలి, యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు రేపల్లె రంగనాథ్, ఎంపిటిసి రోండి రాజు, సుంచు చంద్రయ్య, గంగుల శ్రీనివాస్ రెడ్డి, కట్కూరి రమేష్, గుర్రపు కోటేశ్వర్, బోయిని కుమార్ యాదవ్,కాంటెస్ట్ కాంగ్రెస్ కార్పొరేటర్ సందేల విజయ్, వస్కుల శంకర్, బైరి లింగం, పిఎసిఎస్ డైరెక్టర్ మెరుగు రాజయ్య, బిళ్ల రవి, బండిరాజు, స్టేట్ సోషల్ మీడియా కోఆర్డినేటర్ భైరబోయిన రమేష్, నీలం వేణు, వాస్కుల శీను, దొంగల కుమార్, కొప్పుల నవీన్, నాగేష్, తొట్టే ప్రవీణ్, ప్రసాద్, గణేష్, నరేందర్, చింటూ, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

తొలిమెట్టు శిక్షణ కేంద్రాన్ని సందర్శించిన డీఆర్పీలు



నవతెలంగాణ-ఐనవోలు

మండల కేంద్రంలోని ఉన్నత పాఠశాలలో గురువారం జరుగుతున్న తొలిమెట్టు శిక్షణ కార్యక్రమాన్ని జిల్లా రిసోర్స్ సభ్యులు పి డబ్ల్యూ సి పవన్ కుమార్ ఏ శ్రీధర్ సందర్శించి ఉపాధ్యాయులతో ఇంటరాక్షన్ అయ్యారు. శిక్షణ పట్ల సంతప్తి చెందారు. ఈ శిక్షణను సద్వినియోగం చేసుకొని విద్యార్థుల్లో సామర్థ్యాలు పెంపొందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల నోడల్ ఆఫీసర్ డాక్టర్ టి.రమేష్, హెచ్ఎం పాక శ్రీహర్షుడు, అసిస్టెంట్ సెక్రటరీ గొట్టిముక్కుల శ్రీనివాస్ రెడ్డి, రిసోర్స్ పర్సన్స్ చుంచుకాల లింగారావు, అశోక్ వర్ధన్ రెడ్డి, సిఆర్పిలు రాజ్ కుమార్, రేవతి ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

గడ్డిమందు పిచికారిపై పోలీసులకు ఫిర్యాదు

నవతెలంగాణ-చెన్నారావుపేట

వరి నారు మడికి గడ్డి మందు పిచికారి చేసిన అగాంతకులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు మండల పరిధిలోని జల్లి గ్రామానికి చెందిన రైతు జక్కా అశోక్ యాదవ్ తెలిపారు. గురువారం మండల కేంద్రంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ నెక్కొండ, నర్సంపేట ప్రధాన రహదారి పక్కన దాదాపు 8 ఎకరాల వరి నారు పోసినట్లు తెలిపారు. వరి నారు మడికి గుర్తుతెలియని అగంతకులు గడ్డి మందును పిచికారి చేశారని, దీంతో నారు మొత్తం ఎండిపోయిందని, వారిని వెంటనే గుర్తించి చట్టపరమైన చర్యలు తీసుకొని నాకు న్యాయం చేయాలనిఎస్సై తోట మహేందర్‌ను కోరినట్లు పేర్కొన్నారు.


ఎస్సైని సన్మానించిన ఆరెకుల సంక్షేమ సంఘం

ఎల్కతుర్తి : ఎస్సైగా బాధ్యతలు చేపట్టిన గోదారి రాజకుమార్ ను, మండల ఆరెకుల సంక్షేమ సంఘం మండల అధ్యక్షులు కుడితాడి రాజు, మండల సర్పంచ్ల ఫోరం అధ్యక్షులు బూర్గుల రామారావు, జిల్లా ఉపాధ్యక్షులు హింగే భాస్కర్, బిజెపి మండల అధ్యక్షుడు కుడితాడి చిరంజీవి, హింగే రవీందర్, సంఘ నాయకులు సుకినే రామచంద్రరావు, ఎనుక మూరి చంద్రావు, హింగే అశోక్, రాజేశ్వరరావులు పుష్పగుచ్ఛం అందించిశాలువాతో ఘనంగా సత్కరించారు.

జీపీ భవన నిర్మాణం పనులు ప్రారంభమెప్పుడు ?

ఐనవోలు : మండలంలోని నందనం గ్రామంలో నూతన గ్రామపంచాయతీ కార్యాలయానికి సాక్షాత్తు పంచాయతీరాజ్ శాఖ మంత్రి భూమి పూజ చేసి సంవత్సర కాలమైన పునాది తీసింది లేదు. నిర్మాణం మొదలుపెట్టింది లేదని ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు సమ్మెట మహేందర్ , యాకర సాంబయ్య, బండి సంపత్, దోమకొండ హరీష్‌లు ప్రశ్నించారు.

సమ్మె చేస్తున్న జీపీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి







నవతెలంగాణ-హనుమకొండ

రాష్ట్రవ్యాప్తంగా గ్రామపంచాయతీ కార్మికులు 50 వేల మందికి పైగా తమ న్యాయమైన డిమాండ్స్ సాధనకై నెల రోజులుగా సమ్మెచేస్తూన్న పరిష్కరించకుండ రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్య పూరితంగా వ్యవహరించడం అత్యంత దుర్మార్గమని భారతీయ ఖేత్ మజ్దూర్ యూనియన్ జాతీయకార్యవర్గ సభ్యులు తాటిపాముల వెంకట్రాములు విమర్శించారు. గ్రామపంచాయతీ కార్మికుల ఆత్మగౌరవాన్ని దెబ్బతీసే విధంగా ఉన్న మల్టీపర్పస్ వర్కర్ విధానాన్ని తక్షణమే రద్దు చేయాలన్నారు. గ్రామ పంచాయతీ వర్కర్లను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని ,పీఎఫ్, ఈఎస్ఐ, ప్రమాద బీమా లాంటి సౌకర్యాలు కల్పించాలని, నిత్యవసర వస్తువుల ధరలుచుక్కలంటి అత్యంత దుర్భరంగా జీవిస్తున్న గ్రామ పంచాయతీ సిబ్బందికి ప్రభుత్వ జీవో 60 ప్రకారం కనీస వేతనం 19,500వేల రూపాయలు చెల్లించాలని,ప్రమాదవశాత్తు మరణిస్తే 10 లక్షల రూపాయలు ఎక్స్‌గ్రేషియో చెల్లించాలని, ఉద్యోగ భద్రత కల్పించాలని మొదలైనన్యాయ సమ్మతమైన డిమాండ్ల సాధన కోసం చేస్తున్న సమ్మెను ప్రభుత్వం పరిష్కరించడానికి బదులుగా అణిచివేసేందుకు పూనుకోవడం అత్యంత గర్హనీయమన్నారు. గ్రామాలలో కార్మికుల సమ్మె వలన అంటు వ్యాధులు ప్రబలే ప్రమాదం ఉందన్నారు. ఇప్పటికైన ప్రభుత్వం కార్మిక వ్యతిరేక విధానాలకు స్వస్తిపలికి , మొద్దు నిద్రను వదలి వెంటనే యూనియన్ నాయకులను పిలిచి చర్చలు జరిపి సమస్యలను పరిష్కరించి సమ్మెను విరమింపచేయాలని వెంకట్రాములు డిమాండ్ చేశారు. లేనిచో ప్రజా ఆగ్రహానికి గురికావాల్సివస్తుందని హెచ్చరించారు.

అధికారుల వేధింపులు ఆపాలి

చెన్నారావుపేట : గ్రామపంచాయతీ కార్మికుల సమ్మెపై రాష్ట్ర ప్రభుత్వం స్పందించకుంటే ఉధతం చేస్తామని పంచాయతీ వర్కర్ల సంఘం మండల అధ్యక్షుడు కంచె దూడయ్య హెచ్చరించారు. గురువారం మండల కేంద్రంలో పంచాయతీ వర్కర్ల సమ్మె 30 ,వ రోజుకు చేరుకున్న సందర్భంగా బిక్షటన చేసి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, కలెక్టర్ కార్యాలయం ఎదుట వర్షాన్ని కూడా లెక్క చేయకుండా తమ సమస్యలు పరిష్కరించాలని కార్మికులు నిరసన తెలుపుతున్న ప్రభుత్వం నుంచి స్పందన కరువైందన్నారు. సమ్మె పట్ల సీఎం కేసీఆర్ మొండి వైఖరిని విడాలని కోరారు. రాష్ట్రవ్యాప్తంగా గ్రామపంచాయతీలో పనిచేస్తున్న పంచాయతీ వర్కర్లను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించి వారికి కనీస వేతనం అమలు చేసి, ఉద్యోగ ఉద్యోగ భద్రత ఈ ఎస్ ఐ, పిఎఫ్, వంటి సౌకర్యాలు కల్పించాలని డిమాండ్ చేశారు. సమ్మెలో పాల్గొంటున్న కార్మికులపై అధికారుల వేధింపులు ఆపాలన్నారు. తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం స్పందించి కార్మికుల న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు గార్నపల్లి రాజు, పుటికల ప్రభాకర్, ప్రధాన కార్యదర్శి కుసుమ సురేష్, సలహా కార్యదర్శిలు ఎండి.పాషా, రాజు, పంతులు, కళ్యాణ్, బాబు, ఉపేందర్, ఫుల్ సింగ్, స్వరూప, ఎల్లక్క ,రాజేందర్, యాకయ్య, నరసయ్య, వెంకట్ రెడ్డి, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

వేలేరు :గ్రామ పంచాయితీ సిబ్బంది 29వ రోజు సమ్మె చేస్తున్న క్రమంలో మాజీ మంత్రి రాష్ట్ర బిజెపి నాయకులు గుండె విజయ రామారావు గ్రామ పంచాయతీ సిబ్బందికి మద్దతు పలికారు. వారు మాట్లాడుతూ సీఎం కేసీఆర్ గ్రామ పంచాయతీ సిబ్బందికి ఇచ్చిన హామీ నెరవేర్చలేదని సిబ్బందిని మోసం చేశారని మల్టీపర్పస్ విధానాన్ని రద్దు చేయాలని 11వ పిఆర్సి ప్రకారం వేతనాలు చెల్లించాలని రాష్ట్ర వ్యాప్తంగా గ్రామపంచాయితీల సిబ్బంది చేస్తున్న సమ్మె నేటికి 29 రోజులు అవుతున్నా నిమ్మకు నీరెత్తినట్లు పట్టించుకోకపోవడం బాధాకరం అన్నారు. సీఎం కేసీఆర్ ఎన్నో అభివద్ధి కార్యక్రమాలు చేపడుతున్న జీపీ సిబ్బంది చేస్తున్న సమ్మె వారికి కనిపించడం లేదని వారిని పట్టించుకోకపోవడం సరికాదని అన్నారు. ఇప్పటికైనా వెంటనే ప్రభుత్వం స్పందించి జీపీ సిబ్బందిని ప్రభుత్వ ఉద్యోగుల గుర్తించి సమస్యలు పరిష్కరించాలన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షులు కాట్రేవుల రాజు యాదవ్,మండల ప్రధాన కార్యదర్శి ఇట్టబో యిన రాజమౌళి, బీజేవైఎం అధ్యక్షులు మాలోతు రాజు, కుర్సపల్లి రాజు, రవి, శివలు పాల్గొన్నారు.

పింగిలి కళాశాలలో చంద్రయాన్ పై సదస్సు



నవతెలంగాణ-ఎన్జీవోస్ కాలనీ

హనుమకొండ వడ్డేపల్లి పింగిలి ప్రభుత్వ మహిళా కళాశాల (స్వయం ప్రతిపత్తి)లో భౌతిక శాస్త్ర విభాగం, ఐక్యూఎసీ సంయుక్త ఆధ్వర్యంలో చంద్రుని పైకి భారతదేశ యాత్ర చంద్రయాన్ గురించి గురువారం ఒక రోజు సదస్సును నిర్వహించినట్లు కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ చంద్రమౌళి తెలిపారు. ఈ సదస్సుకు ఇస్రో మాజీ సీనియర్ సైంటిస్ట్ డాక్టర్ అపూర్వ కంజిలాల్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ శ్రీహరికోట, సతీష్ ధావన్ అంతరిక్ష కేంద్రం లోని రెండవ ప్రయోగ వేదిక నుండి దీన్ని ఎల్‌విఎమ్-ఎమ్4 వాహక నౌక ద్వారా ప్రయోగించారు. ఆగస్టు 23న రోవరు చంద్రునిపై దిగే అవకాశం ఉందన్నారు. విద్యార్థులకు అంతరిక్షం అంటే ఏమిటి అని అంశం మొదలుకొని భారతదేశం అంతరిక్షంలోనికి అడుగుపెట్టిన తొలి ప్రస్థానం నుంచి నేటి చంద్రయాన్ ప్రయోగం వరకు ప్రతి అంశమును విద్యార్థులకు వివరించారు. సాంకేతిక పరిజ్ఞానం ఒక్క సైన్స్ విద్యార్థులకే కాదు అన్నిసబ్జెక్టుల విద్యార్థులకు అవసరం. పోటీ పరీక్షలలో విజయం సాధించాలంటే విద్యార్థులకు సైన్స్ పట్ల కనీస అవగాహన అవసరమని అన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ జి. సుహాసిని పరీక్షల నియంత్రణ అధికారి డాక్టర్ డి. రామకష్టారెడ్డి, అకాడమిక్ కో-ఆర్డినేటర్ డాక్టర్ డి. పార్వతి, భౌతిక శాస్త్ర విభాగాధిపతి డాక్టర్ సిహెచ్. స్నేహలత రెడ్డి విభాగ అధ్యాపకురాలు ఎన్. కిరణ్మయి ఇతర అధ్యాపక బందం, విద్యార్థినులు పాల్గొన్నారు.

గుండెపోటుతో వ్యక్తి మృతి

నవతెలంగాణ-హసన్‌పర్తి

మండలంలోని ఎర్రగట్టుగుట్టకు చెందిన సామల సురెందర్ బుధవారం ఆలేరులో గుండెపోటుతో మృతి చెందాడు. మృతునికి భార్య ఇద్దరు పిల్లలు. మృతి విషయం తెలిసిన గవర్నర్ పీఆర్ఓ కంకట రాజారాం, వరంగల్ ప్రెస్ క్లబ్ మాజీ అధ్యక్షుడు పిన్న శివకుమార్, గ్రేటర్ వరంగల్ ప్రెస్ క్లబ్ ఎగ్జిక్యూటీవ్ కమిటీ మెంబర్ కందుకూరి సంజీవ్, కార్పోరేటర్ గురుమూర్తి శివకుమార్, బీఆర్ఎస్ డివిజన్ అధ్యక్షుడు పావుశెట్టి శ్రీధర్, బీజేపీ నాయకులు రావు పద్మ, అశోక్, మాజీ ఎమ్మెల్యేలు మార్తినేని ధర్మారావు, కొండేటి శ్రీధర్ మృతుని కుటుంబాన్ని పరామర్శించి అంత్యక్రియల్లో పాల్గొన్నారు.

ముర్రుపాలతోనే వ్యాధి నిరోధ శక్తి పెంపు

ఐసీడీఎస్ సూపర్వైజర్ మంజుల

నవతెలంగాణ-శాయంపేట

బిడ్డ పుట్టిన గంటలోపు తల్లి నుండి వచ్చే ముర్రుపాలను త్రాగించడం వల్ల పుట్టిన బిడ్డకు జీవిత కాలం వ్యాధి నిరోధక శక్తి పెరుగుతుందని ఐసిడిఎస్ సూపర్వైజర్ మంజుల అన్నారు. మండలంలోని పత్తిపాక అంగన్వాడి కేంద్రంలో గురువారం తల్లిపాల వారోత్సవాలలో భాగంగా గర్భిణీలు, తల్లులు, కిశోర బాలికలకు తల్లిపాల విశిష్టత గురించి, తల్లిపాల ద్వారా బిడ్డకు కలిగే ఆరోగ్య ప్రయోజనాల గురించి ఆమె వివరించారు. ఈ సందర్భంగా మంజుల మాట్లాడుతూ బిడ్డ పుట్టిన వెంటనే నీరు, డబ్బా పాలు తాగించవద్దని సూచించారు. తల్లిపాలలోనే బిడ్డకు కావలసిన పౌష్టికాహారం లభిస్తుందన్నారు. అనంతరం అంగన్వాడి కేంద్రంలోని పిల్లలకు నులిపురుగుల నివారణకు ఆల్బెండజోల్ మాత్రలను వేశారు. ఈ కార్యక్రమంలో ఏఎన్ఎంలు హేమలత, స్వరూప, అంగన్వాడీ టీచర్లు రమాదేవి, హైమావతి, చంద్రకళ, స్వప్న, ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

తల్లిపాలు బిడ్డకు శ్రేష్టమైనవి

హసన్‌పర్తి : తల్లి పాలు బిడ్డకు శ్రేష్టమైనవని అంగన్‌వాడీ సూపర్‌వైజర్ స్వరూప అన్నారు. మండల కేంద్రంలోని ఆయా అంగన్‌వాడీ కేంద్రాలలో తల్లిపాల వారోత్సవాల వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అంగన్‌వాడీ టీచర్లు, ఆయాలు, గర్భిణీలు, బాలింతలు, కిశోరబాలికలతో కలిసి ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్లు స్వరూప, విమల, కమల, భవాణి, భాగ్యలక్ష్మీ మహేశ్వరి, రజనీ, తదితరులు పాల్గొన్నారు.

ఎస్సైని కలిసిన మండల బీఆర్ఎస్ నాయకులు

నవతెలంగాణ-ఖానాపురం

మండలంలోని బిఆర్ఎస్ నాయకులు గురువారం నూతనంగా నియమితులైన ఎస్సై మాధవ్ గౌడ్‌ను మర్యాదపూర్వకంగా కలిసి శాలువా కప్పి పుష్పగుచ్ఛం అందించారు. ఎస్ఐని కలిసిన వారిలో సొసైటీ వైస్ చైర్మన్ దేవినేని వేణు కష్ణ, ఉపసర్పంచ్ మేడిద కుమార్,రైతుబంధు మండల కన్వీనర్ కుంచారపు వెంకట్ రెడ్డి,బిఆర్ఎస్ సోషల్ మీడియా మండల కన్వీనర్ దాసరి రమేష్, ఖానాపురం మాజీ సర్పంచ్ తక్కలపల్లి రమేష్ వార్డు సభ్యులు ఉప్పు రాజు ,మైనుద్దీన్ నాయకులు దేవినేని ప్రసాద్,గులాం మహమ్మద్, వల్లభనేని కిరణ్,గుండ్లపల్లి విజయ్, బోడ దేవా, దేవినేని పిచ్చేశ్వరరావు, ఒర్సు రవి తదితరులు ఉన్నారు.

శిక్షణతో ఉపాధ్యాయులకు నైపుణ్యం మెరుగు

జిల్లా అకాడమిక్ మానిటరింగ్ ఆఫీసర్ శ్రీనివాస్



నవతెలంగాణ-శాయంపేట

ఉపాధ్యాయులకు వృత్తి శిక్షణ ద్వారా మంచి అనుభవం, నైపుణ్యం వస్తుందని జిల్లా అకాడమిక్ మానిటరింగ్ ఆఫీసర్ శ్రీనివాస్ అన్నారు. మండల కేంద్రంలోని బాలికల ఉన్నత పాఠశాలలో గత రెండు రోజులుగా నిర్వహిస్తున్న ఎఫ్ఎల్ఎన్ శిక్షణ శిబిరాన్ని గురువారం సీఎంఓ రాధతో పాటు ఆయన సందర్శించి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శిక్షణలో నేర్చుకున్నటువంటి మెలకువలను ఉపాధ్యాయులు తరగతి గదిలోపల ఆచరించాలని సూచించారు. విద్యార్థులలో మౌలిక భాష, గణిత సామర్థ్యాలను పెంపొందించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కోర్సు డైరెక్టర్ వెంకటేశ్వరరావు, ట్రైనింగ్ ఇంచార్జ్ స్కూల్ కాంప్లెక్స్ హెచ్ఎం అనురాధ, బాలికల ఉన్నత పాఠశాల హెచ్ఎం రమాదేవి, ఆర్పీలు సంధ్యా, రజిత, సి ఆర్ పి అశోక్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

బోధనాభ్యసన ప్రక్రియ విజయవంతానికి తొలిమెట్టు

వేలేరు : పాఠశాలల్లో బోధనాభ్యసన ప్రక్రియ విజయవంతానికి తొలిమెట్టు ఉపయోగపడుతుందని మండల విద్యాశాఖ నోడల్ అధికారి మహేష్ నాయక్ , జెడ్పిహెచెస్ వేలేరు కాంప్లెక్స్ హెచ్ ఎం నాగకుమారి తెలిపారు. మండల విద్యా వనరుల కేంద్రం వేలేరులో మండలంలోని ప్రాథమిక పాఠశాలల ఉపాధ్యాయులకు తెలుగు సబ్జెక్ట్‌పై తొలిమెట్టు రెండురోజుల శిక్షణ నిర్వహించారు. ఈ సందర్భంగా మహేశ్ నాయక్, నాగకుమారి మాట్లాడుతూ ఉపాధ్యాయులు తొలిమెట్టు శిక్షణను ఉపయోగించి విద్యార్థులలో విద్యాసామర్థ్యాల పెంపుదలకు కృషి చేయాలని తెలిపారు. కార్యక్రమానికి రిసోర్సు పర్సన్లుగా ఎస్ ప్రవీణ్ కుమార్, ఎస్.సుజాతలు వ్యవహరించారు. కార్యక్రమంలో సీఆర్పీలు మొగిలిచెర్ల శ్రీనివాస్, వెంకటేష్, మండలంలోని ప్రాథమికోన్నత, ప్రాథమిక పాఠశాలల హెచ్ ఎం లు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

5న నిరసన ప్రదర్శనను జయప్రదం చేయండి

టీపీటీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి కడారి బోగేశ్వర్

నవతెలంగాణ-హన్మకొండ

వరంగల్ ,హన్మకొండ జిల్లాల జడ్పీ కార్యాలయం ఎదుట ఈనెల 5న జరిగే నిరసన కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని టిపిటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి కడారి భోగేశ్వర్ పిలుపునిచ్చారు. గురువారం హన్మకొండ లోని కార్యాలయంలో జరిగిన జరిగిన జిల్లా ఉపాధ్యక్షుడు జె.స్వామి అధ్యక్షతన జరిగిన టి పి టి ఎఫ్ జిల్లా కమిటి సమావేశం లో రాష్ట్ర కార్యదర్శి కడారి భోగేశ్వర్ హాజరై మాట్లాడుతూ పెండింగ్‌లో ఉన్న బిల్లులు అన్నింటిని వెంటనే మంజూరు చేస్తూ, జి.పి.ఎఫ్ మంజూరు చేయబడి లోన్లు, పార్ట్ ఫైనల్స్ దరఖాస్తు చేసుకున్న నెలలోనే గత మాదిరిగా చెల్లింపు జరగాలని డిమాండ్ చేశారు. ఆగస్టు 5 న వరంగల్ (హన్మకొండ) జిల్లా పరిషత్ కార్యాలయం ముందు తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్ నిర్వహించే నిరసన కార్యక్రమాన్ని జిల్లా, మండల, రాష్ట్ర నాయకులు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ దర్శిని సంపాదకులు వి.అజయ్ బాబు,జిల్లా ఉపాధ్యక్షులు జె.స్వామి జిల్లా ప్రధాన కార్యదర్శి పూజారి మనోజ్, పూర్వ జిల్లా ప్రధాన కార్యదర్శి . అశోక్, వరంగల్, కిలా మండల అధ్యక్ష కార్యదర్శులు,పూర్ణ చందర్, రమేష్ ,దినేష్, కనక స్వామి,కిష్టయ్య తదితరులు పాల్గొన్నారు.

ఛలో హైదరాబాద్‌ను విజయవంతం చేయండి

నవతెలంగాణ-హన్మకొండ

గురుకుల ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం కోసం రేపు 5న చలో హైదరాబాద్ ఇందిరా పార్క్ వద్ద జరిగే మహాధర్నాను విజయవంతం చేయాలని టీఎస్ యుటిఎఫ్ హనుమకొండ జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ఏం సదాశివరెడ్డి, పెండెం రాజు విజ్ఞప్తి చేశారు. గురుకుల పాఠశాలలో ఏకరూప పరిపాలన అందించాలని, గురుకుల ఉపాధ్యాయులకు బదిలీలు, పదోన్నతులు నిర్వహించాలని, హెల్త్ కార్డులు ఇవ్వాలని, కేర్ టేకర్ ను నియమించాలని, మహిళా ఉపాధ్యాయులను నైట్ డ్యూటీ ల నుంచి మినహాయించాలని, పారిటీ స్కేల్స్ అమలు చేయాలని, సమాన పనికి సమాన వేతనం చెల్లించాలని తదితర డిమాండ్ల సాధన కోసం మహాధర్నా కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఇట్టి ధర్నా కార్యక్రమానికి గురుకుల పాఠశాలలో అన్ని యాజమాన్యాల ఉపాధ్యాయులు అధిక సంఖ్యలో హాజరై ఛలో హైదరాబాద్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

ఆర్థిక సాయం అందజేత

నవతెలంగాణ-చెన్నారావుపేట

ఇటీవల మండల పరిధిలోని జల్లి గ్రామానికి చెందిన ఎండి.యాకోబు అనారోగ్యంతో మతి చెందిన విషయాన్ని తెలుసుకున్న నర్సంపేట కబడ్డీ జోనల్ అసోసియేషన్ అధ్యక్షుడు కంది కృష్ణచైతన్యరెడ్డి,మృతుడి కుటుంబాన్ని గురువారం పరామర్శించారు. ఈసందర్భంగా ఆయన బాధిత కుటుంబానికి 50 కిలోల బియ్యాన్ని అందించారు. ఆయన వెంట నాయకులు తదితరులు పాల్గొన్నారు.

జీపీ భవన నిర్మాణానికి రెండు గుంటల స్థలం వితరణ

నవతెలంగాణ-పర్వతగిరి

మండలం లోని ఏ బి తండా గ్రామపంచాయతీ భవన నిర్మాణానికి గాను ఉట్టి తండాకు చెందిన ఎస్టీ సెల్ మండల ప్రధాన కార్యదర్శి గుగులోతు కిషన్ నాయక్ పద్మ రెండు గుంటల భూమిని రెండు లక్షల రూపాయలతో కొనుగోలు చేసి కిషన్ నాయక్ తండ్రి కీర్తిశేషులు లచ్చా నాయక్ స్మారకార్థం వితరణ చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ఉప సర్పంచ్ శ్యామల వెంకటరామరెడ్డి, వార్డు సభ్యులు, గ్రామ పెద్దలు, నాయకులు, కార్యకర్తలు పాల్గొని గుగులోతు కిషన్ నాయక్ ను అభినందించి శాలువాతో సన్మానించారు.

నాలాలను సందర్శించిన టీడీపీ నేతలు

నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా

నగరంలో వరదల వచ్చిన నేపథ్యంలో హనుమకొండలోని పెద్దమ్మగడ్డ, కొత్తూరు డబ్బాలు, నయీం నగర్, బొందిలి వాగు నాలా, భద్రకాళి చెరువుల ను రాష్ట్ర టిడిపి బృందం సందర్శించారు. అనంతరం హరిత హోటల్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో బంటు వెంకటేశ్వర్లు అర్షనపల్లి విద్యాసాగర్ రావు మాట్లాడుతూ టిడిపి తెలంగాణ పార్టీ ఆధ్వర్యంలో వరద బాధితులను 4వేల విలువ చేసే నిత్యవసర సరుకులు, వరదల్లో కొట్టుకొని చనిపోయిన బాధిత కుటుంబాలకు రూ.10వేల ఆర్థిక సహాయం అందించడంతోపాటు మోరాంచ గ్రామంలో 300 మందికి దుప్పట్లు, నిత్యావసరా సరుకులు పంపిణీ చేశామన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఎస్సీ సెల్ అధ్యక్షులు పోలంపల్లి అశోక్, జహీరాబాద్ పార్లమెంట్ అధ్యక్షులు పైడి గోపాల్ రెడ్డి, నల్గొండ పార్లమెంట్ అధ్యక్షులు కసిరెడ్డి శేఖర్ రెడ్డి రాష్ట్ర ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి గుడిపు రాఘవులు, వరంగల్ నియోజకవర్గ ఇన్చార్జి యం. డీ. రహీమ్, రాష్ట్ర మైనార్టీ అధ్యక్షులు ఆబిబ్ అలీ, రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీలు పెద్దోజు రవీంద్ర చారి, రఘు బాబు తదితరులు పాల్గొన్నారు.

విద్యాసంస్థల్లోకి అనుమతి లేదనడం సరైనది కాదు

నవతెలంగాణ-శాయంపేట


విద్యార్థి సంఘాల, ప్రజాసంఘాల నాయకులను, మీడియాను విద్యా సంస్థల లోనికి రావద్దని అనే హక్కు ప్రభుత్వానికి లేదని బి ఎస్ ఎస్ వరంగల్ జిల్లా అధ్యక్షులు మొగ్గం సుమన్ అన్నారు. మండల కేంద్రంలో గురువారం అయన విలేకరులతో మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర విద్యాశాఖ కమిషనర్ దేవసేన గురుకుల పాఠశాలలోకి, కేజీబీవీ పాఠశాలలోకి విద్యార్థి సంఘాల నాయకులు, ఇతర సంఘాల నాయకులకు అనుమతి లేదని చెప్పడం సరైనది కాదని అన్నారు. కమిషనర్ దేవసేన డిఈఓలకు, ఆర్సీఓలకు ఆదేశాలు జారీ చేయడం సరైనది కాదని, తక్షణమే ఇచ్చిన ఉత్తర్వులను వెనక్కి తీసుకోవాలన డిమాండ్ చేశారు. వసతి గహాలలో విద్యార్థులకు అనేక రకాల సమస్యలు ఉంటాయని, వారి సమస్యలు బయట చెప్పుకోకుండా చేయడం మంచిది కాదని, ప్రభుత్వం ఇలాంటి నిర్ణయాలు తీసుకోవడం మానివేయాలని అన్నారు. ఇలాంటి నిర్ణయాలతో రాష్ట్ర వ్యాప్తంగా విద్యా వ్యవస్థను నాశనం చేస్తూన్నారని మండిపడ్డారు.

విద్య కమిషనర్ తీసుకున్న నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని, లేనియెడల రానున్న రోజుల్లో రాష్ట్ర వ్యాప్తంగా విద్యార్థి సంఘాల, ప్రజాసంఘాల ఆధ్వర్యంలో భారీ ఎత్తున ఉద్యమిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో దళిత సంఘాల నాయకులు పెంబర్తి భరత్ చంద్ర, రంజిత్ రెడ్డి, శివ పాల్గొన్నారు.

సంపూర్ణ ఆరోగ్యసమాజ నిర్మాణమే వైద్యుల లక్ష్యం











నవతెలంగాణ-హసన్‌పర్తి

ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణమే వైద్యుల లక్ష్యమని హసన్‌పర్తి యూపీహెచ్‌సీ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ వాణిశ్రీ అన్నారు. మండల కేంద్రంలోని ప్రభుత్వ బాలికల ఉన్నతపాఠశాలలో గురువారం జాతీయ నులిపురుగుల నిర్మూళన దినోత్సవ కార్యక్రమం హెచ్‌ఎం పద్మ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా డాక్టర్ వాణిశ్రీ విద్యార్థినీలనుద్దేశించి మాట్లాడారు. బాలికలు అనేక ఆరోగ్య సమస్యలతో ఇబ్బందులు పడుతుంటారని అన్నారు. ఆరోగ్య సమస్యలను అధిగమించేందుకు పౌష్టికాహారంతో పాటు వ్యక్తిగత పరిశుభ్రతను పాటించాలన్నారు. నులి పురుగుల నివారణకు ఇచ్చే మాత్రలతో ఎలాంటి సైడ్ ఎఫెక్టు ఉండదన్నారు. ఈ కార్యక్రమంలో వైద్యులు ప్రభుదాసు, విజయరావు, డాక్టర్ వెంకటేష్, డాక్టర్ అనుష, మహెందర, వెంకట్ తదితరులు పాల్గొన్నారు.

కాజీపేట : నులిపురుగుల మందు చిన్నారుల ఆరోగ్యానికి దివ్య ఔషధం అని యువజనసంఘ నాయకుడు ఎస్ఎంసి మెంబర్ బోగిని నాగరాజు అన్నారు. కాజీపేట మండలం మడికొండ మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో చిన్నారులకు నులిపురుగుల మందుల పంపిణీ కార్యక్రమం గురువారం నిర్వహించగా ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఏఎన్ఎం రోజీ, ఇన్చార్జీ హెచ్ఎం మన్నె చంద్రయ్య, సిఆర్పి రేణుక, ఉపాధ్యాయులు రమేష్, రాజేశ్వరి, అరుణ, వేణుగోపాల్, యశోద, హైమావతి, కమల, కిషన్ విద్యార్థులు పాల్గొన్నారు.

సంగెం : జాతీయ నులిపురుగుల నిర్మూలన దినోత్సవంను పురస్కరించుకొని మండలంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఎంపీపీ కళావతి ఆల్బెండజోల్ మాత్రల పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించి మాట్లాడుతూ నులిపురుగుల ద్వారా పిల్లలు శారీరక పెరుగుదల,మానసిక అభివృద్ధిలో మందకొడిగా ఉంటారని వాటిని నివారించడానికి ప్రతిఒక్కరు మాత్రలు తీసుకోవాలని సూచించారు. మండలంలో ఒకటి నుండి 19 సంవత్సరాల లోపువారు 8162 మంది ఉండగా 7412 మందికి ఆల్బెండజోల్ మాత్రలు అందించినట్లు వైద్యాధికారి అశోక్ తెలిపారు.మిగిలిన వారికి 10 వ తేదీన అందిస్తామన్నారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీవో సత్యనారాయణ,వైద్యాధికారి డాక్టర్ అశోక్,పాఠశాల ప్రధానోపాధ్యాయులు రవీందర్,ఆరోగ్యకేంద్ర సిబ్బంది చిన్నబ్బాయి, సత్యరాజ్, ఉపేంద్రమ్మ, ఏఎన్ఎం సునీత, హెల్త్‌అసిస్టెంట్ రంజిత్, ఆశా కార్యకర్తలు ఝాన్సీ, కవిత, సుమలత తదితరులు పాల్గొన్నారు.

శాయంపేట : పుట్టిన పాప నుండి 19 ఏళ్ల లోపు పిల్లలకు ఆల్బజెండోల్ మాత్రలు వేయడంవల్ల వారి శరీరంలోని నులిపురుగులు (నట్టలు) నివారించవచ్చని ఎంపీపీ మెతుకు తిరుపతిరెడ్డి అన్నారు. మండల కేంద్రంలోని సాంఘిక సంక్షేమ బాలికల గురుకుల పాఠశాలలో గురువారం ఎన్డిడి ప్రోగ్రాంలో భాగంగా ఆల్బెండజోల్ మాత్రల పంపిణీ కార్యక్రమం పిహెచ్‌ఎస్సి వైద్యాధికారి డాక్టర్ సాయి కృష్ణ ఆధ్వర్యంలో చేపట్టగా ముఖ్య అతిథిగా ఎంపీపీ మెతుకు తిరుపతిరెడ్డి పాల్గొని పిల్లలకు మాత్రలను వేశారు. మండలంలోని పత్తిపాక గ్రామంలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు, అంగన్వాడీ కేంద్రంలోని పిల్లలకు గురువారం నులిపురుగుల (నట్టల) నివారణకు ఆల్బెండజోల్ మాత్రలను స్థానిక సర్పంచి చిట్టిరెడ్డి రాజిరెడ్డి వేశారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ సుభాషిని దేవి, పరకాల ఏఎంసి వైస్ చైర్మన్ మారపల్లి నందం, గాజే రాజేందర్, వైద్య సిబ్బంది వెంకటేశ్వర వర్మ, చలపతి, ఏఎన్ఎంలు హేమలత, స్వరూప, అంగన్వాడీ టీచర్లు రమాదేవి, హైమావతి, చంద్రకళ, స్వప్న, వార్డు సభ్యులు గజ్జి ఐలయ్య, పసుల ప్రవీణ్, ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

పర్వతగిరి : మండలంలోని అన్నారం షరీఫ్ గౌతమ్ పబ్లిక్ స్కూల్ లో గురువారం జాతీయ నులిపురుగుల నిర్మూలన దినోత్సవం సందర్భంగా విద్యార్థులకు పాఠశాల కరస్పాండెంట్ జి.సంధ్యారాణి,డైరెక్టర్ టి.సంపత్‌రావు ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు.అనంతరం ఆల్బెండజోల్ మాత్రలు వేయించారు. ఈ కార్యక్రమం లో పాఠశాల ఉపాధ్యాయులు, ఏ ఎన్ ఎం,ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

ఆత్మకూర్ : చిన్నపిల్లల తల్లిదండ్రులు అప్రమత్తంగా లేకుంటే పిల్లలు అనారోగ్యాలకు గురవుతారని ఆత్మకూర్ మండల వైద్యాధికారిని డాక్టర్ స్పందన అన్నారు. గురువారం ఆత్మకూరు మండలం తిరుమలగిరి గ్రామంలోని కస్తూర్బా గురుకుల పాఠశాలలో విద్యార్థులకు నూలి పురుగుల నివారణకు ఉచితంగా పిల్లలకు మందులు వేశారు.ప్రతి సీజన్లో వచ్చే సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండి వాటి నివారణకు ప్రభుత్వం అందిస్తున్న మందులను పిల్లలకు వేయడంతో నివారణ జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో శ్రీనివాస్ రెడ్డి, ఎంపీఓ చేతన్ రెడ్డి,తిరుమలగిరి సర్పంచ్ రంపీస మనోహర్, కస్తూర్బా గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ వాసవి, ఉపాధ్యాయులు, ఆరోగ్య కేంద్ర సూపర్వైజర్ నర్మద, తదితరులు పాల్గొన్నారు.

నల్లబెల్లి : జాతీయ నట్టల నిర్మూలన కార్యక్రమంలో భాగంగా గురువారం మండల కేంద్రంలోని ఉన్నత పాఠశాలలో ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ పద్మశ్రీ, నల్లబెల్లి వైద్య అధికారి ఆచార్య విద్యార్థులకు ఆల్బెండజాలు మాత్రలు అందించి ప్రారంభించారు. అనంతరం గ్రామాలలో ఉండబడే పాఠశాలలో, అంగన్వాడి కేంద్రంలోని పిల్లలకు మాత్రలు అందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాలల ప్రధానో పాధ్యాయులు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సిబ్బంది రజిని, హెప్సిబా, కిషన్, ఏఎన్ఎం, ఆశా వర్కర్లు, తదితరులు పాల్గొన్నారు.

నెక్కొండ రూరల్ : విద్యార్థుల్లో ఆరోగ్యం పదిలంగా ఉండడానికి ప్రభుత్వం పంపిణీ చేస్తున్న ఆల్బెండజోల్ మాత్రం వేయడంతో నులిపురుగుల నివారణ జరిగి విద్యార్థుల ఆరోగ్యం పదిలంగా ఉంటుందని రెడ్లవాడ సర్పంచ్ రావుల శ్రీలత ప్రసాద్ అన్నారు. మండలంలోని రెడ్లవాడ ప్రాథమిక ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు ఆరోగ్య సిబ్బందితో కలిసి ఆల్బెండజోల్ మాత్రలను విద్యార్థులకు పంపిణీ చేశారు. ఆరోగ్య సమస్యలకు ఆల్బెండజోల్ మాత్రలు చక్కగా పనిచేస్తాయన్నారు. కార్యక్రమంలో ఏఎన్ఎం, ఆశా కార్యకర్తలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
ములుగు, భూపాలపల్లి
శుక్రవారం 04 ఆగస్టు 2023



అనుమతిలేకుండా పనులు చేయెదు

జిల్లా అదనపు కలెక్టర్ నాగపద్మజ

నవతెలంగాణ-మంగపేట

మండలంలోని 25 గ్రామపంచాయతీలలో జరిగే అభివృద్ధి పనులను గ్రామ ప్రత్యేక అధికారి అనుమతి తీర్మానము లేకుండా ఎలాంటి పనులు చేయకూడదని జిల్లా అదనపు కలెక్టర్(లోకల్ బాడీస్) నాగ పద్మజ అన్నారు. గురువారం మండల పరిషత్ కార్యాలయంలో గ్రామ పంచాయతీ ప్రత్యేక అధికారులకు, పంచాయతీ కార్యదర్శులకు రికార్డుల నిర్వాహణపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గ్రామ పంచాయతీలలో జరిగే అభివృద్ధి పనులకు సంబందించి అవినీతి ఆరోపణలు వస్తున్న నేపద్యంలో అదనపు కలెక్టర్ వారికి రికార్డుల నిర్వాహణ, ప్రతి నెల జరిగే గ్రామసభలో సుమారు 7 నుండి 14 మంది హాజరయ్యేలా చూడాలని అదే సమయంలో గ్రామ ప్రత్యేక అధికారి అనుమతి తీర్మాణం, అనుమతులు లేకుండా ఎలాంటి పనులు చేయకూడదని కార్యదర్శలను హెచ్చరించారు. సమావేశంలో డివిజనల్ పంచాయతీ అధికారి నాగపురి స్వరూప, ఎంపీడీఓ శ్రీదర్, ఎంపీఓ పి.శ్రీనివాస్ లు పాల్గొన్నారు.

మలేరియా నివారణకు పాటుపడాలి

మలేరియా జోనల్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ సునీల్

నవతెలంగాణ-గోవిందరావుపేట

వర్షాకాలంలో మలేరియా వ్యాప్తి కాకుండా నివారించుకోవాలని జోనల్ మలేరియా మెడికల్ ఆఫీసర్ డాక్టర్ సునీల్ అన్నారు. గురువారం మండల కేంద్రంలోని ప్రాథమక ఆరోగ్య కేంద్రాన్ని మలేరియా నివారణకు సంబంధించిన మెడికల్ అధికారులు పరిశీలించారు. ఈ సందర్భంగా డాక్టర్ సునీల్ మాట్లాడుతూ వర్షాకాలంలో దోమల వల్ల మలేరియా వ్యాప్తి కాకుండా ప్రజలు జాగ్రత్తలుగా పాటించాలని అన్నారు. చలి జ్వరం లక్షణాలు కనిపించిన వెంటనే మలేరియా పరీక్షలు చేయించుకొని నిర్ధారణ అయితే వెంటనే సంబంధిత మందులను వాడి తగ్గించుకోవాలని అన్నారు. అనంతరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలోని పలుకేసుల వివరాలను ల్యాబ్ మరియు రక్త నమూనాలను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ డైరెక్టర్ నాగయ్య సబ్ యూనిట్ ఆఫీసర్ సోమేశ్వర్ స్థానిక మెడికల్ ఆఫీసర్ డాక్టర్ సుకుమార్ తదితరులు పాల్గొన్నారు.

పెద్దంపేటలో పోలీసుల కార్డెన్ సెర్చ్

నవతెలంగాణ-మహాదేవపూర్

మండల పరిధిలోని పెద్దంపేట గ్రామంలో గురువారం ఎస్సై రాజకుమార్ ఆధ్వర్యంలో ఆర్ఎస్ఐ, స్పెషల్ పార్టీ ఆధ్వర్యంలో కార్డన్ సెర్చ్ నిర్వహించారు. ఇంటింటా క్షుణ్ణంగా తనిఖీలు చేపట్టారు. అనంతరం గ్రామంలోని ప్రధాన కూడలిలో గ్రామస్తులతో కలిసి ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడారు. గ్రామంలో అనుమానిత వ్యక్తులు కనిపిస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని సూచించారు. నిషేధిత పదార్థాలైన గుట్కా గుడుంబా విక్రయిస్తే చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే చట్ట పరంగా చర్యలు చేపడతామని తెలిపారు. యువత బాగా చదువుకొని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని తెలిపారు. గ్రామంలో ఏదైనా సమస్య ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని సూచించారు. పోలీసులు యువకులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు

ఎంజీఎం హైస్కూల్ లో షీ టీం అవగాహన

నవతెలంగాణ-గణపురం

మండలంలోని చెల్పూర్ గ్రామంలో ఉన్న ఎంజీఎం హైస్కూల్లో జిల్లా షీ టీం ఎస్ఐ శ్రీలత గురువారం విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నేటి సమాజ పరిస్థితుల్లో టెక్నాలజీ విస్తతస్థాయిలో ప్రభావితమైందన్నారు. సెల్ ఫోన్ వినియోగంలో అపరిచితుల కాల్, డేటా ట్రాఫికింగ్లో,వివిధ రకాల యాప్స్ డౌన్లోడ్ మెసేజ్లు, ఇతర మోసాల పట్ల జాగ్రత్త వహించాలన్నారు. సైబర్ క్రైమ్ పట్ల అవగాహన కలిగి ఉండాలని తెలిపారు. విద్యార్థినిలు ఎవరి నుండైనా వేధింపులు గాని, ఈవ్ టీజింగ్ గాని, ట్రాఫికింగ్కు గాని గురైతే షీ టీం టోల్ ఫ్రీ నెంబర్ 8712658162కు సమాచారం అందించాలన్నారు. పాఠశాల కరస్పాండెంట్ గ్యాదంగి సతీష్ డైరెక్టర్స్ గ్యాదంగి తిరుపతి, గ్యాదంగి రమాదేవి ,సిలువేరు శ్రీనివాస్, ఎస్సై శ్రీలతను సన్మానించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ మధుకర్ ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

మావోయిస్టులకు సహకరించొద్దు : ఎస్సై

నవతెలంగాణ -మహాముత్తారం

మావోయిస్టుకలు సహకరించొద్దని, బడి ఈడు పిల్లలను బడికి పంపించాలని స్థానిక ఎస్సై సుధాకర్ అన్నారు. గురువారం మండలంలోని సింగారం గ్రామపంచాయతీ పరిధిలోని దండేపల్లి గుత్తి కోయగూడెంలో అడవి ముత్తారం ఎస్సై దాసరి సుధాకర్ స్పెషల్ పార్టీ బందంతో కమ్యూనిటీ కాంటాక్ట్ ప్రోగ్రాం నిర్వహించి గూడెం వాసుల మంచి చెడులు అడిగి తెలుసుకున్నారు. మావోయిస్టు వారోత్సవాలు ఉన్నందున గూడెం వాసులు మావోయిస్టులకు సహకరించకూడదని, ఎవరైనా గ్రామంలో అనుమాన వ్యక్తులు సంచరించినట్లయితే పోలీసు శాఖకు సమాచారం అందించాలని సూచించారు. చిన్నపిల్లలకు తినుబండారాలు, గూడెం వాసులకు బియ్యం పంపిణీ చేశారు. సివిల్, సిఆర్పిఎఫ్ పోలీసులు పాల్గొన్నారు.



కేటికే ఓసీ-3ని పరిశీలించిన ఆర్అండ్డి అధికారులు

నవతెలంగాణ-గణపురం

మండలంలోని బసవరాజు పల్లి గ్రామంలో ఏర్పాటు అయిన కేటీకే ఓ సి త్రీ ప్రాజెక్టు ను గురువారం భూపాలపల్లి ఏరియా కార్పొరేట్ నుండి వచ్చిన ఐదుగురు సింగరేణి ఆర్ అండ్ డి అధికారుల బందం పర్యటించారు. ఓసి త్రీ లో బ్లాస్టింగ్ కు సంబంధించిన పౌడర్ ఫాక్టర్ పెర్ఫార్మెన్స్ మెరుగుపరచడానికి సంబంధిత అధికారులకు బ్లాస్టింగ్ లో సరైన సూచనలు సలహాలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జీఎంఆర్అండ్డి సుభాని, ఎస్ ఓ 2 జీఎం బండి వెంకటయ్య, ప్రాజెక్ట్ ఆఫీసర్ రాజశేఖర్, కేటీకే వన్ గ్రూప్ ఏజెంట్ ఎస్వి రావు కెటికే ఓసి త్రీ మేనేజర్ శ్రీనివాస్, కార్పొరేటర్ అధికారులు పాల్గొన్నారు.

నూతన ఎస్సైలను సన్మానించిన కాంగ్రెస్

నవతెలంగాణ- కాటారం

మండలంలో నూతన ఎస్సైలుగా బాధ్యతలు స్వీకరించిన ఎస్ ఐ 1 అభినవ్ ఎస్సై 2 సురేష్ను కాటారం మండల అధ్యక్షులు వేమనూరి ప్రభాకర్ రెడ్డి ఆధ్వర్యంలో మర్యాదపూర్వకంగా కాటారం మండలం కాంగ్రెస్ నాయకులు కలిశారు. ఈ సందర్భంగా ఎస్ఐలకి పూల బొకేలు అందజేసి శాలువతో సత్కరించారు. మండలంలో నెలకొన్న సమస్యలపై చర్చించి పరిష్కారానికి కషి చేసేలా చర్యలు తీసుకోవాలని కోరారు. కార్యక్రమంలో టీపీసీసీ మహిళా కార్యదర్శి మాజీ జెడ్పిటిసి ఆంగోత్ సుగుణ, సర్పంచ్ల ఫోరం మండల అధ్యక్షులు తెప్పల దేవేందర్ రెడ్డి, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు చీమల సందీప్, మాజీ సర్పంచ్ సత్తన్న, ఓం సింగ్, కిరణ్, కంకణాల రఘు, జాడి మహేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

ఆల్బెండజోల్ మాత్రలు వేయాలి : డీఎంహెచ్ఓ

నవతెలంగాణ - ములుగు

పిల్లల్లో రక్తహీనత తగ్గించేందుకే అల్బెండజోల్ మాత్రలు వేయాలని డీఎంహెచ్ఓ అప్పయ్య తెలిపారు. వెంకటాపూర్ జిల్లా ప్రజా పరిషత్ హై స్కూల్ లో జాతీయ నులి పురుగుల నిర్మూలన దినోత్సవంను గురువారం లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా అప్పయ్య మాట్లాడుతూ 1 నుండి 19 ఏండ్ల లోనె పిల్లలందరికీ ఆల్బెండజోల్ మాత్రలు వేయాలని, ఈ అవకాశాన్ని ప్రజలంతా ఉపయోగించుకోవాలని కోరారు. వెంకటాపూర్ మండలంలో ప్రతి అంగన్వాడీ కేంద్రాలలో ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలు, కాలేజీలలో అర్హత కలిగిన వారు 4791మంది ఉన్నారని, ఆల్బెండజోల్ మాత్రలు ఇవ్వాలని తెలిపారు. దీనికి అంగన్వాడీ సిబ్బంది, ఐసిడిఎస్ డిపార్ట్మెంట్, స్త్రీ శిశు సంక్షేమ శాఖ అధికారులు, సిబ్బంది,ఉపాధ్యాయులు ప్రభుత్వ,



ప్రైవేటు పాఠశాలలకు సంబంధించిన అందరూ, సహకరించి ఈ కార్యక్రమం విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి శ్రీకాంత్, కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ సదానందం,పీహెచ్ఎన్ శోభ, హెడ్మాస్టర్ బాబురావు, శైలేందర్, సిబ్బంది పాల్గొన్నారు.

ప్రాథమిక ఆరోగ్య కేంద్రం రాయని గూడెం, ములుగు మండలంలోని తెలంగాణ స్టేట్ మోడల్ స్కూల్ బండారుపల్లిలో డిప్యూటీ డీఎంహెచ్ఓ డాక్టర్ విపిన్ జాతీయ నులి పురుగుల నిర్మూలన కార్యక్రమం ప్రారంభించారు. వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలని, బహిరంగ ప్రదేశంలో మలవిసర్జన చేయకూడదని తెలిపారు. మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ శోభారాణి మాట్లాడుతూ ఈ ఆల్బెండజోల్ మాత్రలు వేసుకోవడం వలన పిల్లలకు శారీరకంగా ,మానసికంగా అభివృద్ధి చెందుతారని తెలిపారు. స్కూల్లో సుమారుగా 500 మంది విద్యార్థులు అర్హత కలిగి ఉన్నారని, వారందరికీ ఆల్బెండజోల్ వేయడం జరిగిందని తెలిపారు. పల్లె దవాఖాన మెడికల్ ఆఫీసర్ డాక్టర్ ప్రేమ్ సింగ్, ఆర్బిఎస్కే వైద్యులు మల్లికార్జున్, శ్రీలత, కార్యాలయ సిబ్బంది డెమో తిరుపతయ్య, సిహెచ్ఓ దుర్గారావు, సంపత్రావు, ప్రోగ్రాం మానిటరింగ్ సూపర్వైజర్ సంపత్,హెచ్ఈ భాస్కర్, పిహెచ్సి సిబ్బంది పాల్గొన్నారు.

మిషన్ భగీరథ కార్మికులను ఆదుకోవాలి

నవతెలంగాణ-వెంకటాపురం

వేతనాలు సక్రమంగా రాక పోవడంతో మిషన్ భగీరథ కార్మికులు చాలా ఇబ్బందులు పడుతున్నారు అని సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు కట్ల నరసింహచారి ఆవేదనను వ్యక్తంచేశారు. గురువారం మండల కేంద్రంలో సీఐటీయూ ఆధ్వర్యంలో మిషన్ భగీరథ కార్మికుల సమావేశం జరిగింది. ఈ కార్యక్రమంలోపాల్గొన్న చారి మాట్లాడుతూ.. రాష్ట్రంలో మిషన్ భగీరథ కార్మికులు జీతాలు రాక చాలా ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. అనంతరం నూతన కమిటీ ఎన్నుకున్నారు. మండల అధ్యక్షులుగా కొర్స నరసింహమూర్తి ,కార్యదర్శిగా సొర్లం నరేందర్ , కోశాధికారిగా గార నవీన్ లను ఎన్నుకోవడం జరిగింది. నాయకులు జనగం శ్రీను తదితరులు పాల్గొన్నారు.

మంథని అభివృద్ధికి సహకరించాలి

నవతెలంగాణ-మల్హర్రావు

మంథని నియోజకవర్గ అభివద్ధికి సహకారం అందించాలని ఆయా శాఖల మంత్రులను బీఆర్ఎస్ మంథని నియోజకవర్గ ఇన్చార్జీ, పెద్దపల్లి జిల్లా పరిషత్ చైర్మన్ పుట్ట మధూకర్ కోరారు. గురువారం అసెంబ్లీ ప్రాంగణంలోని ఆయా శాఖల మంత్రులను వారి చాంబర్లలో మర్యాదపూర్వకంగా కలిసి వినతిపత్రాలు అందజేశారు. పెద్దపల్లి నుంచి కాటారం వరకు రహదారి నిర్మాణం కోసం మంత్రి వేముల ప్రశాంత్రెడ్డికి, బీసీ గురుకుల భవనాలను మంజూరీ చేసి నిర్మాణం చేయాలని మంత్రి గంగుల కమలాకర్కు, ఆయా గ్రామాల్లో నూతన గ్రామపంచాయతీ భవనాల నిర్మాణానికి మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావులను కలసి విన్నవించారు. ఇటీవల గిరిజనుల కలలను సాకారంచేస్తూ పోడు భూములకు ప్రభుత్వం పట్టాలు పంపిణీ చేసిన క్రమంలో ఆ శాఖ మంత్రి సత్యవతి రాథోడ్ కీ ప్రత్యేక కతజ్ఞతలు తెలుపుడంతో పాటు వివిధ కారణాలతో ఆగిపోయిన కొంత మంది గిరిజనులకు పట్టాలు అందించాలని వినతి పత్రాలు అందజేశారు. నియోజకవర్గ అభివృద్ధికి సహకారం అందించాలని కోరారు. ఆయన వెంట బిఆర్ఎస్ రాష్ట్ర యువ నాయకుడుజక్కు రాకేష్ ఉన్నారు.

హెూంగార్డుల సమస్యలు పరిష్కరించాలి

నవతెలంగాణ-చిట్యాల

హెూంగార్డుల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ పలు సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని గురువారం జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పి పుల్ల కరుణాకర్కు మెమోరాండాన్ని అందజేశారు. అనంతరం హెూంగార్డులు మొదటి సారిగా జిల్లా ఎస్పీని మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. హెూంగార్డులు అనేక సమస్యలతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తమ సమస్యలను ప్రభుత్వం దష్టికి తీసుకెళ్లి పరిష్కరించే విధంగా కషి చేయాలని వేడుకొన్నారు తమ సమస్యలను సానుకూ విన్న ఎస్పీ కరుణాకర్ సమస్యలపై సానుకూలంగా స్పందించి పై అధికారుల దష్టికి తీసుకు వెళ్తానని హామీ ఇచ్చారని తెలిపారు. జిల్లాలో హెూంగార్డులకు ఎలాంటి సమస్యలు ఉన్న నేరుగా వచ్చి తనకు చెప్పుకోవచ్చు అని సూచించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో హెూంగార్డ్స్ ముత్యాల మొగిలి రావుల మొగిలి బానోతు సీతారాం నాయక్ బొజ్జపల్లి శంకర్ వైనాల కుమార్ కందుల రమేష్ గోవర్ధన్ కోటి సుధాకర్ సంతోష్ శ్యామ్ సుందర్ శ్రీనివాస్ హెూంగార్డులు పాల్గొన్నారు.

బీసీల ఆత్మీయ సమ్మేళనం

నవతెలంగాణ- కోల్ బెల్ట్

ఈనెల 7న జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలో బీసీ ల ఆత్మీయ సమ్మేళనం తెలంగాణ రాష్ట్ర బిసి సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు మేకపోతుల నరేందర్ గౌడ్ ఆదేశాల మేరకు ఆత్మీయ సమ్మేళనం నిర్వహించనున్నట్లు ఆ సంఘం జిల్లా అధ్యక్షులు శేఖర్ నాని గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సమ్మేళనానికి జిల్లా వ్యాప్తంగా గల అన్ని బీసీ కులాల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు, బీసీకి చెందిన రాజకీయ నాయకులు, ప్రజా ప్రతినిధులు అధిక సంఖ్యలో పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఆత్మీయ సమ్మేళనం జిల్లా కేంద్రంలోని భారత్ ఫంక్షన్ హాల్ లో జరుగుతుందని తెలిపారు.

మృతుడి కుటుంబాన్ని పరామర్శించిన కీర్తి రెడ్డి

నవతెలంగాణ-చిట్యాల

మండలం లోని కైలాపూర్ గ్రామానికి చెందిన చింతల రాము గత పది రోజుల క్రితం అనారోగ్యంతో అకస్మాత్తుగా మరణించగా విషయం తెలుసుకున్న బిజెపి రాష్ట్ర అధికార ప్రతినిధి భూపాలపల్లి నియోజకవర్గ ఇన్చార్జి శ్రీమతి చందుపట్ల కీర్తి రెడ్డి గురువారం వారి కుటుంబాన్ని పమర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. మండలం అధ్యక్షులు బుర్ర వెంకటేష్ గౌడ్ మండల ప్రధాన కార్యదర్శి మాచర్ల రఘు జిల్లా కార్యదర్శి ముర్తాల రాజేందర్ కిసాన్ మండల ఉపాధ్యక్షులు కత్తుల ఐలయ్య శక్తి కేంద్రీ ఇంచార్జ్ చింతల రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

బీజేపీ ఆర్థిక సహాయం

నవతెలంగాణ-ఏటూరు నాగారం ఐటిడిఏ

ఇటీవల వచ్చిన వరదల్లో మండలంలోని కొండాయి గ్రామం లో మతి చెందిన కుటుంబాలకు బీజేపీ నాయకులు గురువారం ఆర్థిక సాయం చేశారు. జిల్లా అధ్యక్షుడు చింతలపూడి భాస్కర్ రెడ్డి ,ములుగు అసెంబ్లీ బికన్వీనర్ సిరికొండ బలరాం , ఏటూరునాగారం మండలాధ్యక్షుడు గండేపల్లి సత్యం, బిజెపి గిరిజన మోర్చా అధికార ప్రతినిధి తాటి కృష్ణ గిరిజన మోర్చా రాష్ట్ర రీసెర్చ్ ఇంచార్జ్ భూక్య రాజు నాయక్, భూక్య జిల్లా ఉపాధ్యక్షుడు జవహర్తో కూడిన బృందం మండల కేంద్రంలోని పునవాస కేంద్రంలో ఉన్న 9 మంది మృతుల కుటుంబాలను కలిసి సంతాప వ్యక్తం చేశారు. వరదలకు కొట్టుకుపోయి ఎనిమిది మంది, గుండెపోటుతో మరొకడు చనిపోవడం విషాదమైన సంఘటనని తెలిపారు. ప్రస్తుత అవసరాల కోసం ఒక్క కుటుంబానికి ఐదువేల రూపాయల చొప్పున పంపిణీ చేశారు. కొండాయి మల్యాల దొడ్ల గ్రామాలకు చెందిన వరద బాధితులందరికీ అరటిపండ్లను బ్రెడ్ లను పంచడం జరిగింది. అనంతరం బిజెపి జిల్లా అధ్యక్షుడు భాస్కర్ రెడ్డి మాట్లాడుతూ ప్రజలు వరద బాధితులు భయపడవద్దని రైతులకు అండగా బీజేపీ ఉంటుందని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రాంతాల్లో నిర్మించి వరదలు గ్రామాల్లోకి రాకుండా కరకట్ట నిర్మించాలన్నారు మతుల కుటుంబాలకు కేంద్ర ప్రభుత్వం 3 లక్షలు రాష్ట్ర ప్రభుత్వం 1 లక్ష రూపాయల చొప్పున ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి కర్ర సాంబశివరెడ్డి, కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షుడు జనుగల కష్ణారావు ,యువ మోర్చా జిల్లా అధ్యక్షుడు కొత్త సురేందర్ , ప్రచార కార్యదర్శి దొంతి రెడ్డి రవి రెడ్డి, కిసాన్ మోర్చా రాష్ట్ర కార్యదర్శి రామరాజు తదితరులు పాల్గొన్నారు.

విద్యారంగం పట్ల ప్రభుత్వం నిర్లక్ష్యం : ఎస్టియు

నవతెలంగాణ-గోవిందరావుపేట

ప్రభుత్వ విద్యా రగం పట్ల రాష్ట్ర ప్రభుత్వం తీవ్రంగా నిర్లక్ష్యం వహిస్తుందని ఎస్టియు రాష్ట్ర కార్యదర్శి సోలం కష్ణయ్య అన్నారు. గురువారం మండలం లోని పస్రాలో ఎస్టియు మండల శాఖ సమావేశం అధ్యక్షుడు జన్ను శ్యామ్సన్ అధ్యక్షతన జరిగినది. ఎస్టీయూ రాష్ట్ర కార్యదర్శి సోలం కష్ణయ్య హాజరై మాట్లాడారు. విద్యా శాఖలో ఎనిమిది సంవత్సరాలు గా ఉపాధ్యాయులకు ఎటువంటి పదోన్నతులు లేకుండా అన్యాయం చేస్తోందన్నారు. తక్షణమే కోర్ట్ పరిధిలో ఉన్న కేస్ ల ఎత్తివేతకు చర్యలు తీసుకొని పదోన్నతులు బదిలీలు చేపట్టాలని డిమాండ్ చేశారు. పెండింగ్లో ఉన్న వివిధ రకాల బిల్లులను మంజూరు చేయాలని కోరారు. పిఆర్సి కమిటీ ని వెంటనే ఏర్పాటు చేసి ఇంటీరియం రిలీఫ్ (ఐ ఆర్) ప్రకటించి అమలు చేయాలని, రాష్ట్రంలోని ఉపాధ్యాయ ఉద్యోగుల కు సిపిఎస్ ను రద్దు చేసి పాత పెన్షన్ అమలు చేసేలా చర్యలు తీసుకోవాలని 317 జీవో బాధిత ఉపాధ్యాయులకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని కే జి బి వి మరియు సమగ్ర శిక్ష పరిధిలో పనిచేసే ఉద్యోగులను రెగ్యులరైజ్ చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి రామ్మూర్తి ,దిలీప్ ,సమ్మక్క తదితరులు పాల్గొన్నారు.

వరద భాదితులకు వెంటనే న్యాయం చేయాలి

ధర్మ సమాజ్ పార్టీ ఉమ్మడి వరంగల్ జిల్లా కోఆర్డినేటర్ సుమన్

నవతెలంగాణ-భూపాలపల్లి టౌన్

మోరాంచపల్లి వరద బాధితులకు వెంటనే ప్రభుత్వం న్యాయం చేసి తక్షణ సాయం కింద ప్రతి ఇంటికి రూ.లక్ష అందజేయాలని ధర్మ సమాజ్ పార్టీ ఉమ్మడి వరంగల్ జిల్లా కోఆర్డినేటర్ మేకల సుమన్ మహారాజ్ డిమాండ్ చేశారు. గురువారం భూపాలపల్లి మండలం మోరాంచపల్లి లో ధర్మ సమాజ్ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ విశారదన్ మహరాజ్ ఆదేశాల మేరకు వరద బాధితుల పక్షాన రోడ్డుపై ధర్నాలో బైఠాయించి నిరసన వ్యక్తం చేశారు. సుమారు రెండు గంటల పాటు రవాణా స్తంభించిపోయింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... భూపాలపల్లి జిల్లా కలెక్టర్ భవేష్ మీశ్రా కు పేదలపై ఎలాంటి ప్రేమ లేదని ఆయన నిర్లక్ష్యం వల్లే గ్రామంలో ధన ప్రాణ ఆస్తి నష్టం సంభవించిందని విమర్శించారు. గిరిజన అటవీ ప్రాంతాల్లో జనం వరదలతో అతలాకుతలమవుతుంటే బాధితులను పరామర్శించకుండా వరద ప్రాంతాలను సందర్శించకుండా సీఎం కెసిఆర్ రాజకీయాల కోసం మహారాష్ట్రకు వెళ్లడం సిగ్గుచేటు అన్నారు. ఉమ్మడి వరంగల్ నుంచి ఉన్న మంత్రులు ఎం చేస్తున్నారని వెంటనే వారి మంత్రి పదవికి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం స్పందించి వరద బాధితులని ఆదుకునే వరకు ధర్మసమాజ్ పార్టీ వారికి అండగా నిలుస్తుందని అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఆందోళనలను ఉదతం చేస్తామని హెచ్చరించారు. మోరాంచపల్లి గ్రామంలో మహాధర్నాని నిర్వహించగా ఐదు కిలోమీటర్ల మేరకు ఇరువైపులా వాహనాలు ఎక్కడికక్కడ ఆగిపోవడం జరిగింది. భారీగా పోలీసులు మోహరించారు. ధర్నా అనంతరం భూపాలపల్లి జిల్లా జాయింట్ కలెక్టర్ ప్రభుత్వంతో మాట్లాడి వెంటనే డిమాండ్స్ ని నెరవేర్చే ప్రయత్నం చేస్తామని హామీ ఇవ్వడంతో ధర్నాని విరమించారు. పార్టీ భూపాలపల్లి జిల్లా అధ్యక్షులు కొత్తూరు రవీందర్ మహారాజ్, నాయకులు కండె రవి, మంద రమేష్, రాజు కుమార్, దొమ్మటి రవీందర్, సతీష్, అశోక్, శ్రీనివాస్, శివ, రాజు పూలమాల, విష్ణు, మోరాంచపల్లి భాదితులు, గ్రామ నాయకులు పాల్గొన్నారు.

వరదల నష్ట నివారణలో జాప్యం ఎందుకు ?

కాంగ్రెస్ ములుగు జిల్లా అధ్యక్షులు పైడాకుల అశోక్

నవతెలంగాణ-గోవిందరావుపేట

ఆకస్మిక వరదల వల్ల ఎంతో నష్టం జరిగితే ఆ నష్టాన్ని నివారించడం పరిహారం చెల్లించడంలో ప్రభుత్వం ఎందుకు జాప్యం చేస్తుందని ములుగు జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు పైడాకుల అశోక్ అన్నారు. మండలంలోని చల్వాయి గ్రామంలో వరదల వల్ల సర్వస్వం కోల్పోయిన బాధితులకు నిహారిక ఫౌండేషన్ ఆధ్వర్యంలో గురువారం నిత్యావసర సరుకులను అశోక్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా అశోక్ మాట్లాడుతూ గ్రామంలోని గొత్తి కోయ గూడెంకి అకాల వర్షాల వలన వరద ఉధతికి ఇండ్లు కూలిపోయి సర్వస్వం కోల్పోయిన వరద బాధితులకు డబుల్ బెడ్ రూం ఇండ్లు కట్టించివ్వాలన్నారు. రాష్ట్రంలో వరదల వలన ప్రాణాలు కోల్పోతుంటే ముఖ్యమంత్రి ఫాంహౌస్ లో ఉంటు పట్టించుకోకపోవడం సిగ్గు చేటు అని అన్నారు. ముందస్తు చర్యలు చేపట్టకుండా ఇంత నష్టానికి పరోక్షంగా కారకులయ్యారు అని అన్నారు. ములుగు నియోజకవర్గంలో నేను స్వచ్ఛంద సేవ సంస్థల ద్వారా వరద బాధితులకు కనీస అవసరాలను తీరుస్తూ క్షణం తీరిక లేకుండా గడుపుతున్నామన్నారు. వరదల్లో చిక్కుకుని మతి చెందిన కుటుంబాలకు వెంటనే 5లక్షల రూపాయలు, ఇండ్లు కోల్పోయి సర్వస్వం కోల్పోయిన వారికి డబుల్ బెడ్ రూం ఇండ్లు కట్టించి, వంట సామాగ్రి కొరకు లక్ష రూపాయల సహాయం, నీట మునిగిన ఇండ్లకు లక్ష రూపాయల సహాయం అందించాలని అన్నారు. వరదల వల్ల పొలాల్లో ఇసుక మేటలు పెట్టి పంటలు దెబ్బతిన్నాయని, ఎకరానికి 30,000 రూపాయల తక్షణ సహాయం అందించాలని డిమాండ్ చేశారు. యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు బానోత్ రవిచందర్, యూత్ కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి జక్కుల రేవంత్ యాదవ్, అధికార ప్రతినిధి వంశీ కష్ణ, ఎల్లావుల అశోక్, మట్టేవాడ తిరుపతి, ఎంపీటీసీ చాపల ఉమాదేవి - నరేందర్ రెడ్డి, వేల్పుగొండ ప్రకాష్, జక్కి ప్రభాకర్ తదితర నాయకులు పాల్గొన్నారు.

వరదల నష్టాన్ని నివారించడంలో ప్రభుత్వ వైఫల్యం

నవతెలంగాణ-గోవిందరావుపేట

వర్షాలు వరదలు నష్టాన్ని నివారించడంలో రాష్ట్ర ప్రభుత్వం ఘోరంగా వైఫల్యం చెందిందని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు పాలడుగు వెంకటకష్ణ అన్నారు. గురువారం మండల కేంద్రంలో వరద ఉధతికి ఇండ్లు మునిగిపోయిన వరద బాధితులకు దాతల సహాయ సహకారాలతో నిత్యావసర సరుకులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వెంకటకష్ణ మాట్లాడుతూ వరదల వల్ల నష్టపోయి ఇండ్లు కూలిపోయిన బాధితులకు ప్రతి ఒక్కరికీ డబుల్ బెడ్ రూం ఇండ్లు కట్టించి ఆదుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ప్రధానంగా ఎటునాగారం వరకు బస్సులను కూడా నడపలేని స్థితిలో ప్రభుత్వం కొట్టుమిట్టాడుతుందని అన్నారు. భద్రాచలం వాజేడు వెంకటాపురం మణుగూరు గుంటూరు రాజమండ్రి దూర ప్రాంతాలకు వెళ్లాల్సిన ప్రయాణికులు ఇబ్బందులు పడుతున్న ప్రభుత్వ యంత్రాంగం స్పందించకపోవడం దురదష్టకరమని అన్నారు. రహదారులకు మరమ్మత్తులు పూర్తి చేసి బస్సులను పూర్తిస్థాయిలో ప్రజలకు అందుబాటులోకి తేవాలని అన్నారు. మండల వర్కింగ్ ప్రెసిడెంట్ రసపుత్ సీతారాంనాయక్, యూత్ కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులు పెండెం శ్రీకాంత్, సహకార సంఘ పాలకవర్గ సభ్యులు జెట్టి సోమయ్య, ఎంపీటీసీ గోపిదాసు ఏడుకొండలు, మండల మహిళా అధ్యక్షురాలు మద్దాలి నాగమణి, జంపాల చంద్రశేఖర్, సూదిరెడ్డి జయమ్మ, తదితర నాయకులు పాల్గొన్నారు.

పరిశుభ్రతపై అవగాహన

నవతెలంగాణ-మహాదేవపూర్

మహాదేవపూర్ గ్రామములోగురువారం ఈ వర్ష కాలంలో సీసనల్ వ్యాధులు ప్రబలకుండా తీసుకోవలసిన జాగ్రత్తల గురించి ఇంటి ఇంటి కి తిరుగుతూ పరిసరాల పరిశుభ్రత, దోమల నివారణకు తీసుకోవలసిన విషయాలపై గురువారం అవగాహనా కలిపిస్తూ డ్రైడే కార్యక్రమం నిర్వహించారు. జ్వరం సర్వేలో వివిధ అనారోగ్య సమస్యలకు మందులు, అంగన్వాడీ సెంటర్ లలో నేషనల్ డివా ర్మింగ్ డే సందర్భంగా పిల్లలకు అల్బెండ జోల్ మాత్రలు పంపిణీ చేశారు. 7 హెల్త్ అసిస్టెంట్ అడప రాజరమణయ్య, ఏఎన్ఎం హేమలత ,వెంకటమ్మ, ఆశా వర్కర్స్ శైలజ, మాదవి రుద్ర పాల్గొన్నారు.

విద్యార్థులకు గుణాత్మక విద్యను అందించాలి : డీఈఓ

నవతెలంగాణ-గోవిందరావుపేట

ఉపాధ్యాయులు విద్యార్థులకు గునాత్మక విద్యను అందించాలని జిల్లా విద్యాశాఖ అధికారి పాణిణి అన్నారు. గురువారం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో నిర్వహిస్తున్న ఫౌండేషనల్ లీడర్స్ అండ్ న్యూమరసి శిక్షణ శిబిరానికి ఆయన హాజరై మాట్లాడారు. మండలంలోని ప్రాథమిక స్థాయి ఉపాధ్యాయులకు ఈ నెల నుండి 8వ తేదీ వరకు మూడు విడతల్లో శిక్షణ ఇవ్వబడుతుందన్నారు. చదవడం, రాయడం విషయాలను అవగాహన చేసుకోవడం కోసం విద్యార్థులకు ఉచితంగా వర్క్ బుక్స్ పంపిణీ చేసిందని అన్నారు. శిక్షణను ఉపాధ్యాయులు సద్వినియోగం చేసుకొని పూర్తిగా సంసిద్ధులై పాఠశాలలకు వెళ్ళాలని కోరారు. కోర్సు కోఆర్డినేటర్గా మండల విద్యాశాఖాధికారి కొన్ని దివాకర్ వ్యవహరిస్తున్నారు. పర్యవేక్షణ అధికారిగా చెల్లాయి ప్రధానోపాధ్యాయులు రాజేశ్వరరావు వ్యవహరిస్తున్నారు. ఈ కార్యక్రమంలో డిఆర్పిగా శ్రీ రంగం, ఆర్పీలుగా డి దిలీప్, దిలీప్ వ్యవహరించారు. ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, ఎంఆర్సి సిబ్బంది విష్ణు, భిక్షపతి, చందు, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

జీపీ కార్యాదర్శులతో వారాంతపు సమీక్ష

నవతెలంగాణ-మహాదేవపూర్

మహాదేవపూర్ మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ రాణి భాయ్ రామారావు అధ్యక్షతన జీపీ కార్యదర్శులు, ఫీల్డ్ అసిస్టెంట్లతో గురువారం వారాంతపు సమీక్ష సమావేశం నిర్వహించారు. ఎంపీడీవో రవీంద్రనాథ్ పాల్గొని మాట్లాడుతూ వారం రోజుల్లోగా హరితహారం కార్యక్రమం కింద గ్రామపంచాయతీల వారిగా గుర్తించిన పని ప్రదేశంలో ఉపాధి హామీ కూలీల ద్వారా మొక్కలు నాటే ప్రక్రియ పూర్తి చేయాలని ఆదేశించినారు. అగ్రికల్చర్ అధికారులతో ఉపాధి హామీ కింద పండ్ల తోటల పెంపకం సంబంధించి రైతుల నుండి వచ్చిన అప్లికేషన్లను పరిశీలించాలన్నారు. లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియలో ప్రభుత్వం నిర్దేశించిన గైడ్లైన్స్ ప్రకారం పరిశీలించి నివేదికను మూడు రోజుల లోగా అందజేయాలని ఆదేశించారు. అనంతరం ఎంపీపీ మాట్లాడుతూ హరితహారం టార్గెట్ ప్రకారం గ్రామపంచాయతీలలో హరితహారం కింద చెట్లు నాటే ప్రక్రియ పూర్తి చేయాలని అన్నారు. గత సంవత్సరంలో నాటిన చెట్లలో కూడా చనిపోయిన వాటిని గుర్తించి నూతన మొక్కలు నాటాలన్నారు. శానిటేషన్ పనులు ప్రతిరోజు నిర్వహించాలని అన్నారు. ప్రస్తుతం సీజనల్ వ్యాధులు వ్యాపించే అవకాశం ఉన్నందున ప్రజలను అప్రమత్తంగా ఉంచాలని అన్నారు. స్వచ్ఛ సర్వేక్షన్ అవార్డులకు ప్రతి ఒక్క గ్రామపంచాయతీ పోటీపడాలని అన్నారు. జిల్లాలో మహాదేవపూర్ మండలంను మొదటి స్థానంలో నిలిపేందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని సూచించారు. ఈ సమావేశంలో ఉపాధి హామీ ఏపీఓ రమేష్, మండల పంచాయతీ అధికారి ప్రసాద్, అగ్రికల్చర్ అధికారులు, టెక్నికల్ అసిస్టెంట్లు, పంచాయతీ కార్యదర్శులు, ఫీల్డ్ అసిస్టెంట్లు, కంప్యూటర్ ఆపరేటర్లు, తదితరులు పాల్గొన్నారు.

చర్యలు తీసుకోవాలని తహసీల్దార్కు వినతి

నవతెలంగాణ-మల్హర్రావు

మండలంలోని మల్లారం గ్రామంలో నిర్వహిస్తున్న మీసేవ కేంద్రంపై అకారణంగా దాడి చేసిన వ్యక్తిపై చర్యలు తీసుకోవాలని మల్లారం మీసేవ సెంటర్ నిర్వాకుడు కోట లక్ష్మణ్ గురువారం మండల మీసేవా సెంటర్స్, కామన్ సర్వీస్ సెంటర్ నిర్వాహకుల సంఘ సభ్యులతో కలిసి తాసిల్దార్ శ్రీనివాస్ కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా మండల మీసేవ కేంద్రం నిర్వాహకుడు లక్ష్మణ్ మాట్లాడారు.. ఈనెల 2న సాయంత్రం మీసేవా సెంటర్ లో తాను పనులు నిర్వహిస్తున్న క్రమంలో చిన్నతూండ్ల గ్రామానికి చెందిన గడ్డం క్రాంతి అనే వ్యక్తి అకారణంగా బుల్లెట్ బండితో సెంటర్ పై దాడి చేసి ఫర్నిచర్, ప్రింటర్, మానిటర్ లను ధ్వసం చేశాడని ఆవేదన వ్యక్తం చేశాడు.జరిగిన దాడికి నిరసనగా మండల వ్యాప్తంగా ఉన్న మీసేవ సెంటర్లను, కామన్ నేటి నుండి ఆగస్టు 8 వరకు మండల వ్యాప్తంగా మీసేవ సెంటర్ల తో పాటు సిఎస్సీ సెంటర్లను మూసి వేసి బంద్ పాటించనున్నట్లు తెలిపారు. జరిగిన దానికి పై కొయ్యూరు పోలీస్ స్టేషన్లో సైతం ఫిర్యాదు చేసినట్లుగా తెలిపారు. ఇలాంటి దాడులు పునరావతం కాకుండా పోలీసు, రెవెన్యూ అధికారులు కఠిన చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. మీసేవా సెంటర్ నిర్వాహకులు నీలం, సందీప్, ఇందారపు గణేష్, శంకర్, సిఎస్సీ సెంటర్ నిర్వాహకులు రాజేందర్, మహేందర్ ఉన్నారు.



సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో విరాళాల సేకరణ

నవతెలంగాణ-మహాదేవపూర్

కాళేశ్వరం. మహాదేవపూర్ మండలం కేంద్రంలో భూపాలపల్లి జిల్లా మోరంచవరద బాధితుల కోసం గురువారం సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో విరాళాలు సేకరించారు. ప్రతి ఒక్కరూవరద బాధితుల కోసం సహాయ సహకారాలు అందించాలని నాయకులు కోరారు. మహాదేవపూర్ మండల కేంద్రంలోతో పాటు కాలేశ్వరం గ్రామస్తులు. వ్యాపారస్తులు హెూటల్ యజమానులు, తదితరులు విరాళాలు అందించడం సంతోషమన్నారు. నాయకులు పొలం రాజేందర్, చిన్న రాజేందర్. అజయ్, తదితరులు పాల్గొన్నారు.

పోడు భూమి సర్వేలో డబ్బులు తీసుకోలేదు : కార్యదర్శి

నవతెలంగాణ -మహాముత్తారం

మహ ముత్తారం మండలంలోని సింగంపల్లి గ్రామపంచాయతీలో పోడు భూముల సర్వే సమయంలో, పోడు పట్టల పంపిణీలో ఏ రైతు దగ్గర డబ్బులు తీసుకోలేదని ఆ గ్రామ కార్యదర్శి వీరయ్య అన్నారు. అధికార పార్టీకి చెందిన సర్పంచ్ తో విభేదాల కారణంతో కొంతమంది గ్రామ రైతులు నాపై డబ్బులు తిసు కున్నాడని చెప్పడం అది అవస్థవమ్మని ఆయన తెలియజేసానేజ ఇదే విషయమై గ్రామ సర్పంచ్ని సంప్రదించగా ఆయన కూడా ఎలాంటి డబ్బులు మా గ్రామ పంచాయతీలో ఎవరు తీసుకోలేదని తెలియజేశారు.

బాధిత రైతులు ధైర్యంగా ఉండాలి

బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు సిఎన్నార్

నవతెలంగాణ-మల్హర్రావు

భారీ వర్షాలు,వరదలతో నష్టపోయిన బాధిత రైతులు అధైర్య పడవద్దు, ధైర్యంగా ఉండాలని, ప్రభుత్వం అండగా ఉంటుందని కాటారం పిఏసిఎస్ చైర్మన్, బిఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు చల్లా నారాయణరెడ్డి అన్నారు.గురువారం మండల కేంద్రమైన తాడిచెర్ల, మల్లారం గ్రామాల్లో పంట నష్టం జరిగిన వ్యవసాయ క్షేత్రాలను పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు ఎడతెరిపి లేకుండా కురిసిన భారీ వర్షాల కారణంగా మండలంలోని తాడిచర్ల,మల్లారం గ్రామాల్లో నష్ట పోయిన పంట పొలాల నివేదికను జిల్లా కలెక్టర్ ,మంత్రి కేటీఆర్ దష్టికి తీసుకెళ్లి పరిహారం అందేలా చూస్తానన్నారు.మానేరు నది మీద కట్టిన చెక్ డ్యాంలకు కరకట్ట కట్టకపోవడంతోనే భారీ వర్షాల కారణంగా ఆ నీళ్లు రైతన్నల పంట పొలాల్లోకి వెళ్లి, పంట నష్టం,విద్యుత్ సామగ్రి ఆస్తి నష్టం, పాడి పశువుల మత్యువాత ఏర్పడిందన్నారు.ఇలాంటి సంఘటనలు జరగకుండా తక్షణమే మరమ్మతు చర్యలు ఏర్పాటు చేయాలనీ అధికారులను కోరారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు,బాధిత రైతులు పాల్గొన్నారు.

వరద బాధితులకు స్వచ్ఛంద సంస్థల సేవలు వెలకట్టలేనివి

తెలంగాణ రెడ్కో చైర్మన్ వై సతీష్ రెడ్డి

నవతెలంగాణ - ములుగు

ప్రకతి ప్రకోపించి కూడు, గూడును ఆగం చేసినా.. మేమున్నామంటూ ఆదుకునేందుకు వ్యక్తులు, సంస్థలు ముందుకు రావడం చాలా సంతోషకరమని తెలంగాణ రెడ్కో చైర్మన్ వై సతీష్ రెడ్డి అన్నారు. ఇటీవల అతిభారీ వర్షాలకు తీవ్రంగా దెబ్బతిన్న ములుగులో వరదలకు దెబ్బతిన్న గ్రామాల్లో పలు సంస్థల సహకారంతో బాధితులకు స్థానిక అధికారులు, నాయకులు, స్వచ్ఛంద సంస్థలతో కలిసి ఆయన గురువారం నిత్యావసరాలు అందించారు. గోవిందరావు పేట మండలం ప్రాజెక్ట్ నగర్లో హైదరాబాద్ కు చెందిన భాగ్యనగర్ అయ్యప్ప సేవా సమితి సహకారంతో నిత్యావసర వస్తువులు అందజేశారు. భాగ్యనగర్ అయ్యప్ప సేవా సమితి దాదాపు వంద కుటుంబాలకు నిత్యావసరాల కిట్ అందజేసినట్లు తెలిపారు. ఏటూరునాగారం ఐటీడీఏ గిరిజన భవన్ లోని పునరావాస కేంద్రంలో ఉన్న కొండాయి, మల్యాల, దొడ్ల గ్రామాలకు చెందిన 275 కుటుంబాలకు హైదరాబాద్ గ్రేటర్ ఈస్ట్ జోన్ బిల్డర్స్ అసోసియేషన్ సహకారంతో నిత్యావసర సరుకులు, దుస్తులు పంపిణీ చేశారు. ఎర్రవల్లి సుధాకర్ రావు 200 మందికి, హైదరాబాద్కు చెందిన బీఆర్ఎస్ నాయకుడు అనిల్ గౌడ్ అతని మిత్రుల సహకారంతో 50 మందికి సరుకులు అందజేశారు. తర్వాత బాధిత కుటుం



బాలతో సతీష్ రెడ్డి మాట్లాడారు. వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. విజ్ఞప్తులను ప్రభుత్వం దష్టికి తీసుకెళ్లి పూర్తిస్థాయిలో సహకారం అందేలా చూస్తానని హామీ ఇచ్చారు. ప్రతి ఒక్కరు వరదబాధిత గ్రామాలకు సహాయం చేయాలని కోరారు. ఇప్పటి వరకు సహకారం అందించిన దాతలకు పేరు పేరునా కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా జడ్పీ చైర్ పర్సన్ బడే నాగజ్యోతి, ఐటీడీఏ ప్రాజెక్ట్ ఆఫీసర్ అంకిత్, ఓఎస్డి అశోక్ కుమార్, ఏటూరు నాగారం ఏఎస్పి సంకీర్త్ సిరిశెట్టి, జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ పోరిక గోవింద్ నాయక్, డిఎస్పి రవీందర్, భాగ్యనగర్ అయ్యప్ప సేవా సమితి, గ్రేటర్ ఈస్ట్ జోన్ బిల్డర్స్ అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.

విద్యార్థులకు క్రీడా దుస్తులు పంపిణీ

నవతెలంగాణ-తొర్రూర్‌రూరల్

మండలంలోని హరిపిరాల హైస్కూల్లో 2021-22 విద్యా సంవత్సరంలో పదవ తరగతి చదివిన విద్యార్థులు రూ.10వేలు విలువచేసే స్పోర్ట్స్ డ్రెస్సలను అందించి తమ దాతృత్వాన్ని చాటుకున్నారు. ఈసందర్భంగా గురువారం పాఠశాల హెచ్‌ఎం రవి, ఉపాధ్యాయ బృందం విద్యార్థులకు స్పోర్ట్స్ డ్రెస్సులను పంపిణీ చేశారు. అనంతరం హెచ్‌ఎం రవి మాట్లాడుతూ విద్యార్థులు దాతలు అందించిన సహాయ సహకారాలను సద్వినియోగం చేసుకొని చదువుతోపాటు క్రీడల్లో రాణించాలన్నారు. క్రీడల్లో రాణిస్తే మంచి భవిష్యత్తుతో పాటు ఉన్నత ఉద్యోగ అవకాశాలు మంచి పేరు ప్రతిష్టలు వస్తాయన్నారు. ఈసందర్భంగా స్పోర్ట్స్ డ్రెస్సలు అందించిన పూర్వ విద్యార్థులను అభినందించారు. ఈకార్యక్రమంలో ఉపాధ్యాయులు కె.సుధాకరాచారి, శ్రీనివాస్, రమేష్, రాజేశ్వర్, సంపత్ కుమార్, సంపత్, చంద్రప్రకాష్, మహేందర్, పీఈటి శ్రీనివాస్, రవి, విజయలక్ష్మి, తస్లీమా, తదితరులు పాల్గొన్నారు.

బాధ్యతలు స్వీకరించిన తహశీల్దార్ వెంకటేశ్వర్లు

నవతెలంగాణ-స్టేషన్‌ఘన్‌పూర్

స్టేషన్ ఘనపూర్ తహశీల్దార్‌గా గురువారం వెంకటేశ్వర్లు బాధ్య తలు స్వీకరించారు. ఇక్కడ తహశీల్దార్ గా పనిచేసిన పూల్ సింగ్ మేడ్చల్-మల్కాజిగిరి బాచుపల్లికి బదిలీ కాగా, నల్లగొండ జిల్లా మర్రి గూడ మండలం తహశీల్దార్‌గా పనిచేసిన వెంకటేశ్వర్లు ఇక్కడికి తహ శీల్దార్ గా వచ్చారు. ఈ సందర్భంగా ఆయన ఆర్డీఓ రామ్మూర్తిని మర్యాద పూర్వకంగా కలిశారు. రెవెన్యూ సిబ్బంది డిటీ విజయ్ కుమార్, ఆర్ఐలు అర్జున్, రవీందర్, వీఆర్ఏలు రాము, తదితరులు శుభాకాంక్షలు తెలిపారు.

బహిరంగ సభను విజయవంతం చేయండి



నవతెలంగాణ-బయ్యారం

ఆగస్టు 12న పాత పెన్షన్ సాధనకై జరిగే బహిరంగ సభను విజయవంతం చేయాలని టిఎస్ సిపిఎస్ఈయు మండల అధ్యక్షుడు రవీందర్‌నాయక్ పిలుపునిచ్చారు. గురువారం మండల కేంద్రంలో జరుగుతున్న ఫ్లాన్ ట్రైనింగ్ లో ఆయన మాట్లాడుతూ టిఎస్ సిపిఎస్ఈయు ఆధ్వర్యంలో ఆగష్టు 12న పాత పెన్షన్ సాధనకై జరిగే బహిరంగ సభను ఉద్యోగ, ఉపాధ్యాయులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. జూలై 15 నుండి 31 వరకు పాత పెన్షన్ సాధనకై జరిగిన సంకల్పరథ యాత్రను ఏవిధంగా అయితే విజయవంతం చేశారో అదేవిధంగా ఛలో హైదరాబాద్ బహిరంగ సభను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈకార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి దస్తగిరి, కోశాధికారి రవీందర్, టిఎస్ టిటిఎఫ్ అధ్యక్షులు భద్రునాయక్, రామారావు, పిఆర్‌టియు అధ్యక్షులు మోహన్‌నాయక్, యుటిఎఫ్ అధ్యక్షులు వెంకన్న, ఏటిఎఫ్ నాయకులు గణేష్, టిటిఎఫ్‌టిఎస్ లింబ్యానాయక్, కౌసల్య, బిక్కులాల్, ఎమ్మార్పీలు రంగన్న, వీరభద్రం తదితరులు పాల్గొన్నారు.

ప్రజలను ఇబ్బందులకు గురిచేస్తే చర్యలు

నవతెలంగాణ-బయ్యారం

రౌడీ షీటర్స్ సత్ప్రవర్తనతో మెలగాలని, ప్రజలను ఇబ్బందులకు గురి చేస్తే చర్యలు తప్పవని సిఐ బాబురావు అన్నారు. గురువారం స్థానిక పోలీస్‌స్టేషన్ పరిధిలోని రౌడీ షీటర్స్‌కు పోలీస్‌స్టేషన్‌లో కౌన్సిలింగ్ నిర్వహించారు. ఈసందర్భంగా సిఐ బాబురావు మాట్లాడుతూ వారి జీవన విధానంతో పాటు, ప్రస్తుత వారి కుటుంబం స్థితిగతులను గురించి అడిగి తెలుసుకుని, గతంలో పలు కేసుల్లో నిందితులుగా ఉన్న వారు నేర ప్రవృత్తిని వీడి మంచి ప్రవర్తనతో జీవించాలన్నారు. శాంతి భద్రతలకు, ప్రజల స్వేచ్ఛ, హక్కులకు భంగం కలిగిస్తూ వారిపై దాడులకు పాల్పడితే సహించేది లేదని, తీరు మార్చుకోకపోతే చట్టరీత్యా కఠిన చర్యలు తీసుకుంటామని, షీటర్లపై పిడి యాక్ట్ పెట్టేందుకు సైతం వెనకాడమన్నారు. ఈకార్యక్రమంలో ఎస్ఐ ఉపేందర్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

అనార్థులకు సేవ చేయడమే లయన్స్ క్లబ్ లక్ష్యం



నవతెలంగాణ- తొర్రూర్ రూరల్

అనార్థులకు అవసరాలకు అనుగుణంగా సేవ చేయడమే లయన్స్ క్లబ్ లక్ష్యమని పూర్వ గవర్నర్ తమ్మెర లక్ష్మీనరసింహారావు, రీజియన్ చైర్మన్ శారదలు అన్నారు. గురువారం లయన్స్ క్లబ్ ఆఫ్ తొర్రూర్ టీచర్స్ ప్రధాన కార్యదర్శి చింతల సురేష్ పుట్టినరోజు సందర్భంగా మాటేడు హైస్కూల్లో విద్యార్థులకు అవసరమైన గ్లాసులు, ప్లేట్లు, వాటర్ క్యాన్స్, మగ్గులు పంపిణీ చేయడం జరిగింది. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ అనార్థులకు, అవసరార్థులకు సేవ చేయడమే లయన్స్ క్లబ్ యొక్క ముఖ్య ఉద్దేశమని గత నాలుగు సంవత్సరాలుగా టీచర్స్ క్లబ్ లో క్రియాశీలకంగా పనిచేస్తూ వివిధ సేవా కార్యక్రమాలు చేస్తూ తన స్వగ్రామమైన మాటేడులో పాఠశాల విద్యార్థులకు అవసరమైన సామాగ్రిని పంపిణీ చేయడం అభినందనీయమన్నారు. ఈకార్యక్రమంలో సురేష్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు వేణుమాధవరెడ్డి, లయన్స్ క్లబ్ పూర్వ అధ్యక్షులు రాయిపెల్లి యాకయ్య, యాదవరెడ్డి, ఎద్దు వెంకన్న, చింత రామయ్య, తోట రమేష్, జనార్దన్ రాజు, లేగల నరసింహారెడ్డి, రాజగోపాలచారి, పాఠశాల ఉపాధ్యాయులు వెంకటేశ్వర్లు, ప్రేమలత, ఎల్లగౌడ్, తమ్మి రమేష్, నాగిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

అల్బెండజోల్ మాత్రలు పంపిణీ



నవతెలంగాణ-గార్ల

శరీరంలో ఉన్న నులి పురుగులు, బద్దె పురుగులు, కొంకే పురుగులు తగ్గించేందుకు అల్బెండజోల్ మాత్రలు విద్యార్థులకు తప్పకుండా వేయాలని సర్పంచ్ అజ్మీర బన్సీలాల్, ముల్కనూరు పిహెచ్ సి వైద్యాధికారి అవినాష్‌లు అన్నారు. జాతీయ నులి పురుగుల నిర్మూలన దినోత్సవం సందర్భంగా ముల్కనూరు పిహెచ్ సి అధ్వర్యంలో పలు ప్రభుత్వ, ప్రయివేటు పాఠశాలలో విద్యార్థుల కు అల్బెండజోల్ మాత్రలు పంపిణీ చేశారు. ఈసందర్భంగా కస్తూరిబా పాఠశాలలో గురువారం సర్పంచ్ అజ్మీర బన్సీలాల్ చేతులమీదుగా ప్రారంభించారు. ఈకార్యక్రమంలో సీతంపేట సర్పంచ్ బి.లావణ్య, పంచాయతీ కార్యదర్శి కుమార్‌స్వామి, వైద్య సిబ్బంది సక్కుబాయి, ఇస్మాయిల్ బేగ్, రాధాకృష్ణ, ఎఎన్ఎం పార్వతీ, ఆశాలు తదితరులు ఉన్నారు.

అల్బెండజోల్ మాత్రలను తప్పనిసరిగా వేసుకోవాలి

నవతెలంగాణ-పెద్దవంగర

ప్రభుత్వం ఉచితంగా అందిస్తున్న అల్బెండజోల్ మాత్రలను ప్రతీ ఒక్కరు తప్పనిసరిగా వేసుకోవాలని డిప్యూటీ డీఎంహెచ్ఓ మురళీధర్, ఎంపీపీ ఈదురు రాజేశ్వరి ఐలయ్య అన్నారు. జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవాన్ని పురస్కరించుకొని చిట్యాల జెడ్పీ ఉన్నత పాఠశాల, ప్రాథమిక పాఠశాలల్లోని విద్యార్థులకు ఆల్బెండజోల్ మాత్రలు వేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ..19 సంవత్సరాల లోపు పిల్లలందరూ విధిగా అల్బెండజోల్ మాత్రలు వేసుకోవాలన్నారు. ఈకార్యక్రమంలో సీహెచ్ఓ విజయ్‌కుమార్, డిప్యూటీ పారమెడికల్ ఆఫీసర్ వానకర్ రెడ్డి, పీఎంఓఓ కృష్ణ, ఎల్డీ కంప్యూటర్ సుధాకర్, ఎంఎల్‌హెచ్ఓ అనిల్, ఏఎన్ఎం మేరీ, అంగన్‌వాడీ టీచర్ ఆశా వర్కర్లు పులుగుజ్జు శోభ, ఈదురు సునిత, ట్రైనర్ శ్రీలత తదితరులు పాల్గొన్నారు.

ఆల్బెండజోల్ మాత్రలు తప్పనిసరిగా ఇప్పించాలి

నవతెలంగాణ-నరసింహుల పేట

నరసింహుల పేట మండల కేంద్రంలోని మోడల్ స్కూల్, హై స్కూల్ బడి పిల్లలకు ఉచిత మాత్రలు పంపిణీ చేశారు. అనంతరం దంతాలపల్లి డాక్టర్ చైతన్య మాట్లాడుతూ వైద్య, ఆరోగ్యశాఖ అన్ని ఏర్పాట్లను వైద్య ఆరోగ్యశాఖ డాక్టర్లు, సిబ్బంది, మహిళా శిశు సంక్షేమ శాఖ, విద్యా శాఖ, గ్రామీణ అభివృద్ధి శాఖ, అన్ని సంక్షేమ హాస్టల్‌లు, కళాశాలల అధికారులు, ఇతర సంబంధిత అధికారుల సహకారంతో చేయడం జరిగిందని, కావున ఆగష్టు 3వ తేదిన అంగన్‌వాడీ కేంద్రాలు, ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలు, జూనియర్ కళాశాలల్లో 1-19 సంవత్సరాల పిల్లలకు భోజన అనంతరం చేతుల పరిశుభ్రతపై అవగాహన కలిగించారు. ఈకార్యక్రమంలో సిహెచ్ఓ బాలాజీ, ఎంఎల్‌హెచ్‌పి అన్వేష్, ఏనములు ప్రసన్నకుమారి, కృష్ణవేణి, ఆశాలు వెంకటలక్ష్మి, జ్యోతి, మోడల్ స్కూల్ ప్రిన్సిపల్ ఆనంద్ బాబు తో పాటు తదితరులు పాల్గొన్నారు.

నులిపురుగుల నివారణకు ఆల్బెండజోల్ మాత్రలు





నవతెలంగాణ-చిన్నగూడూరు

నులిపురుగుల నివారణకు ఆల్బెండజోల్ మాత్రలు తప్పనిసరి అని ఉగ్గంపల్లి పీహెచ్‌సీ వైద్యాధికారి కరుణాకర్ అన్నారు. గురువారం మండల వ్యాప్తంగా ప్రభుత్వ, ప్రైవేట్, పాఠశాలలతో పాటు అంగన్‌వాడీ కేంద్రాలలో 1 నుండి 19 సంవత్సరాల 1700 మంది విద్యార్థులకు ఆల్బెండజోల్ మాత్రలు వేసారని తెలిపారు. వేసుకొని విద్యార్థులు 10వతేదీన తప్పక వేయించాలని సూచించారు. ఈకార్యక్రమంలో హెల్త్ సూపర్వైజర్‌లు వెంకటేశ్వర్లు, రాధా కుమారి, ఉపాధ్యాయులు విజయ్‌రాజ్, పుష్పలీల, ఎంఎల్ హెచ్ పి సుమలత, ఏఎన్ఎం వనిత, నర్సుబాయ్, ఆశాలు పాల్గొన్నారు.

తరిగొప్పుల: జాతీయ నులి పురుగుల దినోత్సవం సందర్భంగా మండల పరిధిలోని మరియపూరం గ్రామంలో గల సెయింట్‌యాన్స్ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలోని విదార్థి, విద్యార్థినులకు ఏఎన్ ఎం రాధిక గురువారం అల్బెండజోల్ మాత్రలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పిల్లలు అనారోగ్యానికి, రక్తహీనత, ఇతర వ్యాధులకు కారణమైన నులిపురుగులను నిర్మూలించడానికి ఈమాత్రలను పంపిణీ చేసినట్లు తెలిపారు. మండలపరిధిలో గల అన్ని పాఠశాలల్లోనూ ఈ కార్యక్రమం చేపడుతున్నట్లు తెలిపారు. ఈకార్యక్రమంలో అంగన్‌వాడీలు సంధ్య, ఆశావర్కర్‌లు కల్పన, తదితరులు పాల్గొన్నారు.

లింగాలఘనపురం: మండలంలోని వనపర్తి గ్రామం సమీపంలోని పివిఆర్ హైస్కూల్‌లో విద్యార్థుల విద్యార్థులకు డి వార్మింగ్ మాత్రలను గురువారం పంపిణీ చేశారు. పాఠశాలలోని 300 మంది విద్యార్థులకు నులిపురుగుల మాత్రలను వేశారు. ఈకార్యక్రమంలో డాక్టర్ కృష్ణ పాఠశాల కరస్పాండెంట్ పప్పు వెంకటరెడ్డి, లయన్స్‌క్లబ్ సభ్యులు , ఆశ వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

మండలం లోని నెల్లుట్ల గ్రామంలో ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు నులిపురుగుల మాత్రలను పంపిణీ చేశారు. ఈకార్యక్రమంలో వైద్య సిబ్బంది, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

బయ్యారం: మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో గురువారం ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో జాతీయ నులిపురుగుల దినోత్సవం నిర్వహించడం జరిగింది. ఈకార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ హస్పటల్ నర్సు భాగ్య, ఆశవర్కర్ సహాయంతో నులి పురుగులకు సంబంధించినటువంటి టాబ్లెట్స్‌ని విద్యార్థిని విద్యార్థులందరికీ ఇవ్వడం జరిగింది. ఈకార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ కోటేష్, ఎన్ఎస్ఎస్ పిఓ కె.సంతోష్, అధ్యాపకులు, విద్యార్థినీ, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

తొర్రూర్ రూరల్: తెలంగాణను ఆరోగ్య తెలంగాణ గా మార్చడమే తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమని జడ్పీటీసీ మంగళపల్లి శ్రీనివాస్ అన్నారు. గురువారం జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవం సందర్భంగా మండలంలోని కంఠాయపాలెం ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో ఏర్పాటుచేసిన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన మంగళపల్లి శ్రీనివాస్ విద్యార్థిని విద్యార్థులకు మాత్రలను పంపిణీ చేశారు. ఈసందర్భంగా జడ్పిటిసి శ్రీనివాస్ మాట్లాడుతూ అనారోగ్యకరమైన ఆహారాలు, రోడ్ల పైన ఉన్న తినుబండారాలు తినడం వలన నులి పురుగులు జీర్ణాశయంలో తయారు కావడం జరుగుతుందని, ఈనులిపురుగుల వలన రక్త హీనత ఏర్పడి పిల్లలలో ఎదుగుదల లోపించడంతోపాటు అలసట, మానసిక అభివృద్ధి లేకపోవటం జరుగుతుందని తెలిపారు. 16 సంవత్సరాల లోపు పిల్లలకు ఆల్బెండజోల్ మాత్రలు తప్పనిసరిగా వేయాలన్నారు. ఈకార్యక్రమంలో ప్రభుత్వ పాఠశాల ఇన్‌ఛార్జ్ హెచ్‌ఎం హేమాద్రి, ప్రభుత్వ వైద్యులు సోనీ, ఏఎన్ఎం, ఆశా వర్కర్ గజ్జి సంధ్య ఉపాధ్యాయులు విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

మృతుల కుటుంబాలకు జడ్పీ చైర్మన్ పరామర్శ



నవతెలంగాణ-బయ్యారం

మండలంలోని ఉప్పలపాడు పంచాయితీ గొల్లగూడెం గ్రామ వాటర్ మెన్ బయ్యా కృష్ణ మూర్తి ఇటీవల మరణించడంతో గురువారం మహబూబాబాద్ జిల్లా జడ్పీ చైర్మన్ బిందునాయక్ వారి ఇంటికి వెళ్ళి వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. వారి కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ధైర్యంగా ఉండాలని ఓదార్చారు. అనంతరం నర్సాతండా పంచాయితీ నాగారం తండా గ్రామంలో ఇటీవల చనిపోయిన భూక్యా గంగ్లి కుటుంబసభ్యులను పరామర్శించి, తమ ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. గౌరారం పంచాయితీ వినోబా నగర్ గ్రామంలో బీఆర్ఎస్ నాయకులు ఎడమ మల్లేశం నాయనమ్మ ఎడమ ఐలమ్మ ఇటీవల పరమపదించడంతో వారి ఇంటికి వెళ్ళి వారి కుటుంబసభ్యులను పరామర్శించారు. బయ్యారంలో స్థానిక నివాసి, ఉపాధ్యాయుడు మెరుగు శ్రీనివాస్ తల్లి మెరుగు వెంకటమ్మ ఇటీవల చనిపోవడంతో వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈకార్యక్రమంలో సోసైటీ చైర్మన్ మూల మధూకర్ రెడ్డి, సర్పంచ్ గుగులోత్ రాజు, ఉప సర్పంచ్ వీరబోయిన కవితసంపత్, బీఆర్ఎస్ నాయ కులు భూక్యా మిక్కానాయక్, జాలి నాగన్న, బయ్యా లింగమూర్తి, వీరభద్రం, మోతీలాల్, సేవాలాల్, గణపతి, దామా, నాగయ్య, ఆవుల లింగయ్య, చిన్నాల మహేష్, బాషా తదితరులు పాల్గొన్నారు.

రైతు సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం..రుణమాఫీపై హర్షం





నవతెలంగాణ-పెద్దవంగర

రైతు సంక్షేమమే బీఆర్ఎస్ ప్రభుత్వ ధ్యేయమని ఆపార్టీ మండల అధ్యక్షుడు ఈదురు ఐలయ్య, మండల అభివృద్ధి కమిటీ చైర్మన్ వెనుకదాసుల రామచంద్రయ్య శర్మలుఅన్నారు. రుణమాఫీ పట్ల హర్షం వ్యక్తం చేస్తూ, గురువారం మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో సీఎం కేసీఆర్, మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు చిత్రపటాలకు నాయకులు పాలాభిషేకం చేశారు. ఈకార్యక్రమంలో మండల రైతు కోఆర్డినేటర్ పాకనాటి సోమరెడ్డి, సీనియర్ నాయకులు కేతిరెడ్డి శివ, నర్సింహారెడ్డి, శ్రీరాం సుధీర్, మండల ప్రధాన కార్యదర్శి శ్రీరామ్ సంజయ్‌కుమార్, ఉపాధ్యక్షుడు కనుకుంట్ల వెంకన్న, బానోతు వెంకన్న, మండల కోఆప్షన్ మెంబర్ ఎండీ.ముజీబ్, మాజీ ఎంపీపీ శంకర్‌రావు, మోత్యతండా సర్పంచ్ ధరావత్ భీమా, పీఏసీఎస్ డైరెక్టర్ అనపురం రవి, గ్రామ పార్టీ అధ్యక్షుడు బోనగిరి లింగమూర్తి, ఉపేందర్ రెడ్డి, మల్లికార్జున చారి, చంద్రశేఖర్, రసాల సమ్మయ్య తదితరులు పాల్గొన్నారు.

నర్సింహులపేట: మండలం కేంద్రంలో రైతు రుణమాఫీ పున: ప్రారంభించినందుకు ముఖ్యమంత్రి కేసీఆర్ చిత్రపటానికి, గురువారం మండల కేంద్రంలోని ఎంపీటీవో కార్యాలయం ఎదురుగా ఎంపీపీ టేకుల సుశీల, బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు మైదాం దేవేందర్, బీఆర్ఎస్ పార్టీ శ్రేణుల ఆధ్వర్యంలో, రైతులు, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం బాణసంచరాలు కాల్చి, సంబరాలు నిర్వహించారు. ఈకార్యక్రమంలో మండల సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షులు మెరుగు శంకర్ గౌడ్, ఎంపీటీసీల ఫోరం అధ్యక్షులు రవి, స్థానిక సర్పంచ్ వేముల రజిత రామ్ రెడ్డి, నాయకులు తోట సురేష్, మండల యూత్ అధ్యక్షులు సురేష్, మాజీ యూత్ అధ్యక్షులు బండి రమేష్, ఉప సర్పంచ్ కర్ల నాగన్న, గ్రామ పార్టీ అధ్యక్షులు కె.జగదీశ్వర్ పటేల్, రమణ గౌడ్, వీరస్వామి, రవీందర్ రెడ్డి, మండల సోషల్ మీడియా అధ్యక్షులు వీరన్న, సర్పంచ్‌లు మధుసూదన్‌రెడ్డి, యాదలక్ష్మి, ఎంపీటీసీ, మధురెడ్డితోపాటు వివిధ గ్రామాల సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, వార్డు సభ్యులు, మండల రైతులు తదితరులు పాల్గొన్నారు.

చిన్నగూడూరు: మండల కేంద్రంలోని దాశరథి సెంటర్‌లో ముఖ్యమంత్రి కేసీఆర్ రైతు రుణమాఫీ ప్రకటించడంతో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు రాంసింగ్ ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి కేసీఆర్, ఎమ్మెల్యే డీఎస్ రెడ్యానాయక్ చిత్రపటాలకు గురువారం పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ బీఆర్ఎస్ రైతు సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తుందన్నారు. ఈకార్యక్రమంలో బీఆర్ఎస్ సీనియర్ నాయకులు వెంకట్‌రెడ్డి, మూల మురళీధర్ రెడ్డి, ధారాసింగ్, చెన్నయ్య, వైస్ ఎంపీపీ వీరయ్య, సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షులు మల్లయ్య, బీఆర్ఎస్ శ్రేణులు పాల్గొన్నారు.

లింగాలఘనపురం: బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ ఆదేశానుసారం స్టేషన్ ఘనపూర్ నియోజక వర్గ శాసన సభ్యులు డాక్టర్ తాటికొండ రాజయ్య సూచనల మేరకు, మండల కేంద్రంలోని డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహం వద్ద గురువారం బీఆర్ఎస్ మండల అధ్యక్షులు, మండల రైతు కో ఆర్డినేటర్ బస్వగాని శ్రీనివాస్ గౌడ్‌ల అధ్వర్యంలోరైతు బాంధవుడు సీఎం కెసిఆర్ చిత్ర పటానికి పాలాభిషేకం చేశారు. ఈకార్యక్రమంలో మండల నాయకులు, ప్రజా ప్రతినిధులు, పార్టీ శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.

కొత్తగూడ: రుణమాఫీ చేస్తానని రైతులకు ఇచ్చిన మాట సీఎం కేసీఆర్ నిలబెట్టుకున్నారని ఒడిసిఎంఎస్ ఉమ్మడి జిల్లా వైస్ చైర్మన్ దేశిడి శ్రీనివాస్ రెడ్డి, బీఆర్ఎస్ మండల అధ్యక్షులు కొమ్మనబోయిన వేణులు అన్నారు. రైతు పంట రుణాలు 19 వేల కోట్ల రుణాలు పూర్తి మాఫీకి సీఎం కేసీఆర్ ఆదేశాలు జారీ చేయడంతో బిఆర్ఎస్ శ్రేణులు హర్షం వ్యక్తం చేస్తూ గురువారం మండల కేంద్రంలో ముఖ్యమంత్రి కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు. ఈకార్యక్రమంలో మండల అధికార ప్రతినిధి జవహర్ లాల్ నెహ్రూ, పిఎసిఎస్ పోగులపల్లి వైస్ చైర్మన్ ఈసం కమలమ్మ స్వామి, గుంజేడు సర్పంచ్ అజ్మీర రజిత రమేష్ నాయక్, పోగుళ్లపల్లి సర్పంచ్ అజ్మీరా మంగమ్మ రవి, వేలుబెల్లి ఎంపిటిసి మోకాళ్ళ సంతోషరాణి వెంకటేష్, సాదిరెడ్డిపల్లి ఎంపీటీసీ ననబోతుల స్వప్న లింగన్న, కొత్తగూడ మాజీ వైస్ ఎంపీపీ పూల యాదగిరి, మండల పార్టీ నాయకులు కొలిపాక సదానందం, బానోతు వీరన్న, గజ్జి కొమురెల్లి, బానోతు యాకస్వామి, పసుల గట్టయ్య, జితేందర్, సునారి మోహన్ రావు, రమణారెడ్డి, పరమేష్ తదితరులు పాల్గొన్నారు.

మంచినీటి వాటర్ ప్లాంట్ ప్రారంభించిన డిఇఓ



నవతెలంగాణ-బచ్చన్నపేట

మండలంలోని ఇటుకలపల్లి జడ్పీఎస్ఎస్ పాఠశాలలో మంచి నీటి శుద్ధీకరణ యంత్రాన్ని జిల్లా విద్యాశాధికారి చేతులమీదుగా ప్రారంభించటం జరిగింది. ఈ సమావేశానికి ప్రధానోపాధ్యాయులు అధ్యక్షులుగా, ముఖ్య అతిథులుగా జిల్లా విద్యా శాఖాధికారిని ఆహ్వానించటం జరిగింది. ఈనీటిశుద్ధికరణ యంత్రం దాతలు కండ్ల కుంట వెంకటనర్సింహాచార్యులు, సముద్రాల దేవిరమణ, అవ్వరు పల్లవి సిద్ధార్థలు, పాఠశాల తెలుగు ఉపాధ్యాయురాలు లక్ష్మీనర్సమ్మ బంధువులు వీరి ప్రేరణ మేరకు వారు విద్యార్థుల సంక్షేమాన్ని దష్టిలో పెట్టుకొని రూ.36 వేల విలువ కలిగిన వాటర్ ప్యూరిఫై ని అందించారన్నారు. వారిని ఉద్దేశించి డీఈఓ మాట్లాడుతూ ఇలాంటి దాతలు ఈసమాజానికి చాలా అవసరమని, వారి ధాతృత్వాన్ని పొగిడారు. విద్యార్థులు ఆరోగ్య వంతులుగా ఉంటేనే అభ్యసన బాగా జరుగుతుందని, అన్ని రంగాల్లో ముందుంటారని, శుభ్రమైన నీటిని తాగుతూ దాన్ని జాగ్రత్త గా కాపాడుకుంటూ అవకాశాలను అందిపుచ్చుకొని ముందంజలో ఉండాలని సూచించారు. ఈసమావేశానికి జిల్లా సైన్స్ అధికారిణి గౌసియా బేగం, గ్రామ సర్పంచ్, ఎంపీటీసీ, ఎస్ఎంసి చైర్మన్ ప్రాథమిక పాఠశాల ఇంచార్జి ప్రధా నోపాధ్యాయులు ఎల్లారెడ్డి, పాఠశాల ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

కొడుకు మృతి..తలకొరివి పెట్టిన తల్లి



నవతెలంగాణ-లింగాలఘనపురం

గుండెపోటుతో కొడుకు మృతి చెందగా తల్లి తలకొరివి పెట్టిన హృదయ విచారణ ఘటన గురువారం మండల కేంద్రంలో చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం మండల కేంద్రానికి చెందిన జీడిగళ్ల రాజు(36) గుండెపోటుకు గురికాగా ఆస్పత్రికి తరలిస్తుండగా మృతి చెందాడు. తల్లి కి కొరివి పెట్టాల్సిన కొడుకుకు తల్లి మైసమ్మ తలకొరివి పెట్టడంతో అందరి హృదయాలను కలిచివేసి కన్నీరు మున్నీరయ్యారు. మృతునికి భార్య రమ, ముగ్గురు చిన్నారులు కార్తికేయ, భార్గవ రామ్, హన్సిక లు ఉన్నారు.

మృతుని కుటుంబానికి కాంగ్రెస్ నాయకుల పరామర్శ

గుండెపోటుతో మృతి చెందిన రాజు కుటుంబసభ్యులను కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయ కులు పోరెడ్డి మల్లారెడ్డి, ఎంపిటిసి గుగ్గిళ్ల నర్సయ్యలు పరామర్శించి ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఆర్థిక సహాయం చేసి ఆదుకుంటామని హామీ ఇచ్చారు. వీరి వెంట కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

జీపీ కార్మికులకు న్యాయం చేయాలి

నవతెలంగాణ-స్టేషన్‌ఘన్‌పూర్



గ్రామ పంచాయితీ కార్మికుల న్యాయమైన పోరాటానికి మద్దతుగా నిలుస్తామని, ప్రభుత్వం దృష్టి సారించి కార్మికులకు న్యాయం చేయాలని సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడు పోగుల సారంగపాణి జీపీ కార్మికుల సమ్మెకు గురువారం సంఘీభావం తెలిపారు. ఈసందర్భంగా కార్మికులను ఉద్దేశించి మాట్లాడారు. పంచాయితీ కార్మికులు 29 రోజులుగా సమ్మె బాట పట్టడంతో మురికికాలువల్లో చెత్తాచెదారం పేరుకుపోయి దుర్వాసన వ్యాపిస్తోందని, గ్రామంలో ఎక్కడి చెత్త అక్కడే ఉండడంతో గ్రామాలు దుర్భరంగా తయారయ్యాయన్నారు. కార్మికులు పలు డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని సర్పంచ్‌కు అందజేశారు. తమ న్యాయమైన సమస్యల పరిష్కారానికి ఎమ్మెల్సీ కడియం శ్రీహరి దృష్టికి తీసుకెళ్లి, ప్రభుత్వం తరపున కార్మికులకు న్యాయం జరిగేలా చూస్తామని పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో సముద్రాల సర్పంచ్ గుండె విమలనర్సయ్య, మాజీ జెడ్పీటీసీ స్వామి నాయక్, జేఏసీ మండల అధ్యక్షులు కందాలోజు రాజు, ప్రధాన కార్యదర్శి రావుల జగన్నాథం, బండబాల నర్సు, ఇస్లావత్ రాజశేఖర్, గుర్రం లాజర్, కుమార్, వెంకన్న నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబాలను అన్ని విధాల ఆదుకుంటాం

వెంకటాపురం సర్పంచ్ శీలం లింగన్న గౌడ్

నవతెలంగాణ- తొర్రూర్‌రూరల్



బాధిత కుటుంబాలను అన్ని విధాలుగా ఆదుకుంటామని వెంకటాపురం సర్పంచ్ శీలం లిం గన్న గౌడ్ అన్నారు. గ్రామంలో ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన వంగ భిక్షమయ్యా, బానొత్ భీమ్లా నాయక్ కుటుంబాలను పరామర్శించి రెండు కుంటుబాలకు కుటుంబానికి 50 కేజీల బియ్యం1 క్వింటా బియ్యాన్ని అందచేశారు, ఈ సందర్భంగా సర్పంచ్ శీలం లింగన్న గౌడ్ మాట్లాడుతూ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు ఆదేశాల మేరకు గ్రామ ప్రజలకు అన్ని విధాలుగా అండగా ఉంటామని అన్నారు. ఈకార్యక్రమంలో మాజీ సర్పంచులు బొంపెల్లి లక్ష్మణరావు, శీలం వెంకన్న, గ్రామ పార్టీ ప్రధాన కార్యదర్శి వీరారెడ్డి, వార్డ్ సభ్యులు జెట్టి శ్రీనివాస్, బోలగాని లలిత మల్లేష్ మొగుళ్ళ సోమనరసమ్మ భాస్కర్, రాంబాబు, గ్రామ నాయకులు బానోతు బద్రు, వీరన్న, హుస్సేన్, తండ నాయకులు గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

అంగడి అభివృద్ధికి ప్రత్యేక నిధులు కేటాయించాలి

నవతెలంగాణ-రఘునాథపల్లి



రఘునాథ్‌పల్లి అంగడి అభివృద్ధికి గ్రామపంచాయతీ ప్రత్యేక నిధులు కేటాయించి అంగడిలోని నీటి గుంతలు పూడ్చి గొర్రెల కాపరులు, వ్యాపారులకు తాగునీరు, మూత్రశాలలు,మరుగుదొడ్లు, విశ్రాంతి కోసం రేకుల షెడ్లు, జీవాలకు నీటితొట్లు, వాహనాల కోసం డక్క ఏర్పాటు చేయాలని గొర్రెల మేకల పెంపకందారుల సంఘం జనగాం జిల్లా అధ్యక్షులు మోటే దేవేందర్, కార్యదర్శి సాదం రమేష్‌లు డిమాండ్ చేశారు. గురువారం జీఎంపీఎస్ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు జిల్లా ప్రతినిధి బందం రఘునాథ్‌పల్లి అంగడిని సందర్శించి గొర్రెల మేకల పెంపకందారులు, చిరు వ్యాపారులను అంగడిలోని సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈసందర్భంగా మోటే దేవేందర్, సాదం రమేష్‌లు మాట్లాడుతూ జిల్లాలో అంగళ్లను రాష్ట్ర ప్రభుత్వం మార్కెటింగ్ శాఖ నిర్లక్ష్యం చేయడం వల్ల ఆదరణ కరువై అనేక అంగళ్లు మూతపడున్నాయన్నారు. రఘునాథ్‌పల్లి అంగడి కోసం స్థానిక పంచాయతీ పాలకవర్గం సరైన స్థలం కేటాయించకపోవటం వల్ల అంగడి అభివృద్ధికి నోచుకోవటం లేదని అభిప్రాయం వ్యక్తం చేశారు. రాష్ట్రవ్యాప్తంగా అంగడిల అభివృద్ధికై నిధులు కేటాయించాలని, సదుపాయాలు కల్పించాలని ప్రభుత్వానికి జీఎంపీఎస్ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో నివేదిక అందజేస్తామని తెలిపారు. ఈకార్యక్రమంలో జిఎంపిఎస్ జిల్లా గౌరవ అధ్యక్షులు కావటి యాదగిరి, జిల్లా ఉపాధ్యక్షులు మేకల మల్లేష్, మండల అధ్యక్షులు గుండా వెంకటయ్య, మండల కార్యదర్శి గద్ద రాజు, మాయ రాములు, కిరబోయిన ప్రభాకర్, బాలబోయన శ్రీనివాస్, మద్దూర్ రాంనర్సయ్య, కావటి రాజయ్య, మరికొంతమంది పాల్గొన్నారు.

చైతన్య యాత్రను జయప్రదం చేయాలి

నవతెలంగాణ-స్టేషన్ ఘనపూర్

బహుజన పోరాట వీరుడు సర్వాయి పాపన్న యాదిలో భాగంగా నిర్వహిస్తున్న సామాజిక యాత్రలను జయప్రదం చేయాలని తెలంగాణ కల్లుగీతా కార్మిక సంఘం మండల అధ్యక్షులు మాచర్ల రఘురాములు పిలుపునిచ్చారు. ఈసందర్భంగా గురువారం మండల కేంద్రంలో విలేకరులతో మాట్లాడుతూ ఈనెల 18న నిర్వహించే సర్దార్ సర్వాయి పాపన్న 373వ జయంతి ఉత్సవాలను విజయవంతం చేయాల్సిన బాధ్యత పాపన్న వారసులుగా తమపై ఉందన్నారు. రఘునాథపల్లి మండలం ఖిలాషాపూర్‌లో ప్రారంభమైన మోటార్ సైకిల్ ర్యాలీ శనివారం నాటికి మండల కేంద్రానికి చేరుకుంటుందని గౌడ సంఘం నాయకులు, కల్లు గీతా కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.